


www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI




శుక్రవారం | 14-2-2020 | పేజీలు: 14 + 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 60 సంచిక (Issue) : 300 | శ్రీవికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, బహుళపక్షం; తిథి: షష్ఠి రా. 6.22 తదుపరి సప్తమి; నక్షత్రం: చిత్త ఉ. 7.28 తదుపరి స్వాతి తె. 6.01 వరకు; వర్జ్యం: మ. 12.43-2.14; దుర్ముహూర్తం: ఉ. 9.04-9.50, మ. 12.53-1.39; అమృతఘడియలు: రా. 9.45-11.15; రాహుకాలం: ఉ. 10.30-12.00; సూర్యోదయం: 6.47; సూర్యాస్తమయం: 6.13 | విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bangalore




LOT
125+ STORES ACROSS TS & AP
LOT MOBILE APP
Download
the LOT App
Log in
the LOT App
Get insta
Cash points
Scan
the QR Code
GET IT ON
Google Play
1000
INSTA CASH
POINTS
can be redeemed immediately against purchase of Mobiles & Accessories at any LOT Store
LOT VALENTINE'S DAY Sale
UPTO 66% OFF ON EXCHANGE*
GET EXTRA EXCHANGE BONUS UPTO ₹5000
₹1 DEBIT CARD EMI
OPPO A5s + 80 (32) cm LED TV
SPECIAL OFFER
3GB + 32GB
@ ₹ 16,990/-
Karbonn P9 Platinum + 80 (32) cm LED TV
SPECIAL OFFER
@ ₹ 11,490/-
realme C2 + Canon Bluetooth Printer
SPECIAL OFFER
@ ₹ 11,490/-
SAMSUNG
Love just got lovelier
Cashback up to
₹5,000
ICICI Bank Credit Cards
Galaxy A70s | Galaxy A51 | Galaxy Note10+
Capture it all.
All-new dual-camera system with Ultra Wide.
iPhone 11
Starting from ₹58,900*
0 Down Payment, No Cost EMI
12 MP Telephoto Camera
12 MP Wide-angle Camera
16 MP Ultra-angle Camera
SAMSUNG Galaxy S10
8GB + 512GB
Next generation Dynamic AMOLED display Fast Wireless Charging 2.0
Now@
₹59900/-
Redmi 8
4GB | 64 GB
5000 mAh
Now@
₹8299/-
ALL MODELS AVAILABLE
vivo
10% CASH BACK
ICICI Bank Credit Cards
V17Pro V17 S1Pro
OPPO RENO 2F
8GB + 128GB
5% CASH BACK
Old Price
₹ 23,990
New Price
₹ 21,990
realme 5i
4GB + 64GB
Now@
₹ 9499/-
0 Down Payment Processing Fee Interest
Karbonn K9 Mini + Tower Fan
Now@
₹1499/-
OPPO F15 8GB
Flaunt It Your Way
48MP AI Quadcam
VOOC Flash Charge 3.0
In-Display Fingerprint 3.0
0 Down Payment Processing Fee Interest
Also Available on A9 2020 | Reno2 Series
BAJAJ FINSERV
BRANDED ACCESSORIES AVAILABLE
0 DOWN PAYMENT
mi
INDIA'S No.1 Smart TV Brand
EMI-₹2,091
Range Starts From ₹ 12,999/-
TCL
androidtv
EMI-₹2,498
Range Starts From ₹ 12,490/-
*Conditions Apply
5% EXTRA CASHBACK* SBI card
*Min. Trxn.: ₹15,000; Max. Cashback: ₹2,000 per credit card account. Also valid on EMI Trxns. Validity: 01 Feb – 31 Mar 2020. T&C Apply.
FREE GIFTS
LED TV
SUIT CASE
MINI TOWER FAN
BAG
10000 mAh POWER BANK
BLUETOOTH HEAD SET
HEAD SET
5 LTRS WATER CAN
3 PICS BOX SET
4 PICS TIFFIN BOX
HOT PART
LOT
Helpline: 1800 123 3567 | www.lotmobiles.com

www.andhrajyothy.com
# ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
శుక్రవారం | 14-2-2020
Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bangalore
విజయవాడ సిటీ*






# 12 వేల కోట్లు.. మళ్లించేశారు!

## కార్పొరేషన్ల ఆస్తుల తనఖాతో ఎడాపెడా అప్పులు

- పాత రుణాలు చెల్లిస్తున్నామని ఆర్థిక మంత్రి బుగ్గన వివరణ
- నెలనెలా అన్ని రకాల అప్పుల చెల్లింపులు 2,600 కోట్లే
- మరి 12 వేల కోట్లు ఏమయ్యాయ్?
- ఇంకో 4 వేల కోట్లు తెచ్చేందుకు రెడీ
- 16 వేల కోట్లకు సర్కారు గ్యారెంటీ
- కేంద్ర నిధుల వినియోగంపైనా బోలెడు అనుమానాలు
- శాఖలకు నిధులివ్వకుండానే.. యూసీలు పంపాలని ఆదేశాలు?

### తెచ్చిందంతా ఇతర అవసరాలకే!!



(ఆంధ్రజ్యోతి-అమరావతి)

ప్రభుత్వ అవసరాలకు అప్పులు తీసుకురావడం సహజం.. ఆయా కార్పొరేషన్ల ఆస్తులను తనఖా పెట్టి మరీ తెచ్చిన రుణ మొత్తాలను జగన్ ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించేస్తోంది. ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని వాటిని ప్రభుత్వ అవసరాలకు మళ్లించడంలో.. గత ప్రభుత్వాన్ని ఇది మించిపోయింది. గత సర్కారు చివరి సంవత్సరంలో కార్పొరేషన్ల అప్పులు భారీగా తీసుకురాగా.. జగన్ ప్రభుత్వం తొలి ఏడాది నుంచే ఈ తరహా మళ్లింపుల్లో ఆరితేరింది. ఈ ఆర్థిక సంవత్సరం (2019-20)లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ), పౌరసరఫరాల సంస్థ, గృహనిర్మాణ సంస్థ, ఏపీఎస్ఆర్టీసీ ద్వారా రూ.వేల కోట్ల అప్పులు తీసుకొచ్చారు. ఏప్రిల్ నుంచి జనవరి వరకూ ఇలా రూ.12 వేల కోట్ల మేర అప్పుగా తెచ్చిన మొత్తాన్ని సదరు కార్పొరేషన్ల కోసమే వినియోగించారా.. లేక ప్రభుత్వ అవసరాలకు మళ్లించారా అనేది ప్రస్తుతం పెద్ద ప్రశ్నగా మారింది. ఈ అప్పులేవీ

మిగతా 2వ పేజీలో...

### ఆదేశాలు అందకముందే జీవో 13 విడుదల!

- 31 రాత్రి జీవో.. మర్నాడు ఉత్తర్వులు
- ఎవరి లాగిన్ నుంచి జీవో ఇచ్చారు?
- సచివాలయంలో జోరుగా చర్చ

10

### 'హద్దు' దాటేసి!

- పంచాయతీల పునర్విభజనపై ముందడుగే!!
- కేంద్ర మార్గదర్శకాలు బుట్టదాఖలు
- సరిహద్దులు చెరపొద్దన్న జాతీయ సెన్సస్
- పట్టించుకోని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ
- ఎడాపెడా విలీనాలు, పునర్విభజనలు
- ఈ ఉత్తర్వుల చెల్లుబాటు అనుమానమే!



"పార్టీలో ఎన్నో రకాల వాళ్లుంటారు. ఎవరైనా ఏమైనా మాట్లాడి ఉండొచ్చు. కానీ మా పార్టీ ఎలాంటిదో ప్రజలకు తెలుసు. అలాంటి వాళ్ల వల్ల మేమూ ఇబ్బందికి గురయ్యాం. మా పార్టీకి ఎందుకు ఓటు వేయలేదో ఎవరూ రాసి ఇవ్వరు కదా. బీజేపీ ఓటమికి ఇదీ ఓ కారణం కావొచ్చని భావిస్తున్నాం" -అమిత్‌షా

### 'గోలీ మారో' వ్యాఖ్యలతో నష్టపోయాం

- ఢిల్లీ ఎన్నికల్లో నా అంచనాలు తప్పాయి
- ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కుంది
- ఇది సీఏఏపై రెఫరెండం కాదు: అమిత్ షా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: కొందరు నేతల విద్వేషపూరిత వ్యాఖ్యల వల్లే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నష్టపోయి ఉండవచ్చని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభిప్రాయపడ్డారు. ప్రచారం సందర్భంగా 'గోలీ మారో'.. 'ఇండో-పాక్ మ్యాచ్' అంటూ కొందరు చేసిన వ్యాఖ్యలు బీజేపీ ఓటమికి కారణమై ఉండొచ్చన్నారు. ఫలితాలు వచ్చిన మూడు రోజుల తర్వాత గురువారం ఓ ఆంగ్ల పత్రిక సదస్సులో ఆయన ఢిల్లీ ఎన్నికలపై స్పందించారు. బీజేపీ విజయంపై తన అంచనాలు తప్పాయని అంగీకరించారు. చాలా సందర్భాల్లో తన అంచనాలు నిజమయ్యాయని, ఢిల్లీలో మాత్రం తాను అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయామని ఆవేదన చెందారు. ఈ ఎన్నికల్లో పేలవ ప్రదర్శనపై పార్టీలో సమీక్షించుకున్నామని చెప్పారు. బీజేపీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ ఎన్నికలను ఉపయోగించుకున్నామని షా విశ్లేషించారు. 'బహూ బేటియోంకా బలాత్కార్ కరేంగే' (కోడళ్లు, కూతుళ్లపై అత్యాచారం చేస్తాం) అని ఎవరూ అనలేదని షా వివరణ ఇచ్చారు. ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలకు పార్టీతో సంబంధం లేదని అప్పుడే

మిగతా 8వ పేజీలో...

### నా సస్పెన్షన్ చట్టవిరుద్ధం



- రాజకీయ కారణాలతోనే చర్య
- పైగా సెలవు రోజున ఉత్తర్వులిచ్చారు
- 48 గంటల్లో కేంద్రానికి తెలపాలి
- కానీ సమాచారమూ ఇవ్వలేదు
- 8 నెలలుగా జీతమూ ఇవ్వలేదు
- జీవో నంబరు 18ని కొట్టివేయండి
- క్యాట్‌ను ఆశ్రయించిన ఏబీవీ

11

### 2 వేల కోట్ల దారి మళ్లింపు!

- తెలుగు రాష్ట్రాల్లో సోదాల్లో గుర్తింపు
- ఆదాయ పన్ను శాఖ ప్రకటన

8

# క్వారీలపై కొరడా

- శిద్దా, గొట్టిపాటి రవిపై వేట ఉధృతం
- వారే లక్ష్యంగా చీమకుర్తి, బల్లికురవ క్వారీలకు సిద్ధమయిన నోటీసులు!
- తొలి దశలో చీమకుర్తి ప్రాంతంలోని 35 గెలాక్సీ కంపెనీలకు తాఖీదులు
- 1200 కోట్ల వరకు వాటిపై జరిమానా
- వార్షిక ఆదాయంకన్నా పైనే ఎక్కువ
- నోటీసు తీసుకోవాలని ఓనర్లకు ఫోన్లు
- బెంబేలెత్తిపోతున్న గ్రానైట్ వ్యాపారులు

### అక్రమాలంటూ వందల కోట్ల ఫైన్.. ప్రత్యర్థులే 'టార్గెట్'



ఒంగోలు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గ్రానైట్ యజమానులపై రాష్ట్ర ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. 'అక్రమాలు' గుర్తించిన కొన్ని క్వారీలకైతే ఏకంగా రూ. 200 కోట్ల భారీ జరిమానా విధించినట్టు సమాచారం. ఒక క్వారీలో ఒకవేళ ఏదైనా లోపం గుర్తించినా, రూ. 20 వేలు, మహా అయితే రూ. లక్షకు మించి జరిమానాలు ఉండవు. అలాంటిది సరాసరిన సంవత్సరానికి వ్యాపారం చేసే

మిగతా 11వ పేజీలో...



### ఇది శాంపిలే.. ముందుంది అసలు కథ

- నిర్ణయాల్లో డబుల్ సెంచరీ కొడతాం
- ఎనిమిది నెలల్లోనే సెంచరీ చేశాం: ప్రధాని మోదీ

8

### పోలీసులపై నమ్మకం లేదు



- హత్య జరిగి ఏడాదవుతున్నా సాక్ష్యాలే సంపాదించలేదు
- ఒక్కరినీ అరెస్టు చేయలేదు.. దర్యాప్తును సీబీఐకి ఇవ్వండి
- వివేకా హత్య కేసులో సీనియర్ న్యాయవాదుల వాదన
- దర్యాప్తునకు అభ్యంతరం లేదన్న సీబీఐ
- తమ పిటిషన్‌పై ఉత్తర్వులు వద్దన్న జగన్ లాయర్

10

### సర్వర్ డౌన్.. బీపీ రైజ్

- రిజిస్ట్రేషన్లశాఖలో సమస్య
- 4 రోజులుగా ఆగిన రిజిస్ట్రేషన్లు

2

### త్వరలో మెగా డీఎస్సీ

- ఖాళీలన్నీ భర్తీ చేస్తాం: మంత్రి

10

### ఏప్రిల్ 28న 'పాలిసెట్'

2






# సీఎం అయితే ఏంటి?

### చట్టం ముందు అందరూ సమానులే

- వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వొద్దు
- ఇస్తే సాక్షుల్ని జగన్ ప్రభావితం చేయొచ్చు
- ప్రత్యేక కోర్టు ఇప్పటికే 3సార్లు కొట్టేసింది
- హైకోర్టు కూడా 2017లో తోసిపుచ్చింది
- 2012లో మొదటి చార్జిషీటు వేశాం
- 2014లో తుది చార్జిషీటు దాఖలుచేశాం
- అయినా విచారణ ప్రక్రియ అక్కడే ఆగింది
- ఇది పెద్ద ఆర్థిక నేరమని సుప్రీంకోర్టు ధర్మాసనం అప్పట్లోనే వ్యాఖ్యానించింది
- జగన్ పిటిషన్లు కొట్టివేయండి
- తెలంగాణ హైకోర్టులో 17 పేజీలతో సీబీఐ కౌంటర్ దాఖలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి హోదాను అడ్డుపెట్టుకుని.. అక్రమాస్తుల కేసుల్లో సీబీఐ ప్రత్యేక కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కాకుండా మినహాయింపు ఇవ్వాలని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కోరడం సరికాదని సీబీఐ స్పష్టం చేసింది. హాజరు మినహాయింపు ఏ నిందితుడికీ హక్కు కాదని, అది న్యాయస్థానం విచక్షణాధికారమని పేర్కొంది. నిందితుడి హోదా, ఆర్థిక స్తోమత కోర్టుపై ప్రభావం చూపలేవని స్పష్టం చేసింది. చట్టం ముందు అందరూ సమానమేనని, చట్టం అందరికీ ఒకేలా వర్తిస్తుందని తెలిపింది. వ్యక్తిగత హాజరు మినహాయింపు కోరుతూ దాఖలు చేసిన

మిగతా 2వ పేజీలో...

### నేడు మళ్లీ ఢిల్లీకి జగన్

10

- హోం మంత్రి అమిత్ షాతో సమావేశం
- మండలి రద్దు, 3 రాజధానులే ఎజెండా!
- సొంత వ్యవహారాలకేనని విపక్షాల విమర్శలు



### బ్రిటన్ ఆర్థిక మంత్రిగా ఇన్ఫోసిస్ మూర్తి అల్లుడు

- బోరిస్ జాన్సన్ కేబినెట్‌లో రిషి సునక్
- మూడుకు చేరిన భారత సంతతి మంత్రులు

లండన్, ఫిబ్రవరి 13: బ్రిటన్ నూతన ఆర్థిక మంత్రిగా భారత సంతతికి చెందిన వ్యక్తి, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి అల్లుడు రిషి సునక్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న పాక్ సంతతి నేత సాజిద్ జావిద్ స్థానంలో రిషి సునక్‌ను ప్రధాని బోరిస్ జాన్సన్ నియమించారు. 39 ఏళ్ల రిషి 2019 డిసెంబరులో జరిగిన ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ తరఫున యార్క్‌షైర్‌లోని రిచ్‌మండ్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. తొలిసారిగా 2015లోనే ఎంపీగా ఎన్నికై పార్లమెంటులో అడుగుపెట్టిన రిషి.. యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వైదొలగే (బ్రెగ్జిట్) విషయంలో అప్పటి ప్రధాని థెరిసా మేకు పూర్తి మద్దతు ప్రకటించారు. అనంతరం గత ఎన్నికల్లో జాన్సన్‌కు జైకొట్టారు. రిషి సునక్ చేరికతో జాన్సన్ కేబినెట్‌లో భారత సంతతి మంత్రుల సంఖ్య మూడుకు చేరింది. ఇప్పటికే ప్రీతి పటేల్, అలోక్ శర్మ మంత్రులుగా ఉన్నారు. కాగా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, స్టాన్‌ఫోర్డ్‌లో చదివిన రిషి సునక్.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుమార్తె అక్షతను వివాహమాడారు.

# నేర చరితులకు టికెట్లెందుకు?

### వెబ్‌సైట్లో కారణాలు వివరించాలి



- నేరాల చిట్టా బయటపెట్టాల్సిందే
- పార్టీలకు సుప్రీంకోర్టు ఆదేశం
- 72 గంటల్లోగా వివరాలు ఈసీకివ్వాలి
- లేదంటే కోర్టు ధిక్కారం కింద చర్య
- గెలిచే సత్తా కాదు.. యోగ్యత ముఖ్యం
- తీర్పులో ధర్మాసనం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: నేర రాజకీయాల అదుపు దిశగా సుప్రీంకోర్టు మరోసారి కొరడా ఝుళిపించింది. అసలు నేర చరితులకు ఎందుకు టికెట్లిస్తున్నారో వెల్లడించాలని రాజకీయ పార్టీలను ఆదేశించింది. ఏ కారణాల మీద వారిని ఎంపిక చేశారన్నది పార్టీల అధికారిక వెబ్‌సైట్లలో పెట్టాలని స్పష్టం చేసింది. "అభ్యర్థుల నేర చరిత్ర మొత్తం పార్టీలు తమ తమ వెబ్‌సైట్లలో వెంటనే అప్‌లోడ్ చేయాలి. ఏ నేరం చేశారు, ఏ అభియోగాలు ఎదుర్కొంటున్నారు, దర్యాప్తు సాగుతోందా, కేసు విచారణ ఏ దశలో ఉంది? వంటి సమగ్ర వివరాలను వెల్లడించాలి" అని తేల్చి చెప్పింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు

మిగతా 8వ పేజీలో...



### జైల్లో హింసలతో నాకు మానసిక వ్యాధి!

- సుప్రీంకు తెలిపిన నిర్భయ దోషి వినయ్
- అతను ఆరోగ్యంగానే ఉన్నాడు: కేంద్రం



పరంజ్యోతి

# జ్ఞానం ధ్యానంగా మారితే మోక్షం



యతః ప్రవృత్తిర్భూతానాం యేవ సర్వమిదం తతమ్
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః

సమస్తమైన సృష్టి ఎవని నుండి జరిగిందో, ఈ చరాచర ప్రపంచంలో ఎవరు వ్యాపించి ఉన్నారో, ఆ పరమాత్మను సాధకుడు స్వకీయ కర్మచే ఆరాధించి, మోక్ష యోగ్యతాభరితమైన జ్ఞాన సిద్ధిని పొందాలంటుంది భగవద్గీత. అంటే మన స్వభావానికి (ఏ ప్రలోభాలకు, ఆకర్షణలకు లోనుగాకుండా) లేదా ప్రవృత్తికి తగిన కర్మలను ఆచరిస్తూ, భక్తి భావనతో భగవంతుడిని స్మరిస్తూ, ఆరాధిస్తే, అర్చిస్తే మోక్ష సిద్ధి కలుగుతుందని భావం. అర్చించడం అంటే అనుసరించడం లేదా అనుకరించడం. అయితే కర్మలు బంధన కారణాలు. కాబట్టి కర్మాచరణ మోక్షానికి ఎలా మార్గం చూపుతుందనేది అనుమానం. చేయవలసిన కర్మలను చేయవలసిన పద్ధతిలో ఈశ్వరార్పణగా, ఫలితం కోరకుండా, చేసినప్పుడు ముక్తి లభిస్తుందనేది ఆ అనుమానానికి జవాబు. ఫలితంపై ఆశ లేకుండా భగవదర్పితంగా కర్మలను ఆచరించడం వల్ల కర్మాచరణలోని దోషాలు తొలగిపోయి చిత్తశుద్ధి కలుగుతుందనేది కృష్ణపరమాత్మ ఉపదేశం.

సాధకునికి సాధనలో జాత్యంతర వికాసం కలగాలంటే.. సాధకుడు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలి. కర్మఫలితాన్ని ఈశ్వరార్పితం చేయకుంటే ఆ ఫలితం తన మనసుపై ముద్రగా ఏర్పడి మన ప్రయాణంలో భారంగా మారుతుంది. ఆ ఫలితాన్ని అనుభవించేందుకు మరొక జన్మ అవసరమవుతుంది. ఆ జన్మలో చేసే కర్మల వల్ల ఇంకొక జన్మ.. ఇలా నిరంతరంగా జననమరణ చక్రబంధనంలో ఇరుక్కుపోతాం. అయితే కర్మ చేయకుండా మనిషి మనగలడా అంటే లేదనే చెప్పాలి. ఊపిరి తీసుకోవడమూ కర్మయే కాబట్టి ఏ కర్మా చేయకుండా క్షణం కూడా గడవదు. కర్మ ఇలా బంధనాలను ఏర్పరిస్తే.. ఆ బంధనాల నుండి ఎలా బయటపడడం? అంటే.. కర్మ ఫలితాన్ని తనదిగా స్వీకరిస్తే పడే ముద్రలవల్ల మనస్సు మలినమై పరమాత్మను స్పష్టంగా చూడలేం, ఆరాధించలేం. ఫలితాన్ని పరమాత్మకే త్యాగం చేయడంవల్ల స్వచ్ఛతను సాధించి ఆ భగవంతునిలో ఐక్యం కాగలుగుతాం.

కర్మ ఫలితాన్ని అనుభవించేందుకు మనకు స్వతంత్రం లేదు కదా మరి కర్మలను ఎన్నుకునేందుకు స్వేచ్ఛ ఉన్నదా? అంటే ఉన్నదనేదే జవాబు. ఎన్నుకోవడం రెండు విధాలు. ఇష్టమైన దానిని ఎన్నుకోవడం లేదా బుద్ధితో విచారించి, వివేచనతో, విజ్ఞతతో సుగతి ప్రదాయినిని ఎన్నుకోవడం. వివేచనతో ఎన్నుకొని చేసే కర్మ తపస్సుగా మారి మనసు ప్రకాశవంతమవుతుంది. అలాంటి మనసును సహస్రారం వరకూ చేర్చడం పరమాత్మలో లయం కావడంగా చెప్పబడుతుంది. దీనికి జ్ఞానం అవసరమవుతుంది. జ్ఞానం అంటే సంపూర్ణంగా, సమగ్రంగా అర్థం చేసుకోవడం. జ్ఞానం ధ్యానంగా మారితే ప్రయాణం సమగ్రమవుతుంది, సంపూర్ణం, సఫలం అవుతుంది. ఆ దిశలో మనందరి ప్రయాణం సఫలం కావాలి.

- పాలకుర్తి రామమూర్తి, 9441666943

# అధిక ఫీజులపై కొరడా!

▸▸ ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు

▸▸ అనేక లోపాలు గుర్తింపు.. నేడు జూనియర్ కాలేజీల్లో

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా 130 ప్రైవేట్ పాఠశాలల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రతి జిల్లాలోనూ అధిక ఫీజులు వసూలు చేస్తోన్న 10 పాఠశాలల చొప్పున ఎంపిక చేసి గురువారం ఈ తనిఖీలు చేపట్టారు. పాఠశాల విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మండల విద్యాధికారులు(ఎంఈవో) ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. జిల్లాకు 20 మంది ఎంఈవోలు తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ బృందాలు సొంత జిల్లాలో కాకుండా, పక్క జిల్లాలకు వెళ్లి తనిఖీలు చేపట్టాయి. పాఠశాలల్లో పలు లోపాలను గుర్తించాయి. ముఖ్యంగా మరుగుదొడ్లు, ఆట స్థలాలు, కనీస వసతులు లేకపోవడం, తరగతి గదులు ఇరుకుగా ఉండటం, పలు చోట్ల అపార్ట్‌మెంట్లలో తరగతులు నిర్వహిస్తుండటం గుర్తించారు. అలాగే జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం సిలబస్ ఫాలో కావడం లేదని, ఫీజుల్లో చాలా వ్యత్యాసాలు ఉన్నాయని తేల్చారు. శుక్రవారం ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో తనిఖీలు చేపడతారు. ఒక్కో జిల్లాకు 10 కాలేజీల చొప్పున మొత్తం 130 జూనియర్ కాలేజీల్లో తనిఖీలు చేపట్టనున్నట్టు కమిషన్ వర్గాలు తెలిపాయి.

## 'అరబిందో'కు 108 సర్వీసులు

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): 108 అంబులెన్సు సేవలను ప్రభుత్వం అరబిందో ఫార్మా ఫౌండేషన్‌కు అప్పగించింది. ఇకపై 108 ఆపరేషన్లు ఆ ఫౌండేషన్ ద్వారా నిర్వహించేందుకు అనుమతిస్తూ వైద్యఆరోగ్య శాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. కొత్త అంబులెన్స్‌కు రూ.1,78,072, పాత అంబులెన్స్‌కు రూ.2,21,257 నెలకు చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఏపీఎంఎస్ ఐడీసీ డైరెక్టర్‌ను ఆదేశించింది.

## సీఎంఆర్ఎఫ్‌కు ఎక్సైజ్ నుంచి రూ.35 కోట్లు

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖ నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్)కి వచ్చే కోటాను ప్రభుత్వం పెంచింది. ఇప్పటి వరకూ నెలకు రూ.24కోట్లు చొప్పున ఎక్సైజ్ ఆదాయం నుంచి సీఎంఆర్ఎఫ్‌కు ఇస్తుండగా, ఇప్పుడు దానిని రూ.35కోట్లకు పెంచుతూ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులు ఈ ఏడాది ఆఖరు వరకు అమల్లో ఉంటాయని పేర్కొంది.

# సర్వర్ డౌన్.. బీపీ రైజ్

▸▸ రిజిస్ట్రేషన్లశాఖలో సాంకేతిక సమస్య

▸▸ 4 రోజులుగా ఆగిన రిజిస్ట్రేషన్లు

▸▸ డబ్బు, సమయం వృథా అంటూ.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ల శాఖలో సర్వర్ డౌన్ సమస్య ప్రజలకు చుక్క లు చూపిస్తోంది. సాంకేతిక సమస్యల కారణంగా నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. పార్టీలతో మాట్లాడుకుని అన్నీ సర్దుబాటు చేసుకుని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చాక.. అధికారులు తాపీగా సర్వర్ డౌన్ అని చెబుతున్నారు. నాలుగు రోజులుగా ఇదే సమస్య వేధిస్తుండడంతో సహనం కోల్పోయిన ప్రజలు అ.దికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నా ళ్లూ ఈ-కేవైసీ సమస్య వేధిస్తే.. ఇప్పుడేమో సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు ఎక్కువయ్యాయి. తరచూ ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నా శాశ్వత పరిష్కారం ఆలోచించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వానికి రాష్ట్రంలో ఆదాయం తెచ్చే శాఖల్లో రిజిస్ట్రేషన్ల విభాగం ఒకటి. ఏ ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయాలన్నా దాని విలువలో 7.5% ప్రభుత్వానికి కట్టాల్సిందే. ఇలా ప్రభుత్వానికి నెలకు సుమారు రూ.500 కోట్లు, ఏడాదికి రూ.6 వేల కోట్ల ఆదాయం వస్తుంది. కానీ ఈ శాఖ ప్రజలకందించే సేవలు మాత్రం నానాటికీ తీసికట్టుగా ఉన్నాయి. ఒక రిజిస్ట్రేషన్ ఉంటే.. ఆస్తి అమ్మిన పార్టీ, కొనుగోలు చేసిన పార్టీ, సాక్షులు, మధ్యవర్తులు రావాలి. కొనుగోలుదారుల సెంటిమెంట్‌ను బట్టి మంచి రోజు చూసుకుని ఆ రోజు రిజిస్ట్రేషన్ పెట్టుకుంటారు. తీరా అంతా వచ్చాక సర్వర్ డౌన్.. రిజిస్ట్రేషన్ కావడం లేదు.. ఈ రోజు కాదు రేపు రండి.. అని చెబితే.. పార్టీల బాధ వర్ణణాతీతం. దూర ప్రాంతాలు, విదేశాల నుంచి రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వారైతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

### వివాదాలకు ఆజ్యం..

తిరుపతికి చెందిన ఒకాయన విశాఖపట్నంలో ఆస్తి కొనుగోలు చేశారు. 13.2.2020 నాటికి రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఒప్పందం చేసుకున్నారు. ఆస్తి విలువలో 90% చెల్లించేశారు కూడా. సరిగ్గా 13వ తేదీ అంటే గురువారం పంచమి, మంచిరోజని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చారు. అటు సదరు ఆస్తిని అమ్మిన పార్టీ, మధ్యవర్తి, సాక్షులు.. అంతా వచ్చారు. కానీ సర్వర్‌డౌన్ కావడంతో రిజిస్ట్రేషన్ కాలేదు. ఒక పక్క ఒప్పందం గడువు అయిపోయింది. మిగిలిన 10% కూడా ఇచ్చేయండని అమ్మిన పార్టీ అడిగింది. ఇప్పటికే 90% ఇచ్చాం.. ఇంకా రిజిస్ట్రేషన్ కాలేదంటూ కొన్నపార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగి పెద్ద గొడవగా మారింది. సాంకేతిక సమస్యలతో ఇలాంటి గొడవలు వచ్చిపడుతున్నాయి. మరోవైపు.. సర్వర్లు డౌన్ అంటే విసిగిపోయిన ప్రజలు ఓపిక నశించి సబ్‌రిజిస్ట్రార్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. 1100కు ఫోన్‌చేసి ఫిర్యాదు కూడా చేస్తున్నారు. కొంతమంది సబ్‌రిజిస్ట్రార్లతో గొడవలు పడుతున్నారు. డబ్బులివ్వడం లేదనే రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆరోపిస్తున్నారు.

### స్టోరేజ్ కాదు.. ప్రింట్లు రావు..

రిజిస్ట్రేషన్లు చేశాక డాక్యుమెంట్లు ప్రింట్ తీసి ఇవ్వడంలోనూ ఇబ్బందులు తప్పడం లేదు. వాటిని స్టోర్‌చేసి ప్రింట్ తీసి ఇవ్వాలని.. కానీ స్టోరేజ్ ఫుల్ అయిపోయిందని సబ్‌రిజిస్ట్రార్లు చెప్తున్నారు. దీంతో పాత డాక్యుమెంట్లు ఏదైనా నకలు కాపీ కావాలంటే కుదరడం లేదు. సర్వర్లు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి సత్వరం స్పందించే యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తే తప్ప వీటికి చెక్ పడదని భావిస్తున్నారు.

# సీఎం అయితే ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్‌ను సీబీఐ ప్రత్యేక కోర్టు కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ జగన్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్లను కొట్టేయాలంటూ సీబీఐ హైదరాబాద్ విభాగం ఎస్పీ పీసీ కల్యాణ్.. 17 పేజీల కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. 'చిన్న చిన్న కేసుల్లో న్యాయస్థానాలు విచక్షణాధికారం మేరకు నిందితుల వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇస్తాయి. అయితే జగన్‌పై ఉన్నవి తీవ్రమైన ఆర్థిక నేరాలు. వీటిలో హాజరు మినహాయింపు ఇవ్వడం సరికాదు. సీఎం హోదా ఉందన్న కారణంగా మినహాయింపు ఇస్తే ఆయన సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. తీవ్రమైన ఆర్థిక నేరం కాబట్టి మినహాయింపు ఇవ్వలేమని 2014 ఫిబ్రవరిలో సీబీఐ ప్రత్యేక కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. 2016లో ప్రతిపక్ష నేత హోదాలో జగన్ ఇదే అభ్యర్థనతో మరోసారి పిటిషన్లు దాఖలు చేయగా వాటినీ అదే కోర్టు కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన అప్పీళ్లను కూడా హైకోర్టు 2017 ఆగస్టు 31న కొట్టేసింది. ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో తాను అధికారిక విధులు నిర్వహించాల్సి ఉందంటూ హాజరు మినహాయింపు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను గత నవంబరు 1న సీబీఐ కోర్టు మరోసారి కొట్టేసింది. ఈ కేసులో హైకోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు ప్రారంభించి.. 2012లో మొదటి చార్జిషీటు దాఖలు చేశాం. 2014లో తుది చార్జిషీటు వేశాం. అయినా ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక కోర్టు విచారణ ప్రక్రియలో ఎటువంటి మార్పులేదు' అని సీబీఐ తెలిపింది.

### 11 చార్జిషీట్లలో ప్రథమ నిందితుడు

ప్రభుత్వం నుంచి లబ్ధి పొందేందుకు కొందరు వ్యాపారవేత్తలు జగన్‌తో కుమ్మక్కయ్యారని, తమ కంపెనీలకు లబ్ధి పొంది...క్విడ్ ప్రోకో పద్ధతిలో ఆయన సంస్థల్లో పెట్టుబడులు పెట్టారని సీబీఐ ఆరోపించింది. జగనే సొంతంగా కంపెనీలను ఏర్పాటు చేశారని, అన్నీ ఆయన పర్యవేక్షణలోనే నడుస్తున్నాయని తెలిపింది. 'ఈ కేసుల్లో నిందితులు విచారణ ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గత నెల 10న ఒకసారి సీబీఐ కోర్టుకు జగన్ హాజరయ్యారు. దాదాపు 9 నెలలు సీఆర్‌పీసీ సెక్షన్ 317 కింద హాజరు మినహాయింపు కోరారు. సహేతుకమైన కారణా లు లేకుండానే మినహాయింపు కోరుతూ విచార ణ ప్రక్రియకు దూరంగా ఉండాలని భావిస్తున్నట్లుగా ఉంది' అని తెలిపింది.

### నిందితుడి సమక్షంలోనే నేర విచారణ జరగాలి

నేరన్యాయ స్మృతి(సీఆర్‌పీసీ)లోని సెక్షన్ 273 ప్రకారం.. నిందితుడి సమక్షంలోనే నేర విచారణ జరగాలని సీబీఐ తన కౌంటర్‌లో తెలిపింది. 'జగన్ ఇతర నిందితులతో కుమ్మక్కై.. ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారు. మోసం, నమ్మకద్రోహానికి పాల్పడి రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగించారు. రాష్ట్ర వనరులను ఇతరులకు కట్టబెట్టడం ద్వారా లబ్ధిపొందారు. దాల్మియా కేసులో పునీత్ దాల్మియాకు సుప్రీంకోర్టు మినహాయింపు ఇచ్చిందన్న కారణంగా జగన్ మినహాయింపు కోరడం సరికా దు. పునీత్ ఒక్క కేసులో నిందితుడు. జగన్ 11 చార్జిషీట్లలో ప్రథమ నిందితుడిగా ఉన్నారు. పునీత్‌తో పోలిస్తే ఆర్థికంగా కూడా ఆయన భారీగా లబ్ధిపొందారు. ఈ నేపథ్యంలో జగన్ పిటిషన్లను కొట్టివేయండి' అని అభ్యర్థించింది. ఈ పిటిషన్లపై హైకోర్టు ఏప్రిల్ 9న తుది విచారణ చేపట్టనుంది.

## 12 నుంచి 'పాలి లెక్చరర్స్' పరీక్షలు

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలలోని లెక్చరర్స్ పోస్టుల భర్తీకి మార్చి 12 నుంచి 15 వరకు కంప్యూటర్ ఆధారిత(సీబీటీ) పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఏపీపీఎస్సీ సెక్రెటరీ ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 12న ఆటోమొబైల్, సివిల్ ఇంజనీరింగ్, ఫిజిక్స్, 13న మెకానికల్, బయో మెడికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఆర్కిటెక్చరల్, టెక్స్‌టైల్, కంప్యూటర్ ఇంజనీరింగ్, 14న ఈఈఈ, కెమికల్, మెటలర్జికల్ ఇంజనీరింగ్, మాథ్స్, జియాలజీ, ఫార్మసీ, 15న ఈసీఈ, కెమిస్ట్రీ, కమర్షియల్ కంప్యూటర్ ప్రాక్టీస్, సిరామిక్, గార్మెట్ టెక్నాలజీ, ఇంగ్లీషు, మైనింగ్ టెక్నాలజీ పరీక్షలు జరుగుతాయన్నారు.

## ఏప్రిల్ 28న 'పాలిసెట్'

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఈ ఏడాది ఏప్రిల్ 28వ తేదీన జరగనుంది. ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులను అందిస్తున్న పాలిటెక్నిక్, ఇతర సాంకేతిక సంస్థల్లో 2020-21 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈ పరీక్ష నిర్వహించనున్నారు. 'పాలిసెట్‌'ను ఆన్‌లైన్‌లో నిర్వహించాలన్న ప్రతిపాదనపై అధికారులు చర్చిస్తున్నారు. ఇప్పటివరకు పాలిసెట్‌ను ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. దరఖాస్తుల స్వీకరణ, హాల్‌టికెట్ల జనరేషన్ మాత్రం ఆన్‌లైన్‌లోనే జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.30 లక్షల మంది పాలిసెట్-2020కు దరఖాస్తు చేస్తారని అంచనా. రాష్ట్రంలో మొత్తం 295 పాలిటెక్నిక్స్(ప్రభుత్వ-84, ఎయిడెడ్-2, ప్రైవేట్-209)లో దాదాపు 48 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# చికెన్ @120

▸▸ కరోనా భయంతో పడిపోయిన డిమాండ్

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చికెన్ ధరలు గణనీయంగా తగ్గాయి. గత నెల వరకూ కిలో కోడిమాంసం రూ.200 వరకూ ఉండగా... ప్రస్తుతం రూ.120కి తగ్గిపోయింది. కరోనా వైరస్ భయమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. కోళ్లలో వైరస్ ఉంటుందన్న ప్రచారంతో దేశవ్యాప్తంగా చికెన్ వినియోగం బాగా తగ్గింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఫారం కోడి కిలో రూ.100 నుంచి రూ.60కి తగ్గగా, చికెన్ ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. చికెన్ రిటైల్‌గా కిలో రూ.120 అంటూ బోర్డులు పెట్టినా, కొనుగోళ్లు లేక చికెన్‌షాపులు వెలవెలబోతున్నాయి. రెస్టారెంట్లలోనూ నాన్‌వెజ్ ఫుడ్‌కు ఆర్డర్లు తగ్గాయి. అలాగే కోడిగుడ్ల ధరలు కూడా కొద్దికొద్దిగా తగ్గుతున్నాయి. గతవారం వంద గుడ్లు రూ.420 ఉండగా, తెలంగాణలో రూ.380కి తగ్గింది. ఏపీలోనూ ధర రూ.20 తగ్గింది.

# 12 వేల కోట్లు మళ్లించేశారు!

(మొదటి పేజీ తరువాయి)

ద్రవ్య జవాబుదారీ, బడ్జెట్ నిర్వహణ (ఎఫ్ఆర్‌బీఎం) చట్టం పరిధిలోకి రాకపోవడంతో ఎక్క డ దొరికితే అక్కడ ఎడాపెడా దూసుకొస్తున్నారు.

### గ్యారెంటీల ముసుగులో..

గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.1.14 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో 90 శాతం మొత్తానికి ప్రభుత్వం గ్యారెంటీలు ఇచ్చి అప్పులు తెచ్చుకోవచ్చు. దీంతో ఆర్థిక శాఖ ఏప్రిల్ నుంచి జనవరి వరకు రూ.16 వేల కోట్ల అప్పులకు గ్యారెంటీలు ఇచ్చింది. ఇందులో జనవరి నాటికి రూ.12,000 కోట్లు రుణంగా తెచ్చారు. పీఎఫ్‌సీ నుంచి మొత్తం రూ.9,000 కోట్లు అప్పు తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకు వీలుగా పలు జిల్లాల్లో ఏపీ జెన్కో భూములను, కొన్ని ప్రాజెక్టులను ఆ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. బ్యాంకుల వద్ద ఈ ఆస్తులను తనఖా పెట్టి భారీ మొత్తాల్లో అప్పులు తెస్తున్నారు. పీఎఫ్‌సీ నుంచి లక్ష్యంగా పెట్టుకున్న రూ.9,000 కోట్లలో ఇప్పటికే రూ.5,500 కోట్లు అప్పు తెచ్చుకోగా ఇంకో రూ.3,500 కోట్లు రావలసి ఉంది. ఎస్‌బీఐ, అలహాబాద్ బ్యాంకుల నుంచిపౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా రూ.3,000 కోట్ల అప్పు తెచ్చారు. హౌసింగ్ కార్పొరేషన్ నుంచి రూ.1,800 కోట్ల రుణాలు తెచ్చారు. మిగతా కార్పొరేషన్ల నుంచీ కొద్దికొద్దిగా రూ.1,700 కోట్ల వరకు తీసుకొచ్చారు. ఈ మొత్తం 12 వేల కోట్లకు చేరుకుంది. జెన్‌కో ద్వారా మరో రూ.2,500 కోట్ల రుణం తేవడానికి సంప్రదింపులు జరుగుతున్నాయి. ఇలా కార్పొరేషన్ల ద్వారా బ్యాంకుల నుంచి తెచ్చిన రూ.వేల కోట్ల రుణాలను ఏం చేస్తున్నారు.. ఎందుకు ఉపయోగిస్తున్నారని ఇటీవల ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని విలేకరులు అడిగారు. ఆయన యథాప్రకారం గత ప్రభుత్వంపై నిందలేశారు. కార్పొరేషన్లకు ఉన్న పాత అప్పులు చెల్లిస్తున్నట్లు బదులిచ్చారు. కానీ ఆర్థిక శాఖ ప్రతి నెలా చెల్లిస్తున్న అన్ని రకాల అప్పుల చెల్లింపులు రూ.2,600 కోట్లు మాత్రమే. అంటే ఆయా కార్పొరేషన్లవే గాక.. హడ్కో, నాబార్డు తదితర సంస్థల నుంచి తెచ్చిన రుణాల చెల్లింపులు కూడా ఈ ఖాతాలోనే ఉన్నాయి. ఈ లెక్కలకు, మంత్రి మాటలకు పొంతన కనిపించడం లేదు. పైగా ఆయా కార్పొరేషన్ల ద్వారా బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పుల చెల్లింపునకు కాలపరిమితి ఉంటుంది. 5 ఏళ్లు, 10 ఏళ్లు, 15 ఏళ్ల తర్వాతి నుంచి రీపేమెంట్ మొదలవుతుంది. కాబట్టి ఈ 10 నెలల్లో తెచ్చిన రూ.12 వేల కోట్ల రుణాలను పాత రుణాల చెల్లింపులకు వినియోగిస్తున్నారనడం వాస్తవ దూరంగా కనిపిస్తోంది. అంతేకాదు.. ఏవైనా కంపెనీలు ఇలా తీసుకున్న అప్పులను ఇతర అవసరాలకు మళ్లిస్తే పెద్ద కేసవుతుంది. కానీ ప్రభుత్వం విచ్చలవిడిగా చేస్తోంది. పర్యవసానాలు ఎలా ఉంటాయో చూడాలి.

### అయినా కటకటే!

ప్రభుత్వం అన్ని వైపుల నుంచీ వేల కోట్లు అప్పుగా తెస్తున్నప్పటికీ ఖజానాలో చిల్లిగవ్వ ఉండ డం లేదు. నిధుల కోసం నిత్యం కటకటగానే ఉం టోంది. బిల్లుల కోసం అధికారుల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు తప్పడం లేదు. బ్యాంకుల నుంచి తెస్తు న్న రుణాలను ఆయా కార్పొరేషన్లు రాష్ట్ర కన్సాలిడేటెడ్ ఫండ్‌లో జమ చేస్తున్నట్లు సమాచారం. దీనివల్ల ఆ నిధులను ప్రభుత్వం ఏ అవసరానికైనా వాడుకునే వీలుంటుంది. కార్పొరేషన్ల నిధులతో పా టు కేంద్రం నుంచి వివిధ పథకాల కో సం వస్తున్న నిధులను కూడా ఆర్థిక శాఖ మళ్లిస్తున్నట్లు సమాచారం. ఇటీవల మంత్రులతో ప్రి-బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక శాఖ కార్యదర్శి తమకు రావలసిన నిధులపై ఆర్థిక శాఖ అధికారులను నిలదీసినట్లు తెలిసింది. కేంద్రం నుంచి తమకు నిధులు వచ్చినప్పటికీ.. ఆర్థిక శాఖ బిల్లులు చెల్లించకపోగా యూసీలు సమర్పించాలని కోరడాన్ని ఆయన తీవ్రంగా నిరసించినట్లు సమాచారం. శాఖకు సంబంధించి 2018-19కి చెందిన రీవాలిడేషన్ బిల్లులను కూడా ఆర్థిక శాఖ చెల్లించలేదు.

## ఖర్చులో తేడా చేస్తే.. కేంద్రం నిధులివ్వదు

▸▸ గతంలో తప్పు జరిగింది.. సరిచేస్తున్నాం

▸▸ 'ఆంధ్రజ్యోతి' వార్తకు కృతికా శుక్లా వివరణ

అమరావతి, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకం కింద వచ్చేనిధుల వినియోగం విషయంలో తీసుకునే ఏ నిర్ణయమైనా కేంద్రం అనుమతితోనే జరగాలని.. లేనిపక్షంలో భవిష్యత్తులో నిధుల మంజూరుకు ఆటంకాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కృతికా శుక్లా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి' గురువారం సంచికలో 'జీతాల పెంపులోనూ రివర్స్' అనే వార్తకు ఆమె వివరణ ఇచ్చారు. ప్రభుత్వం ఇస్తున్న నిధులు దుర్వినియోగం కాకుండా బాధ్యతతో ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని భావిస్తున్నామన్నారు. ఈ క్రమంలో గతంలో జరిగిన కొన్ని పొరపాట్లను సరిచేయాలని నిర్ణయించామని, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు నిబంధనలకు విరుద్ధంగా మినిమం టైమ్ స్కేల్ అమలు చేస్తున్న విషయాన్ని గుర్తించి దానిని సరిదిద్దుతూ తాజా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో నిబంధలకు భిన్నంగా వ్యవహారం సాగిందని జీవో 24ను అనుసరించి ఆర్థికపరమైన అనుమతులు లేకుండా మినిమం టైమ్ స్కేలు అమలు చేశారని వివరించారు. బాలల సంరక్షణ విభాగం జువనైల్ జస్టిస్ బోర్డుల పరిధిలో పనిచేయాల్సిన ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా స్త్రీ, శిశు సంక్షేమశాఖలో ఉన్నట్లు గుర్తించామన్నారు.

# మంత్రి సంతకం ఫోర్జరీ

▸▸ ఓ స్థలంలో పరిశ్రమ ఏర్పాటుపై కలెక్టర్‌కు లేఖ

▸▸ యువకునిపై కేసు నమోదు



ఆరోపణలు ఎదుర్కొంటున్న రెడ్డెప్ప, మంత్రి పేరుతో లేఖ

రాయచోటి/చిన్నమండెం, ఫిబ్రవరి 13: రాష్ట్ర మహిళా స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటనలో కడప జిల్లా చిన్నమండెం మండలం కేశాపురం దేవళంపేటకు చెందిన ఎం.రెడ్డెప్పపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. దేవళంపేటకు చెందిన రెడ్డెప్ప మంత్రి వనిత లెటర్‌హెడ్‌తో జిల్లా కలెక్టర్ హరికిరణ్‌కు ఒక సిఫారసు లేఖ ఇచ్చాడు. కేశాపురం సమీపంలో సర్వే నెంబర్ 1648-3లో వ్యవసాయానికి అనువుగాని 1.26 ఎకరాల భూమి ఉందని, దానిని రెడ్డెప్పకు కేటాయిస్తే కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసి పలువురికి ఉపాధి కల్పిస్తాడని పేర్కొన్నారు. ఈ లేఖను అందుకున్న కలెక్టర్ మంత్రి వనితకు ఫోన్ చేసి ఆరాతీశారు. స్పందించిన మంత్రి ఆ సంతకం తనది కాదని ఫోర్జరీ చేసి ఉంటారని స్పష్టం చేశారు. హోం మంత్రి సుచరిత, డీజీపీ సవాంగ్‌లకు ఫిర్యాదు చేశారు. దీంతో రాయచోటి రూరల్ ఇన్‌స్పెక్టర్ ఫోర్జరీ, మోసం చేయడం వంటి నేరాలపై రెడ్డెప్పపైన పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుడు పట్టుకుని పూర్తిస్థాయిలో విచారిస్తామని సీఐ తెలిపారు. అయితే తాను ఫోర్జరీ చేయలేదని నిందితుడు పేర్కొన్నట్టు స్థానికులు చెప్పారు.

# పాపా.. నిను ఒక్కసారి చూడాలమ్మా..!



చనిపోయిన కుమార్తెను వర్చువల్‌గా కలిసిన తల్లి.. ప్రపంచాన్ని కంటతడి పెట్టించిన కొరియన్ టీవీ షో

ఎప్పుడో మూడేళ్ల క్రితం చనిపోయిన కూతురు! బిడ్డనే తలచుకుంటూ తల్లడిల్లుతున్న తల్లి!!

శాశ్వతంగా దూరమైందనుకున్న ఆ పాప.. ఒకరోజు ఆ తల్లి కంటిముందుకు వచ్చి మాట్లాడింది. ఆడింది. 'అమ్మా నిన్ను మిస్సవుతున్నా' అని చెప్పింది!! ఇదేదో సైన్స్ ఫిక్షన్ సినిమానో.. ఫాంటసీ కథలో దృశ్యమో కాదు! టెక్నాలజీ సాధ్యం చేసిన అద్భుతం.

అమ్మ కలలకే పరిమితమైన ఓ కూతురిని.. 'వ ర్చువల్'గా కంటి ముందు నిలిపింది!! 'మీటింగ్ యు' పేరుతో కొరియాకు చెందిన ఒక టీవీ చానల్ ప్రసారం చేసిన ఈ డా క్యుమెంటరీ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 'వ ర్చువల్ రియాలిటీ' సాంకేతిక పరిజ్ఞానంతో వారు ఆ తల్లీబిడ్డలను కలపగలిగారు. కొరియాకు చెందిన జాంగ్ జి సంగ్ అనే మహిళకు నేయోన్ అనే కుమార్తె ఉండేది. ఏడేళ్ల వయసులో (2016లో) ఆ పాప చనిపోయింది. అప్పట్నుంచీ ఆమె కుమా ర్తె జ్ఞాపకాలతోనే కుమిలిపోతోంది. ఈ క్రమంలో... కొరియాకు చెందిన ఎంబీసీ చానల్ 'మీటింగ్ యు' కార్యక్రమంలో ఆ తల్లిని తన కూతురితో కలిపే పనికి శ్రీకారం చుట్టింది. జాంగ్ జి సంగ్ తలకు వర్చువల్ రియాలిటీ హెడ్ సెట్, కూతురి డిజిటల్ అవతార్ స్పర్శ తెలిసేలా ఆమె చేతులకు 'టచ్ సెన్సిటివ్ గ్లవ్స్' అమర్చారు. ఆ హెడ్‌సెట్ తగిలించుకోగానే సంగ్ కళ్ల ముందు ఒక(డిజిటల్) ఉద్యానవనం ప్రత్యక్షమైంది. అక్క డ.. ఊదా రంగు గౌను ధరించి మెరిసే కళ్లతో చూస్తున్న కూ తురు కనపడిందామెకు. 'ఇన్ని రోజులూ ఎక్కడున్నావమ్మా? నా గురించి ఎప్పుడైనా ఆలోచించావా' అని చిన్నారి నేయోన్ ముద్దుముద్దుగా అడిగింది. 'నీ గురించి ఆలోచించని క్షణం లేదమ్మా' అని తల్లి సమాధానమిచ్చింది. ఆమెను మిస్సవుతున్నాననంటూ రోదించింది. దానికా పాప కూడా.. 'నేను కూడా అమ్మమీద బెంగ పడ్డాను' అని చెప్పింది. ఎప్పుడో చనిపోయిన కూతురి డిజిటల్ అవతార్ కళ్ల ముందు కనిపిస్తుంటే.. సంగ్ తాకడానికి సంశయించింది. చివరికి పాప చెప్పగా చెప్పగా.. కన్నీటితో ఆ చిన్నారి చేతిని పట్టుకుంది. "చూశావా అమ్మా.. నాకిక్కడ ఏ బాధా లేదు" అని చెప్పిందా చిన్నారి. తర్వాత సం గ్ తన పాప పుట్టినరోజు వేడుకలు జరిపింది. ఇద్దరూ కలిసి ఆడుకున్నారు. చివరికి.. తాను అలసిపోయానంటూ అమ్మకు గుడ్‌బై చెప్పి పడుకుంది. తర్వాత అందమైన సీతాకోకచిలుకగా మారిపోయింది. దాదాపు 8 నిమిషాల పాటు సాగిన ఈ షోను అక్కడే ఉన్న సంగ్ భర్త, ఇద్దరు పిల్లలు చూశారు. కాగా.. ఇది కొరియన్ టీవీకి మాత్రమే పరిమితమైన కార్యక్రమం కాదు. తమకు అత్యంత ఆప్తులైనవారిని కోల్పోయివారెవరైనా ఈ టెక్నాలజీ సాయంతో అచ్చం ఇలాగే తమవారిని కలిసే అవకాశం ఉంది. అయితే.. కొందరు వైద్యులు మాత్రం ఇలాంటి వాటివల్ల నైతిక సమస్యలు తలెత్తుతాయంటున్నారు. **- సియోల్**

## లోకం తీరు




## ఉష్ణోగ్రతలు

| కేంద్రం | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| హైదరాబాద్ | 29.3 | 17.3 |
| విశాఖపట్నం | 30.2 | 19.6 |
| గుంటూరు | 33.6 | 20.1 |
| కడప | 34.0 | 16.0 |
| ఏలూరు | 34.0 | 19.0 |

## కోస్తాలో చలి, ఎండ

విశాఖపట్నం, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): కోస్తాలో భిన్నమైన వాతావరణం నెలకొంది. రాత్రిపూట చలిగాలులు వీస్తున్నాయి. పగటిపూట ఎండ చుర్రుమనిపిస్తోంది. పది రోజుల పాటు అడపాదడపా కురిసిన వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఆకాశం నిర్మలంగా మారింది. అనేకచోట్ల దట్టంగా మంచు కురుస్తోంది. పొరుగునున్న ఒడిశాలో కొనసాగుతున్న చలిగాలుల తీవ్రత కోస్తా వరకు విస్తరించింది. ఇదే సమయంలో ఆకాశం నిర్మలంగా ఉండడంతో పగటిపూట ఎండ తీవ్రత పెరిగింది. కోస్తాలో కొన్నిప్రాంతాలు, రాయలసీమలో పగటి ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. కాగా రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పొడి వాతావరణం నెలకొంటుందని వాతావరణ శాఖ అధికారి ఒకరు తెలిపారు. పగటిపూట ఎండ తీవ్రత స్వల్పంగా పెరుగుతుందని, అదే సమయంలో రాత్రి చలి వాతావరణం కొనసాగుతుందని పేర్కొన్నారు.



### అలా జరిగితే ప్రజాఉద్యమమే!

జాతీయ పౌరుల జాబితా(ఎన్నార్సీ) కోసమే పౌరసత్వ సవరణ బిల్లు(సీఏఏ) తీసుకొచ్చారు. అసోంలో ఎన్నార్సీలో 19 లక్షల మందికి చోటు లభించలేదు. వారిలో 12 లక్షల మంది హిందువులకు స్థానం కల్పించేందుకే సీఏఏ తెచ్చారు. సీఏఏ వల్ల బాధితులయ్యేది ముస్లింలే. ఏ ఒక్క ముస్లింనైనా నిర్బంధ కేంద్రానికి తరలించిన పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదు.

- పి.చిదంబరం, కాంగ్రెస్ సీనియర్ నేత



### మోదీ ఫాసిస్టు

ప్రధాని మోదీ ఫాసిస్టే. ఫాసిస్టులకు తలపై కొమ్ములేవీ ఉండవు. ఫాసిజం ఓ ఆలోచనా విధానం. అందరి కన్నా మేమే గొప్ప.. సమస్యలన్నీ ప్రజల వల్లే.. అంటూ గంపగుత్తగా వారిని ద్వేషించడం మొదలు పెట్టారంటే అది ఫాసిజమే!

- జావేద్ అఖ్తర్, సినీ రచయిత

## తల్లి నుంచే పిల్లలకు తెలివి

వాషింగ్టన్, ఫిబ్రవరి 13: తల్లి జన్యువులే పిల్లల మేధా శక్తిని నిర్ణయిస్తాయని శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడైంది. పిల్లల మేధస్సును నిర్ణయించడంలో తల్లి ఎక్స్ క్రోమోజోముల్లో ఉండే జన్యువులు ప్రధాన పాత్ర పోషిస్తాయని వారు చెప్పారు. మహిళల్లో రెండు ఎక్స్ క్రోమోజోములు, పురుషుల్లో ఒక ఎక్స్ క్రోమోజోము ఉంటాయి. అయితే పిల్లల మేధస్సు నిర్ధారణలో మహిళల క్రోమోజోములే కీలకం. శాస్త్రవేత్తలు వారి పరిశోధనల్లో భాగంగా ఎలుకలకు తల్లి జన్యువులను అధిక మోతాదులో ప్రవేశపెట్టగా వాటి మెదడు, తల సాధారణం కంటే ఎక్కువగా పెరిగింది. తండ్రి జన్యువులను ప్రవేశపెడితే తల సాధారణంగా ఉండి శరీరం ఎక్కువగా పెరిగింది. తండ్రి జన్యువులు మెదడులో జ్ఞానానికి సంబంధించిన భాగాలపై ఎలాంటి ప్రభావం చూపలేదు. అయితే మేధస్సులో ఈ జన్యువుల ప్రభావం 40-60 శాతం మాత్రమే ఉంటుందని, మిగతాది చుట్టూ ఉన్న పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

## ప్రకృతి ఆస్వాదనతో శారీరక, మానసిక ఆరోగ్యం

లండన్, ఫిబ్రవరి 13: తీరిక లేని జీవన విధానం కారణంగా చాలా మంది ప్రకృతిని ఆస్వాదించలేకపోతున్నారు. సెలవు రోజుల్లో కూడా ఇంటి నుంచి బయటకి వెళ్లడానికి బద్ధకిస్తున్నారు. అయితే కనీసం వారానికొకసారైనా చెట్లు ఉన్న ప్రాంతాల్లోకి వెళ్తే, ప్రకృతి సిద్ధమైన ప్రదేశాలు చూస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని బ్రిటన్‌కు చెందిన ప్లైమౌత్ వర్సిటీ/ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. అదే సమయంలో ఈ పద్ధతి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని, తరచూ ప్రకృతితో మమేకమయ్యే వారు పర్యావరణహితమైన అంశాల పట్ల ఇతరులకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. వారి పరిశోధన వివరాలను ఇన్విరాన్‌మెంటల్ సైకాలజీ జర్నల్‌లో ప్రచురించారు.


సమావేశంలో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

# దక్షిణాదిని దోచి ఉత్తరాదికి పంచుతున్నారు!

- చలసాని శ్రీనివాస్ ఆరోపణ
- మూడు రాజధానులపై బెంగళూరులో రౌండ్‌టేబుల్ సమావేశం

బెంగళూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దక్షిణాది రాష్ట్రాలు పన్నుల రూపంలో లక్షల కోట్ల రూపాయలను అందిస్తుంటే వీటిని ఉత్తరాది రాష్ట్రాల అభివృద్ధికి తరలించేస్తున్నారని ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ ఆరోపించారు. ఏపీలో మూడు రాజధానుల నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేస్తూ బెంగళూరులో కర్ణాటక తెలుగు ప్రజా సమితి సారథ్యంలో గురువారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. సమితి అధ్యక్షుడు బొందు రామస్వామి మాట్లాడుతూ అమరావతిలో స్వచ్ఛందంగా రైతులు లక్షలాది ఎకరాలు అందిస్తే నేడు రాజధాని కోసం పోరుబాట పట్టిన వారిని వేధిస్తున్నారని ఆరోపించారు. తక్షణం అన్నదాతలను వేధించడం మానుకోవాలని హితవు పలికారు. చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తోందని ఆరోపించారు. బడ్జెట్ కేటాయింపులు, నీతి ఆయోగ్ నిర్ణయాలు చూస్తుంటే దక్షిణాదిన కర్ణాటకకు భారీగా నష్టం ఏర్పడిందన్నారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కూడా నష్టపోయాయన్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలు కోటి పన్నుగా చెల్లిస్తే అందులో 50 శాతమే తిరిగి ఇస్తున్నారని... అదే ఉత్తరాది రాష్ట్రాలకు 150 నుంచి 200 శాతం తిరిగిస్తున్నారన్నారు. అమరావతిని రాజధానిగా కొనసాగించాలంటూ జరుగుతున్న సత్యాగ్రహంలో కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరమన్నారు. త్వరలో తెలుగు సంఘాల ప్రతినిధులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన తెలిపారు.

## నిందితులకు లాయర్లు లేకుంటే
# కోర్టు సహాయకుణ్ని నియమించాలి

- ఉమ్మడి ఏపీ కేసులో సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఏదైనా కేసులో నిందితుల తరఫున వాదించేందుకు న్యాయవాది లేకపోతే కోర్టే చొరవ తీసుకుని అమికస్ క్యూరీ (కోర్టు సహాయకుడు)ని నియమించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ అది కుదరకపోతే న్యాయ సేవల కమిటీ ద్వారా ఓ న్యాయవాదిని నియమించేట్లు చూడాలని తెలిపింది. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఓ 498-ఏ కేసుకు సంబంధించి గురువారం జస్టిస్ ఎం.శంతన్‌గౌడార్, జస్టిస్ ఆర్.సుభాష్‌రెడ్డిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. "ఇది ఎన్నో తీర్పుల్లో వచ్చిందే. గతంలో రాకేశ్ వర్సెస్ మధ్యప్రదేశ్ ప్రభుత్వ కేసులో కోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. న్యాయం జరిగేందుకు గాను అమికస్ క్యూరీ నియామకం తప్పనిసరి. లేదా విషయాన్ని లీగల్ సర్వీసెస్‌కు నివేదించి దాని సహకారంతో లాయర్‌ను పెట్టుకునేట్లు చూడాలి. దురదృష్టవశాత్తూ ఈ కేసులో తెలంగాణ హైకోర్టు.. నిందితుల తరఫున న్యాయవాది ఉండేలా జాగ్రత్తలు తీసుకోలేదు" అని ధర్మాసనం పేర్కొంది. జైల్లో ఉన్న అప్పీలుదారులను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది.

## ప్రభుత్వ పాలన అంతా రివర్స్‌లోనే: శైలజానాథ్

రామలక్ష్మణ జంక్షన్(శ్రీకాకుళం), ఫిబ్రవరి 13: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన రివర్స్ గేర్‌లో సాగుతోందని పీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన తొలిసారి గురువారం శ్రీకాకుళం వచ్చారు. పట్టణంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పి టీడీపీ, వైసీపీలు మోసం చేశాయని ఆరోపించారు. అప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలా అయితే సొంత సామాజికవర్గానికి మేలు చేశారో, ఇప్పుడు సీఎం జగన్ కూడా అదేరీతిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

## ఉన్నత విద్యలో ప్రమాణాలు పెంచాలి

అనంతపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యలో ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్ర బుద్దే పిలుపునిచ్చారు. అనంతపురం జేఎన్‌టీయూలో రెండో టెక్ వీసీల కాన్ఫరెన్స్‌ను గురువారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్ సహస్ర బుద్దే మాట్లాడుతూ.. సాంకేతిక విద్య ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, వాటిని అధిగమించి నూతన జాతీయ విద్యా విధానంలో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందన్నారు.

## మిలాన్-2020 వెబ్‌సైట్ ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో మార్చిలో నిర్వహించే మల్టీలేటరల్ మేరీటైమ్ ఎక్సర్‌సైజ్ మిలాన్-2020కి సంబంధించిన వెబ్‌సైట్ (ీరీరీ.ఝుజీజ్ఞూ2020.ౌటజజీ)ను గురువారం ఆవిష్కరించారు. తూర్పు నౌకాదళం చీఫ్ వైస్ అడ్మిరల్ అతుల్‌కుమార్ జైన్ దీనిని ప్రారంభించారు.

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
HEAD OFFICE:10-152/1, SRI SAI TOWERS, BANDAR ROAD KANURU, VIJAYAWADA-520007
Lr. No. PDS/P2/1263/ RF/2018-19 Dated: 13.02.2020
TENDER NOTICE
EMPANELMENT OF SUPPLIERS THROUGH NEML E-REVERSE RE-AUCTION PLATFORM FOR SUPPLYING 700 MTS OF FORTIFIED RICE KERNELS (FRKS) WITH THREE (3) MICRO NUTRIENTS FOR DISTRIBUTION UNDER PDS AND ICDS IN ANDHRAPRADESH FOR SUPPLY IN 25 KG BAG DELIVERY FOR A PERIOD OF SIX MONTHS FROM MARCH 2020 ONWARDS TO APSCSCL
Applications are invited from the interested Manufacturers of FRKs for registration as suppliers to participate through e-Reverse Re-auction conducting on NeML platform on behalf of APSCSCLtd. for supply of FRKs in Andhra Pradesh State.
For registration, interested producers of FRKs may visit in the website www.neml.in and www.apscsc.gov.in for application form and detailed terms & conditions.
Last date for online registration and completion of formalities for the e-Reverse Re-auction shall be up to 5.00 pm of 25.02.2020. The duly filled in application form should be submitted to The Membership Department, NCDEX e-Markets Ltd.,101 & 101T, First floor, Ackruti Corporate Park, LBS Marg, Kanjurmarg (West), Mumbai-400079, Tel:9642332994, 9962059599, 022-66473153/54. Email: askus@neml.in
The Tentative date of online e-auction through NeML e-Reverse Re-Auction platform would be on 26.02.2020. The details are available in the RFP on the websites www.apscsc.gov.in and www.neml.in
Sd/- VC & Managing Director

VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)
REQUEST FOR PROPOSAL (RFP)
Rc.CE-125525/2019 Dt.13-02-2020
Vijayawada Municipal Corporation invites Request for Proposal for "Establishment of PMU in Vijayawada Municipal Corporation".
Interested agencies who are having experience in the similar nature of work including experience, having latest technical competency to perform this assignment can obtain the details and the RFP documents from the office of the Commissioner, VMC, Vijayawada by paying Rs. 20,000/- (Rupees Twenty Thousand only) Non-refundable in the form of D.D. drawn in favour of the Commissioner, Municipal Corporation, Vijayawada payable at any Nationalized Bank in Vijayawada and Rs.3600/- (Rupees Three Thousand and Six Hundred Only) in favour of Commercial Tax Officer while submission of RFP. The RFP can also be downloaded from the VMC website i.e., http://www.ourvmc.org/engg/gentenders.asp and vmc.ap.gov.in.
• Available / Issue of RFP .. 14-02-2020 to 22-02-2020 3.00 P.M
• Last date for Receipt of Bids .. upto 22-02-2020, 3-30 P.M.
• Opening of Technical Bids .. 22-02-2020 at 5-00 P.M.
• Opening of Financial Bids .. After evaluation of technical bids
If the office happens to be closed on the date of receipt of the bids as specified, the bids will be received and opened on the next working day at the same time and venue.
The Commissioner, VMC reserves the right to reject or cancel any or all the bids without assigning any reason thereof.
Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No spare press notification shall be issued.
Address for Correspondence:
The Chief Engineer, Municipal Corporation, Jawaharlal Nehru Buildings, Canal Road, Vijayawada-520 001, Andhra Pradesh. Cell No.: 98665 14161 and 98665 14141.
Sd/- for COMMISSIONER

# నకిలీ ఐఏఎస్.. నకిలీ డీఐజీ!

- పోలీసులకు చిక్కిన ఘరానా మోసగాళ్లు
- భూ వివాదాలు పరిష్కరిస్తానంటూ డబ్బు గుంజిన నకిలీ ఐఏఎస్ అరెస్టు
- సస్పెండైన పోలీసులే నకిలీ డీఐజీ టార్గెట్
- ఆరుగురు ఖాకీలకు టోకరా.. అరెస్టు



నకిలీ ఐఏఎస్ అనిల్‌కుమార్(ఫైల్), నకిలీ డీఐజీని మీడియా ఎదుట ప్రవేశపెట్టిన శ్రీకాకుళం ఎస్పీ

విశాఖపట్నం, శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు యువకులు.. ఒకడు.. ఐఏఎస్ చదవకుండానే.. ఐఏఎస్ అధికారి అవతారమెత్తాడు. మరొకడు.. డీఐజీ అవతారమెత్తాడు. పలువురి నుంచి డబ్బు గుంజిన ఈ ఇద్దరూ చివరికి పోలీసుల చేతికి చిక్కి కటకటాలు లెక్కబెడుతున్నారు! నకిలీ ఐఏఎస్ అధికారి గుట్టును విశాఖ పోలీసులు రట్టు చేశారు. వివరాలివీ.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెందిన గేదెల అనిల్‌కుమార్(32) ఎంబీఏ చదువుకున్నాడు. విశాఖ మాధవధారలో ఉంటూ.. సివిల్స్‌కు ప్రిపేర్ అయినప్పటికీ మెయిన్స్ దశ దాటలేదు. అయినా, తాను ఐఏఎస్‌కు సెలక్టయ్యానని ఇంట్లోవారితో సహ అందరినీ నమ్మించాడు. మాధవధారలోనే నివాసం ఉంటున్న శ్రీకాకుళానికి చెందిన మూర్తి అనే డ్రైవర్‌ను అనుచరుడిగా పెట్టుకుని భూ వివాదాలు ఉన్నవారిని టార్గెట్ చేశాడు. ఈ క్రమంలో ఆరు నెలల కిందట కంచరపాలేనికి చెందిన ఒక వ్యక్తి జగదాంబ, పెందుర్తి వద్ద గల స్థలాలు వివాదంలో ఉండడంతో మూర్తి ద్వారా అనిల్‌కుమార్‌ను కలిశాడు. వివాదాలు పరిష్కరిస్తానని చెప్పి అతని వద్ద నుంచి రూ.1.9 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. ఆరు నెలలు గడిచిపోయినా వ్యవహారం సెటిల్ చేయకపోవడంతో బాధితుడికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మొదట్లో తాను ఐఏఎస్‌నని బుకాయించిన అనిల్‌కుమార్.. తమదైనశైలిలో పోలీసులు విచారించేసరికి నిజం అంగీకరించాడు. అతన్ని మరింత విచారించాల్సి ఉన్నందున టాస్క్‌ఫోర్సు పోలీసులు, ఎయిర్‌పోర్టు దీనిపై గోప్యత పాటిస్తున్నారు. ఇక, నకిలీ డీఐజీ అవతారమెత్తిన మోసగాడి గురించి శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో.. ఎస్పీ అమ్మిరెడ్డి గురువారం విలేకరుల సమావేశం వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా వెలిమద్ది గ్రామానికి చెందిన రాచపల్లి శ్రీను అలియాస్ మంగళి శ్రీను.. రాష్ట్రంలోని పలు చోట్ల సస్పెండ్ అయ్యి వీఆర్‌లో ఉన్న పోలీసుల వివరాలను తెలుసుకునేవాడు. తాను డీఐజీ నంటూ ఫోన్‌లో వారితో మాట్లాడి.. పోస్టింగులు ఇస్తానని నమ్మించేవాడు. ఇలా శ్రీకాకుళం జిల్లాలోని ఆరుగురు పోలీసుల నుంచి నగదు దోచుకున్నాడు. నెల రోజుల కిందట జేఆర్‌పురం ఎస్ఐ అశోక్‌బాబుకు ఫోన్ చేసి తాను విశాఖ డీఐజీనంటూ నమ్మించాడు. రూ.4 లక్షలు చెల్లిస్తే పోస్టింగ్ ఇస్తానని చెప్పి బ్యాంక్ ఖాతాలో వేయించుకున్నాడు. తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో అశోక్‌బాబు జేఆర్ పురం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వారు దర్యాప్తు చేపట్టి గురువారం శ్రీనును అరెస్ట్ చేశారు. అతడి వద్ద 50 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరో 12 మంది పోలీసులను భవిష్యత్తులో ఎలా ట్రాప్ చేయాలో వివరాలు సేకరించి పెట్టుకున్న ఓ పుస్తకాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ అమ్మిరెడ్డి మీడియాకు వివరించారు. శ్రీనుపై 18 నాన్ బెయిల్‌బుల్ వారెంట్లు ఉన్నట్లు తెలిపారు.

## కేపటీ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

అమరావతి, ఫిబ్రవరి 13: దేశవ్యాప్తంగా 6-10 తరగతుల విద్యార్థులకు కేపటీ ఒలింపియాడ్ నిర్వహించిన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒలింపియాడ్ పరీక్షల ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ ఓ ప్రకటనలో తెలిపారు. 5 గ్రాండ్ ప్రైజుల్లో 2 తమ విద్యార్థులే(40 శాతం) సాధించారని, మొత్తం 2500 స్పెషల్ ప్రైజుల్లో అత్యధికంగా 992 దక్కించుకున్నారని, ఆలిండియా 1, 2, 3 ర్యాంకులు సాధించారని, మొత్తం 10 వేల మెడల్స్‌లో 5,100 మెడల్స్‌ను(51 శాతం) సాధించారని, మొత్తం రూ.50 లక్షల ప్రైజ్ మనీలో రూ.18.5 లక్షలు గెలుచుకున్నారని పేర్కొన్నారు. దేశంలో శ్రీచైతన్యయే నంబర్ 1 అని మరోమారు నిరూపితమైందని తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రిసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సీ-ఐపీయల్, ఎంపీఎల్, ఐకాన్, సీ-బ్యాచ్, మెడికాన్ వంటి పటిష్ఠమైన అకడమిక్ ప్రోగ్రామ్స్ ఈ ఫలితాలకు కారణమని పేర్కొన్నారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆమె అభినందనలు తెలిపారు.

## శ్రీవారిసేవలో హైకోర్టు న్యాయమూర్తి



తిరుమల, ఫిబ్రవరి 13: ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉమాదేవి గురువారం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో ఆలయంలోకి వెళ్లిన ఆమె ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆమెను ఆశీర్వదించారు.

## బర్డ్ ఆస్పత్రి ట్రస్టుకు రూ. కోటి వితరణ

తిరుమల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ బర్డ్ ఆస్పత్రి ట్రస్టుకు గురువారం రూ. కోటి విరాళంగా అందింది. శ్రీవారి దర్శనార్థం న్యూఢిల్లీ గుర్‌గావ్‌కు చెందిన 'వామసుందరి ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతినిధులు తిరుమలకు వచ్చారు. వారు గురువారం ఉదయం స్థానిక డోనార్ సెల్‌కు చేరుకుని తమ కంపెనీ పేరిట ఈ విరాళానికి సంబంధించిన డీడీని అందజేశారు.

## తాడేపల్లిలో పంచాయతీల విలీనంపై స్టే

అమరావతి/తాడేపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా తాడేపల్లి పురపాలక సంఘంలో పెనుమాక, ఉండవల్లి, ప్రాతూరు, గుండెమెడ, వడ్డేశ్వరం, ఇప్పట్నం, మల్లెంపూడి, చిర్రావూరు గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీచేసిన జీవో అమలును హైకోర్టు నిలుపుదల చేసింది. అదే విధంగా తదుపరి చర్యలన్నింటిపైనా స్టే విధించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. పైన పేర్కొన్న 8 పంచాయతీలను తాడేపల్లి మున్సిపాలిటీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత 6వ తేదీన జీవో 97ను జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా
జోనల్ ఆఫీస్, హైదరాబాద్
టెండరు ప్రకటన
బ్యాంక్ ఆఫ్ బరోడా,జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు పేరొందిన కాంట్రాక్టర్ల నుండి వారి బరోడా అకాడమీ, హైదరాబాద్ కొరకు ఫర్నిషింగ్ పనుల కొరకు బిడ్లు కోరుచున్నారు. టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరి తేది:06.03.2020న. మ.3.00గం.ల వరకు. తదుపరి వివరాల కొరకు మా బ్యాంకు యొక్క టెండర్స్ సెక్షన్ వెబ్‌సైట్ www.bankofbaroda.com ను దర్శించవచ్చును.
జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్,హైదరాబాద్

సంతానలేమిని జయించటం
కేవలం ఒక అడుగు దూరం మాత్రమే
నేడే నిపుణులను సంప్రదించండి
INDIRA IVF
FERTILITY & IVF CENTRE

సంతానంలేని దంపతుల కోసం
ఇన్‌ఫెర్టిలిటీ & టెస్ట్‌ట్యూబ్ బేబి పై
ఉచిత కన్సల్టేషన్ క్యాంప్
అపాయింట్‌మెంట్ కొరకు కాల్ చేయండి
7412077801
కరీంనగర్ 16 ఫిబ్రవరి 2020 ఉచిత కన్సల్టేషన్ కోసం మీ సీట్‌ను బుక్ చేసుకొనుటకు IVF<space>HK అని SMSను 56677కి పంపండి
గద్వాల 17 ఫిబ్రవరి 2020 ఉచిత కన్సల్టేషన్ కోసం మీ సీట్‌ను బుక్ చేసుకొనుటకు IVF<space>HG అని SMSను 56677కి పంపండి
నాగర్‌కర్నూల్ 18 ఫిబ్రవరి 2020 ఉచిత కన్సల్టేషన్ కోసం మీ సీట్‌ను బుక్ చేసుకొనుటకు IVF<space>HN అని SMSను 56677కి పంపండి
కన్సల్టేషన్ పొందదగిన వ్యక్తులు
● తక్కువ వీర్యకణ సంఖ్య ● వీర్య కణాలు లేకపోవుట ● తక్కువ వీర్యకణ మోటిలిటీ ● తక్కువ నాణ్యత
● మూసుకుపోయిన ఫాలోపియన్ నాళాలు ● అండం ఏర్పాటు సమస్య ● అసమగ్ర రుతుస్రావ చక్రం ● అండాల అకాల విడుదల
మా ఫెర్టిలిటీ నిపుణులతో మీ విచారణలను చర్చించుటకు కాల్ చేయగలరు. 7412077802 (2PM TO 5PM)
మూసుకుపోయిన ఫాలోపియన్ ట్యూబ్స్
స్త్రీలలో మూసుకుపోయిన ఫాలోపియన్ ట్యూబ్స్ ఇన్‌ఫెర్టిలిటీకి సాధారణమైన కారణం అవుతాయి. టెస్ట్‌ట్యూబ్ బేబి (IVF) టెక్నిక్ దాదాపు నాలుగు దశాబ్దాల క్రిందటే అభివృద్ధి చేయబడింది. తమ ఫాలోపియన్ ట్యూబులు తెరుచు కోవడానికి శస్త్ర చికిత్స చేయించుకోకుండా తల్లి అయ్యేందుకు అనేక మంది స్త్రీల కల నెరవేరేందుకు ఈ విధానం తోడ్పడుతుంది.
సేవలు : ఫెర్టిలిటీ చెకప్ ● IUI ● IVF ● ICSI ● లేజర్ హ్యాచింగ్ ● బ్లాస్టోసిస్ట్ ● ల్యాపరోస్కోపి ● హిస్టెరోస్కోపి ● డోనర్ సర్వీసులు
ఇందిర IVF హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్ WWW.INDIRAIVF.COM
దిల్‌సుఖ్‌నగర్ (హైదరాబాద్): సుయోగ్-PRK టవర్స్, మూసారంబాగ్ మెట్రో స్టేషన్ ఎదురుగా, కరాచి బేకరి పైన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
బంజారాహిల్స్ (హైదరాబాద్): మహేష్ బ్యాంక్ ఎదురుగా, రోడ్ నం.12, A'La లిబర్టీ హోటల్ ప్రక్కన, బంజారాహిల్స్, హైదరాబాద్
సికింద్రాబాద్ (తెలంగాణ): భువన టవర్స్, CMR ఎక్స్‌క్లూసివ్ షాపింగ్ మాల్ పైన, సరోజిని దేవి రోడ్, మంజు థియేటర్ దగ్గర, సికింద్రాబాద్.
● 83 Centres PAN India ● Treatment protocol as per individual need ● Patient friendly treatment options
Prenatal Sex Determination & Sex Selection is illegal and not done here.
Disclaimer : The models used in the creative is just for illustration purpose only.

ఆంధ్రజ్యోతి
శుక్రవారం
14 ఫిబ్రవరి 2020
4 | తమసోమా జ్యోతిర్గమయ

# ప్రక్షాళన ప్రయత్నం

నేరచరిత్ర ఉన్నవారిని రాజకీయాల్లోకి రాకుండా ఆపడానికి సుప్రీంకోర్టు కొంతకాలంగా ఏవో ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అది ఇస్తున్న ఆదేశాలు, చెబుతున్న హితవులు మాత్రం మన పార్టీలకు పట్టడం లేదు. గురువారం సుప్రీంకోర్టు రాజకీయపార్టీలకు మరింత ఉచ్చుబిగించింది. ప్రతీ రాజకీయపార్టీ తాను పోటీకి దించుతున్న అభ్యర్థులపై ఉన్న కేసుల వివరాలను పార్టీ వెబ్‌సైట్‌లోనూ, దాని అధీనంలో నడిచే వివిధ సామాజిక మాధ్యమ వేదికల్లోనూ ఉంచాలనీ, ప్రింట్ మీడియా ద్వారా ప్రకటనలూ చేయాలని ఆదేశించింది. అభ్యర్థులపై ఉన్న కేసులు, అభియోగాలు, విచారణ దశ ఇత్యాది వివరాలను విపులంగా తెలియచెప్పడంతో పాటు, అలాంటి అభ్యర్థిని ఎందుకు ఎంపిక చేయవలసి వచ్చిందో వివరణ కూడా ఇచ్చుకోమన్నది. సదరు అభ్యర్థిని ఎంపిక చేసిన మూడురోజుల్లోగా ఎన్నికల కమిషన్‌కు కూడా ఈ వివరాలు నివేదించమన్నది. ఇందుకు భిన్నంగా వ్యవహరించిన పార్టీలపై కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవచ్చని ఎన్నికల కమిషన్‌కు అధికారాలు ఇచ్చింది. రాజకీయాలు నానాటికీ నేరపూరితమైపోతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ప్రక్షాళన యత్నాన్ని స్వాగతించవలసిందే.

నేరచరిత్ర ఉన్నవారికి టిక్కెట్లు ఇవ్వనివ్వకుండా రాజకీయ పార్టీలను నిరోధించాలంటూ ఎన్నికల సంఘం సుప్రీంకోర్టును కోరిన నేపథ్యంలో వెలువడిన ఆదేశాలు ఇవి. పక్షం రోజుల క్రితం ఎన్నికల సంఘం చేసిన అభ్యర్థనమేరకు ఈ అంశాన్ని పరిశీలిస్తానని కోర్టు హామీ ఇచ్చింది. తాజా అధ్యయనం ప్రకారం ప్రస్తుత లోక్‌సభలో 46శాతం మందిపై క్రిమినల్ కేసులున్నాయి. చిన్నాచితకా కేసులున్న వారిని తీసివేసినా, 29శాతం మంది ప్రజాప్రతినిధులపై తీవ్రనేరారోపణలున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం ఎంపీలు, ఎమ్మెల్యేల్లో దాదాపు మూడోవంతు క్రిమినల్ కేసులు ఎదుర్కొంటే, వారిలో దాదాపు సగంపైన అత్యాచారం, హత్య, హత్యాయత్నం, అపహరణలు, బలవంతపు వసూళ్ళు, దోపిడీ తదితర తీవ్ర కేసులున్నాయి.

ఇవన్నీ ఎన్నికల సంఘానికి సదరు అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్లలోని వివరాలే. సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు కొత్తగా చేసినవేమీ కావు. 2018 సెప్టెంబరులో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఈ ఆదేశాలను రాజకీయపార్టీలు బేఖాతరు చేసిన నేపథ్యంలో, కోర్టు ధిక్కారం కేసుతో ఇవి మళ్ళీ వెలువడ్డాయి.

కళంకితులు చట్టసభల్లోకి రాకుండా నివారిస్తూ బలమైన చట్టం చేయండని ఈ రెండేళ్ళనాటి తీర్పులో పార్లమెంటును సుప్రీంకోర్టు ఆదేశించినా అటువంటిదేమీ ఇంతవరకూ జరగలేదు. నిజానికి రాజ్యాంగ ధర్మాసనం అప్పట్లో ఇచ్చిన తీర్పు అనేకులకు సంతృప్తి కూడా కలిగించలేదు. సమస్త వ్యవస్థలు కలసి ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న కేసులు ఎన్నటికీ తేలకుండా చూస్తున్నందున, అభియోగాలు ఎదుర్కొంటున్న దశలోనే అటువంటి వారిని వడకట్టి, నేరప్రవృత్తి ఉన్నవారిని చట్టసభల్లోకి రానివ్వకుండా చూడాలన్నది పిటిషన్‌దారుల అభ్యర్థన. కానీ, దోషులుగా నిర్ధారణ కాకముందే ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించలేమనీ, కేసులు ఎదుర్కొంటున్న వారిని ఆపాలా వద్దా అన్నది తేల్చాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు తేల్చేసింది. అయితే, అభ్యర్థి గుణగణాలను, నేపథ్యాన్ని తెలుసుకొనే హక్కు ఓటర్లకు ఉన్నదంటూ కళంకితుల వివరాలను ప్రజలకు తెలియచేయాలన్న ఆదేశాలకు తన పాత్రను పరిమితం చేసుకుంది.

ఈ నేపథ్యంలో, గత రెండేళ్ళుగా కోర్టు ఆదేశాలను, సూచనలను బేఖాతరు చేస్తూ వచ్చిన చట్టసభలు, రాజకీయపార్టీలు ఇప్పుడు తక్షణమే స్వచ్ఛతకు నడుంబిగిస్తాయని ఆశించలేం. తమ ప్రయోజనాలను పరిరక్షించుకొనే విషయంలో అన్ని పార్టీలు ఏకతాటిపై నడవడం చూస్తున్నదే. వేలాదిమంది ప్రజాప్రతినిధులమీద క్రిమినల్ కేసులున్నాయంటే అన్ని పార్టీలూ ఈ దురన్యాయాన్ని ప్రోత్సహిస్తున్నట్టే. అవినీతిపై పోరాడి అధికారంలోకి వచ్చిన 'చీపురు' పార్టీ సైతం క్రిమినల్ కేసులున్నవారినే పెద్దసంఖ్యలో నిలబెట్టి తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడు మిగతా పార్టీలనుంచి ప్రక్షాళన ఆశించగలమా? తాము ఓట్లు తెచ్చిపెడుతున్నంత కాలం ఈ పార్టీలు తమవైపు కన్నెత్తిచూడవని నేరచరితులకూ తెలుసు. బలంగా, గట్టిగా, దిట్టంగా ఓ కొత్త చట్టం తెండి అన్న సూచనతో ప్రక్షాళన బాధ్యతను సుప్రీంకోర్టు సైతం రాజకీయపార్టీలకే వదిలేసినప్పుడు ఈ నేరమయ రాజకీయ వ్యవస్థను భరించడం తప్ప ప్రస్తుతానికి వేరేమార్గం లేదు.

నార్లమాట

# నెహ్రూపై విమర్శలు

'ఓడు, ఓడంటే కంచమంతా ఓడు' అన్నట్టుగా ప్రస్తుతం కాంగ్రెస్ సంస్థపై విమర్శలు వస్తున్నాయి. అది చచ్చిందని, కుళ్ళిందని, కంపుకొడుతున్నదని ఒక్కటేమిటి? చాలా చాలా మాటలు వినవస్తున్నాయి.

కాంగ్రెసు ఈనాటిది కాదు, భారత జాతీయోద్యమంతో అది పుట్టింది, దానితో పెరిగింది. దాని దీర్ఘచరిత్రలో నిమ్నోన్నతాలు ఎన్నో వున్నాయి. అధఃపతనం చెందినట్టు కనపడినా, తిరిగి అది మిన్నంటిన ఘట్టాలనేకం. ఇప్పుడది మరొకసారి దుర్భరస్థితిలో పడిపోతే, దానిలో దుర్లక్షణాలు కానవస్తే, అంత మాత్రం చేతనే దాన్ని త్రోసిపుచ్చవలెననడం తగదు. వజ్రాయుధానికైనా కొన్ని కొన్ని సందర్భాలలో తుప్పుపట్టవచ్చు. అంతమాత్రం చేత దాన్ని పారవేయవచ్చునా? తిరిగి దానికి పదును పెట్టాలి, తళ తళ మెరిసేట్టు చేయాలి, తిరుగులేని ఆయుధంగా మరల మరల వినియోగించుకోవాలి. కాంగ్రెస్ విషయంలో కూడా ప్రస్తుతం జరగవలసిందింతే!

> నెహ్రూ తనకు శత్రువనే వ్యక్తి భారత ప్రజా సామాన్యానికి శత్రువు; యుగ ధర్మానికి శత్రువు; సమతా సౌభ్రాత్రాలు ప్రాతిపదికలుగా గల నవ సమాజ నిర్మాణ లక్ష్యానికి శత్రువు; ప్రగతికి శత్రువు; భవిష్యత్తుకే శత్రువు.

జాతీయోద్యమంలో పుట్టి, జాతీయోద్యమంతో పెరిగి, జాతీయ స్వాతంత్ర్యాన్ని సాధించిన కాంగ్రెసు ఆ జాతీయ స్వాతంత్ర్యాన్ని అన్న వస్త్రాల రూపంలో, విద్యా విజ్ఞానాల రూపంలో, శాంతి సౌఖ్యాల రూపంలో సామాన్య ప్రజాయత్తం చేయడంలో ఈనాడు కూడా నిర్వహించవలసిన నిర్వహించగల ప్రధానపాత్ర కలదని మన ప్రధాని నెహ్రూ పరమ విశ్వాసం. ఆయన కాంగ్రెసులో విశ్వాసాన్ని కోల్పోనంతవరకు ఆయననే తమ సారథిగా, తమ సచివునిగా, తమ ఆప్తునిగా, తమ మిత్రునిగా ఎన్నుకొన్న భారత ప్రజానీకం కూడా దానిపట్ల తన విశ్వాసాన్ని కోల్పోదు, ఇది ముమ్మాటికీ నిజం!

ఈ రహస్యం తెలిసినందునే కాంగ్రెసును వ్యతిరేకిస్తున్న కొందరు ప్రముఖులు కాంగ్రెస్‌పై కంటే నెహ్రూపైనే ఎక్కువగా కారాలు, మిరియాలు నూరుతున్నారు. నెహ్రూను తమ శత్రువుగా పేర్కొంటున్నారు. నెహ్రూ తనకు శత్రువనే వ్యక్తి భారత ప్రజా సామాన్యానికి శత్రువు; యుగధర్మానికి శత్రువు; సమతా సౌభ్రాత్రాలు ప్రాతిపదికలుగా గల నవ సమాజ నిర్మాణ లక్ష్యానికి శత్రువు; ప్రగతికి శత్రువు; భవిష్యత్తుకే శత్రువు.

*(1962, సెప్టెంబర్ 8 ఆంధ్రజ్యోతి సంపాదకీయం 'కాంగ్రెస్ సంస్థ' నుంచి)*

# కొత్త కేతనం కేజ్రీవాల్




■ రాజ్‌దీప్ సర్దేశాయి



దీపశిఖ

అవినీతి వ్యతిరేక మహోద్యమం నుంచి ప్రభవించిన నాయకుడు అరవింద్ కేజ్రీవాల్. గత దశాబ్ది (2010–19) భారత రాజకీయాలలో ఆయన ఆవిర్భావం ఒక ఆశాజనక పరిణామం. జాతీయ నాయకుడుగా నరేంద్రమోదీ అప్రతిహత ఎదుగుదల అదే కాలంలో సంభవించిన అతి పెద్ద బ్రాండ్ విప్లవం. ఇరువురివీ అద్వితీయ గాథలు. మధ్యతరగతి ప్రజలకు, ఆకాంక్షాయుత భారతదేశానికి అవి ఒక వినూత్న ఉత్తేజాన్ని కల్పించాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చదువుకున్న పొందిన కేజ్రీవాల్ అవినీతినిర్మూలనోద్యమ యోధుడుగా ప్రజాజీవితంలోకి వచ్చారు. దేశ రాజకీయ సంస్కృతిని సమూలంగా మార్చి వేస్తానన్న వాగ్దానంతో రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ ప్రచారక్ అయిన నరేంద్ర మోదీ నెహ్రూవియన్ అధికార వ్యవస్థను పూర్తిగా పునర్వ్యవస్థీకరిస్తానని దేశ ప్రజలకు హామీ ఇచ్చారు. భవిష్యత్తుపై ఆశకు, ఘనీభవించిన పరిస్థితులలో మార్పునకు ప్రతీకలుగా మోదీ, కేజ్రీవాల్ ఇరువురూ భాసిల్లారు. సమానత్వం వర్ధిల్లే సమాజ నిర్మాణ స్వప్నావిష్కరణతో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, హిందూత్వ రాజకీయాల పతాకధారిగా బీజేపీ విలక్షణ నేత ప్రజల మనస్సుల్లో సుప్రతిష్ఠులయ్యారు. ప్రతి ఒక్కరికీ సంపూర్ణ సంక్షేమాన్ని సమకూర్చే సుపరిపాలన అందివ్వడానికి ఇరువురూ నిబద్ధులయ్యారు. సరే, మోదీ, కేజ్రీవాల్ లిరువురూ తీవ్ర వ్యక్తివాదులు. సొంత పార్టీలలో వారే, అవును, వారే అధిష్ఠాన వర్గం. తొలిమాట, తుది నిర్ణయమూ వారిదే సుమా!

ఢిల్లీ విధానసభ ఎన్నికలలో ఆప్ మరోసారి ఘన విజయం సాధించింది. అరవింద్ కేజ్రీవాల్ మళ్ళీ తిరుగులేని విధంగా అధికారాన్ని స్వాయత్తం చేసుకున్నారు. ప్రజలు, పరిశీలకులు అనివార్యంగా అడుగుతున్న ప్రశ్న: ఆప్ అధినేత భవిష్యత్తులో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పోటీదారు అవుతారా? అవ్వచ్చు, కాకపోవచ్చు అనేదే సంక్షిప్త సమాధానం. విపుల జవాబు కావాలంటే మారుతున్న భారతీయ ఎన్నికల రాజకీయాల తీరుతెన్నులను సవివరంగా విశ్లేషించవలసి వున్నది. ఇటీవల జరిగిన ఢిల్లీ విధానసభ ఎన్నికల, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల ఫలితాల మధ్య ఎంతో వ్యత్యాసమున్నది. ఎందుకని? రాష్ట్ర ఎన్నికలు, 'జాతీయ' ఎన్నికల మధ్య ఒక తీవ్ర తేడాను ఓటరు పాటించడం వల్లేనని చెప్పక తప్పదు. లోక్‌సభ ఎన్నికలలో 'నాయకత్వం' అంశం ప్రాధాన్యం సంతరించుకున్నది. 'మోదీ వెర్సెస్ హూ?' అన్న ప్రశ్నను లేవనెత్తడం ద్వారా ప్రతి పక్షం ప్రతిష్ఠ చావు దెబ్బ కొట్టడంలో నరేంద్ర మోదీ సఫలమయ్యారు. ప్రధానమంత్రి పదవికి మోదీని మించిన అర్హుడులేడనే భావాన్ని ప్రజల మనస్సుల్లో బలంగా నెలకొల్పడంలో బీజేపీ విజయవంతమయింది. సార్వత్రక ఎన్నికలకు భిన్నంగా విధానసభ ఎన్నికలు స్థానిక అంశాల ప్రాతిపదికన మాత్రమే జరిగాయి.

లోక్‌సభ ఎన్నికలలో నరేంద్రమోదీని గట్టిగా సవాల్ చేయగల విశ్వసనీయ ప్రతిపక్ష నేత లేనట్లుగానే విధానసభ ఎన్నికలలో కేజ్రీవాల్‌కు సైతం అటువంటి అనుకూలత లభించింది. బీజేపీకి ఉన్నట్లుగా అపార ఆర్థిక వనరులు, సహాయక శ్రేణులు లేనప్పటికీ కేజ్రీవాల్ అనితరసాధ్యమైన ప్రచార వ్యూహాలతో ఓటర్లను విశేషంగా ఆకట్టుకున్నారు. వారి మనస్సుల్లో తన గురించి 'సుపరిపాలకుడు' అనే ముద్రను సుస్థిరంగా వేయగలిగారు. ఢిల్లీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకంతోను తనపేరు ముడివడివుండేలాగా చేశారు.

లోక్‌సభ ఎన్నికలలో మోదీ వ్యక్తిత్వం పట్ల ఆకర్షితులయిన విధంగానే విధానసభ ఎన్నికలలో కేజ్రీవాల్ వ్యక్తిత్వం పట్ల ఓటర్లు ఆకర్షితులయ్యారు. సార్వత్రక ఎన్నికలలో మోదీకి మద్దతు ఇచ్చిన వారందరూ రాష్ట్ర స్థాయి ఎన్నికలలో ఎటువంటి సంకోచం లేకుండా కేజ్రీవాల్‌కు మద్దతునిచ్చారు. వారు తమ విధేయతను అతి చులాగ్గా మోదీ నుంచి కేజ్రీవాల్‌కు బదలాయించారు. బీజేపీ ప్రచారం జాతీయవాద భావోద్వేగాలను అమితంగా రెచ్చగొట్టినప్పటికీ, స్థానిక సమస్యలు, స్థానిక పరిస్థితులను మాత్రమే దృష్టిలో ఉంచుకుని ఓటు వేయడంతో ఆప్ గెలవగలిగింది.

ఈ విజయంతో ఢిల్లీ 'ముఖం'గా అరవింద్ కేజ్రీవాల్ గుర్తింపు పొందారు. ఆయన నాయకత్వాన్ని అసంఖ్యాకులు విశ్వసిస్తున్నారు. అయితే, ఈ ఆదరణ ఆయనకొక అవరోధమవనున్నది! తన బ్రాండ్ రాజకీయాలను దేశ రాజధానికి ఆవల విశాల భారతావని అంతటా విస్తరింపచేసేందుకు ఆ ఆదరణ మూలంగా ఆయనకు పరిమితులు ఏర్పడుతున్నాయి. ఢిల్లీ నగర రాజ్యంలో వున్నది కేవలం ఏడు లోక్‌సభ స్థానాలే కదా. ముంబై మహానగరంలో శివసేన దశాబ్దాలుగా స్థానికంగా అశేష ప్రజలకు అండగా ఉంటోంది. ఆ పార్టీ శాఖా ప్రముఖ్‌ల వ్యవస్థ ఒక ప్రాంతీయ అనుబంధాన్ని పటిష్ఠంగా అభివృద్ధి పరిచింది. తద్వారా అపరిమిత ఆదాయం గల బృహన్ ముంబై మునిసిపల్ కార్పొరేషన్(బిఎంసి)లో శివసేన తనకొక తిరుగులేని ప్రాబల్యాన్ని సాధించుకోగలిగింది. మరి కేజ్రీవాల్ తన 'విద్యఆరోగ్యం' పాలనా ఎజెండాతో అవినీతి కళంకిత బిఎంసికొక ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించగలరా? ముంబై నగరంలో విలసిల్లుతున్న విశిష్ట మహారాష్ట్రియన్ విలువలు, ఆచారాలను తాదాత్మ్యంతో గౌరవించే స్థానిక సంస్థ నొకదాన్ని అభివృద్ధిపరచగలిగినప్పుడు మాత్రమే ఒక ప్రత్యామ్నాయ పాలనా ఎజెండాను నిర్దేశించగలగడం సాధ్యమవుతుంది.

> ***అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీ తనను తాను ఢిల్లీ నగర రాజ్య ప్రధాన రాజకీయ పార్టీగా సుప్రతిష్ఠితం చేసుకున్నది. వరుసగా మూడోసారి ఢిల్లీ అధికార పీఠాన్ని అధిష్ఠించనున్న ఆప్, విశాల భారత రాజకీయాల రీతిరివాజులను నిజంగా మార్చివేయగలిగే శక్తిగా ప్రభవిస్తుందా? ప్రధాన స్రవంతి రాజకీయాలతో విసిగిపోయిన సామాన్యులకు కేజ్రీవాల్ కొత్త నిర్మాణాత్మక స్ఫూర్తి కాగలుగుతారా?***

ముంబై విషయాన్ని అలా వుంచితే గోవా, పంజాబ్‌లలో ఆప్ పరిమితులు ఏమిటో 2017లోనే బహిర్గతమయ్యాయి. ఆ రెండు రాష్ట్రాలలో ఆప్‌ను విస్తరింపచేసేందుకు జరిగిన తీవ్ర ప్రయత్నాలు విఫలమయ్యాయి. పంజాబ్ ప్రజలు తొలుత ఆప్ అవినీతి వ్యతిరేక ఎజెండా పట్ల అమితంగా ఆకర్షితులయ్యారు. అయితే, పార్టీ వ్యవహారాలలో స్థానిక సిక్కు మతస్థులతో కూడిన నాయకత్వానికి సాధికారత కల్పించడంలో ఆప్ విఫలమయింది. దీని వల్ల పంజాబీలు అంతిమంగా ఆప్ పట్ల ఆసక్తిని కోల్పోయారు. గోవాలో గ్రామీణ సమాజ విలక్షణతలను అర్థం చేసుకోవడంలో ఆప్ విఫలమయింది. ఈ కారణంగానే ఆప్ అనేది 'వెలుపలి వ్యక్తుల' పార్టీగా గోవా ప్రజలు భావించారు.

మరింత ముఖ్యమైన విషయమేమిటంటే.. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీ తనను తాను ఢిల్లీ నగర రాజ్య ప్రధాన రాజకీయ పార్టీగా సుప్రతిష్ఠితం చేసుకున్నది. మరి వరుసగా మూడోసారి ఢిల్లీ అధికార పీఠాన్ని అధిష్ఠించనున్న ఆప్, విశాల భారత రాజకీయాల రీతిరివాజులను నిజంగా మార్చివేయగలిగే శక్తిగా ప్రభవిస్తుందా? ప్రధాన స్రవంతి రాజకీయాలతో విసిగిపోయిన సామాన్యులకు కేజ్రీవాల్ కొత్త నిర్మాణాత్మక స్ఫూర్తి కాగలుగుతారా? ఈ ప్రశ్నలు వేయక తప్పడం లేదు. ఎందుకో తెలుసుకోవాలంటే ఆప్ శాసనసభ్యుల జాబితాను పరిశీలించండి. ఫిరాయింపుదారుల, ధనార్జనే లక్ష్యంగా గల ఆసాముల సంఖ్య తక్కువేమీ కాదని స్పష్టమవుతుంది. చెప్పవచ్చినదేమిటంటే అన్నా హజారే అవినీతి నిర్మూలనోద్యమ ఆదర్శాలు ఎన్నికల రాజకీయాల కఠోర వాస్తవాలతో రాజీపడ్డాయి.

కేజ్రీవాల్ 2015లో రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత చాలా హుందాగా వ్యవహరించడం నేర్చుకున్నారు. సమస్యల పరిష్కారంలో ఓర్పు చూపారు. సంఘర్షణాత్మక వైఖరిని విడనాడారు. అనాలోచితంగా నిర్ణయాలు తీసుకోవడమనేది జరగలేదు. ఆగ్రహ మూర్తిగా గాక ప్రశాంత వైఖరితో ప్రజల బాధలను పట్టించుకున్నారు. 2014లో వారణాసిలో నరేంద్ర మోదీతో తలపడిన కేజ్రీవాల్‌కు, రెండో సారి ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్‌కు మధ్య తేడా చాలా వున్నది. అనుభవాల నుంచి ఆయన చాలా నేర్చుకున్నారు. ఢిల్లీ విధానసభ ఎన్నికల ప్రచారంలో మోదీని విమర్శించడం కాదు గదా ప్రధానమంత్రి పేరును ఒక్కసారి కూడా కేజ్రీవాల్ ప్రస్తావించలేదు. నిజానికి 2017 నుంచే సామాజిక మాధ్యమాలలో మోదీ గురించి ప్రతికూల వ్యాఖ్యలు చేయడాన్ని కేజ్రీవాల్ పూర్తిగా విరమించారు. ఇప్పుడు మనం ఒక కొత్త కేజ్రీవాల్‌ను చూస్తున్నాం. ఈ కొత్త కేజ్రీవాల్ శక్తిమంతమైన జాతీయవాదాన్ని ప్రతిపాదిస్తున్నారు(అధికరణ 370 రద్దు కేజ్రీవాల్ వైఖరే ఇందుకు తార్కాణం). సాంస్కృతిక హిందూధర్మం పట్ల ఎనలేని శ్రద్ధాసక్తులు చూపుతున్నారు (హనుమాన్ చాలిసాను వల్లె వేయడమే ఇందుకు నిదర్శనం). అలా అని ప్రజలలో చీలికలు సృష్టిస్తున్న బీజేపీ హిందుత్వ రాజకీయాలను ఆయన ఏమాత్రం సమర్థించడం లేదు. సామాన్య ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తూ మరింత సమ్మిళిత మితవాదిగా ప్రజల దృష్టిలో వుండడానికి కేజ్రీవాల్ ప్రయత్నిస్తున్నారు.

గమనార్హమైన విషయమేమిటంటే కాంగ్రెస్ పార్టీ సంస్థాపరంగా కుదేలై, నాయకత్వ సంక్షోభంలో మరింతగా కూరుకుపోతోన్న తరుణంలో కేజ్రీవాల్ తాజా విజయాన్ని సాధించారు. రాహుల్ గాంధీ తనను తాను దృఢమైన నాయకుడినని నిరూపించుకోవడంలో విఫలమవ్వడంతో ప్రతిపక్ష నాయకత్వ స్థానం ఖాళీగా వుందని చెప్పక తప్పదు. అయితే, ఆ నాయకత్వాన్ని తమ కంటే 'జూనియర్' అయిన కేజ్రీవాల్‌కు వదిలివేయడానికి అనుభవజ్ఞులైన సీనియర్ నేతలు శరద్ పవార్, మమతా బెనర్జీ అంగీకరిస్తారని భావించలేము. అయితే, మోదీకి వ్యతిరేకంగా విశ్వసనీయమైన ప్రతిపక్ష కూటమిని ఏర్పాటుచేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతూనేవుంటాయి. మోదీ నేతృత్వంలోని బీజేపీకి తన నాయకత్వంలోని ఆప్ ఒక 'సహజ' ప్రత్యామ్నాయమనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్ళందుకు ఐదు సంవత్సరాల క్రితం కేజ్రీవాల్ ఆరాటపడ్డారు. ఈ సారి ఆ విషయంలో ఆయన సంయమనంతో ఆలోచించుకోవల్సిన అవసరమున్నది. ఎందుకంటే విశాల భారతదేశ అధికార పీఠంగా ఢిల్లీ ఆయనకు ఇంకా చాలా దూరంలో వున్నది. తాజా కలం: మోదీ, కేజ్రీవాల్ మధ్య ఒక ఆసక్తికరమైన సంధానం వున్నది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోరే ఆ అనుసంధానం. కిషోర్ ఇప్పుడు కేజ్రీవాల్ శిబిరంలో వున్నారు. ఆప్ విజయంలో ఆయన నిర్వహించిన పాత్ర తక్కువదేమీ కాదు. మోదీని వ్యతిరేకిస్తున్న టీఎంసీ, డీఎంకే వంటి పలు పార్టీలు తమ ఎన్నికల వ్యూహాల కోసం ప్రశాంత్ కిషోర్‌పై ఆధారపడుతున్నాయి. ఇప్పుడు ఆ పార్టీలన్నిటినీ కలిపి ఒక విశాల జాతీయ సంకీర్ణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రశాంత్ కిషోర్ ప్రయత్నిస్తారా?

*(వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్)*

## దేశ రక్షణకు పాటుపడడమే నిజమైన నివాళి

దేశంలోని ప్రజలందరమూ సురక్షితంగా, సంతోషంగా ఉంటున్నామంటే దానికి కారణం సరిహద్దుల్లో దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికులే. అలాంటి సైనికులపై ఏడాది క్రితం సరిగ్గా ఇదే రోజు (2019 ఫిబ్రవరి 14) ఉగ్రవాద దాడి జరిగింది. నాటి జమ్మూకశ్మీర్ రాష్ట్రంలోని పుల్వామా జిల్లా లేథిపుర(అవంతిపుర) సమీపంలో ఆర్మీ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనశ్రేణిపై నరహంతక ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి తెగబడ్డారు. ఈ కిరాతక దాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించారు. దేశమంతా ఉలిక్కిపడింది. భారతీయులందరూ కళవళపడ్డారు, దుఃఖించారు. తమ కుటుంబ సభ్యులను కోల్పోయినట్టే బాధపడ్డారు. ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలి అని దేశం మొత్తం ఒక్కటై నినదించింది. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ ఫిబ్రవరి 26న బాలాకోట్‌లోని జైష్–ఎ–మహమ్మద్ ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు చేసి, వాటన్నిటినీ నాశనం చేసింది.



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 72 సంవత్సరాలు అయినా మనం ఇతర దేశాలతో పోల్చుకుంటే రక్షణ రంగంలో చాలా వెనకబడి ఉన్నాం. రష్యా, అమెరికా, ఇజ్రాయిల్ లాంటి దేశాలు ఆయుధాలు తయారుచేసి వేరే దేశాలకు ఎగుమతులు చేస్తున్నాయి. భారతదేశం ఇంకా దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రతిసారి కేంద్ర బడ్జెట్లో సింహ భాగం రక్షణ రంగానికి కేటాయిస్తున్నారు. కానీ, అవి సరిగా వినియోగం కావడం లేదు. దానితో రక్షణపరంగా అత్యాధునిక ఆయుధాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడం లేదు. గతంలో రక్షణ రంగంలో కూడా అవినీతి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. గత ప్రభుత్వాల నిర్వాకాలే వీటికి కారణాలని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల రఫెల్ యుద్ధ విమానాలను దిగుమతి చేసుకోవడం, ఆర్మీ జవాన్లకు రక్షణ కవచాలను అందించడం, బుల్లెట్ ప్రూఫ్ హెల్మెట్లు అందించడం, అమరవీరుల స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయడం, సరిహద్దులో దారులను పటిష్ఠం చేయడం లాంటి చర్యలు ఎన్నో చేపట్టింది. రక్షణ రంగంపైనా, సైనికుల భద్రతపైనా ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేస్తోంది. అయినప్పటికీ ఇంకా రక్షణ రంగాన్ని ఆధునీకరించ వలసిన అవసరం ఉంది. ఆర్మీ జవాన్లను కాపాడటానికి భవిష్యత్తులో నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయడం, అధునాతన ఆయుధాలను అందించడం వంటివి చేయాల్సి ఉంది. నేడు యువత ఆర్మీ అంటేనే దూరం పోయే పరిస్థితికి వచ్చింది. ఈ వైఖరి మారాలి. 'దేశం ఏమి ఇచ్చింది అని కాకుండా దేశానికి మనం ఏమి ఇవ్వాలనే' ఆలోచనతో దేశ సేవకై అంకితం కావాల్సిన సమయం వచ్చింది. అమరవీరులను ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణకు, సేవకు అంకితం అవ్వడమే మనం పుల్వామా అమరులకు అర్పించే ఘన నివాళి అవుతుంది. నేడే దానికి ప్రతిజ్ఞ చేద్దాం, త్రికరణ శుద్ధిగా దేశ రక్షణకు శ్రీకారం చుడదాం... జై జవాన్..

● చింత ఎల్లస్వామి

# ఓబీసీల జనగణన ప్రస్తుతావసరం

దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జనాభా లెక్కల సేకరణ జరుగనుంది. ప్రతి పదేండ్లకోసారి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత జనాభా లెక్కల రిజిస్ట్రార్ ఈ గణాంకాలను సేకరిస్తారు. 2021 జనాభా లెక్కల్లో ఓబీసీల వివరాలను కూడా సేకరించాలని మహారాష్ట్ర, బిహార్, ఒడిషా రాష్ట్రాలు తమ అసెంబ్లీల్లో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించాయి. ఓబీసీల జనగణన చేస్తామంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. 2018 సెప్టెంబర్ రెండున అప్పటి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ '2021 జనాభా లెక్కల్లో మొదటి సారిగా ఓబీసీల గణాంకాలు' సేకరిస్తామని ప్రకటించారు. ఓబీసీల్లో సబ్ కేటగిరీ చేయడం కోసం కేంద్ర ఒక కేబినెట్ కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. అయితే, ఈ హామీని తోసిరాజంటూ ఇప్పుడు ఓబీసీల వివరాలు లేకుండా 33 ప్రశ్నలతో జనాభా లెక్కలు సేకరించాలని నిర్ణయించారు. అందులో ఎస్సీ, ఎస్టీ, ఇతరులు అనే వివరాలు మాత్రమే ఉన్నాయి. దీని వల్ల ఓబీసీలు మరోసారి మోసపోయే ప్రమాదం ఏర్పడింది.

కులపరమైన సమాచారాన్ని సేకరించినట్లయితే దేశంలో ఆయా కులాల మధ్యన ఘర్షణ జరిగే ప్రమాదముందని చెబుతూ ఇన్నేండ్లూ కుల జనగణన చేయలేదు. చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీల గణాంకాలు తప్పనిసరి కావడంతో వారికి సంబంధించిన సమాచారాన్ని జనాభా లెక్కల్లో భాగంగా సేకరిస్తున్నారు. అలాగే మతపరమైన వివరాలు, భాషా పరమైన సమాచారం కూడా ఈ గణాంకాల్లో సేకరిస్తున్నారు. ఈ సమాచారం సేకరించినప్పుడు జరగని ఘర్షణలు కులపరమైన సమాచారం సేకరిస్తే జరుగుతాయని చెప్పడమంటే బ్రాహ్మణీయ, మనువాద భావజాలం గల వాండ్లు కుల జనగణనను అడ్డుకుంటున్నారని అర్థం చేసుకోవాలి.

ఓబీసీల సబ్ కేటగిరీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోహిణి కమిటీ కాల పరిమితిని పొడిగిస్తూ ఆ సామాజిక వర్గాల పట్ల తమ పట్టిలేని తనాన్ని ప్రభుత్వం ప్రకటించుకుంది. బీజేపీ వాళ్లు చాలా సార్లు మా ప్రధాన మంత్రే ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన వారు, మాకు వారి పట్ల ఎలాంటి వివక్ష లేదు అని ప్రకటించుకుంటున్నారు. కానీ, ఆచరణలో మాత్రం ఓబీసీల పట్ల బీజేపీ పూర్తిగా వివక్షతో వ్యవహరిస్తోంది. ఇచ్చిన మాటను అమలు చేయకుండా మోసం చేస్తోంది. లెక్కలు సేకరించినట్లయితే కచ్చితమైన సమాచారం ఉంటది కాబట్టి తమ జనాభా దామాషాలో విద్యా, ఉద్యోగాల్లో ఓబీసీలు రిజర్వేషన్లు డిమాండ్ చేస్తారని, ఆ మేరకు తమకు నష్టం కలుగుతుందని అగ్రవర్ణ అధికారులు ఈ గణనను అడ్డుకుంటున్నారు(ప్రస్తుతం లెక్కలు సరిగ్గా లేని కారణంగా కోర్టులు 50 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నాయి). అట్లాగే ఓబీసీలు ఎన్నికల్లో ఎక్కువ సీట్లు డిమాండ్ చేసే అవకాశం ఉండడం, ఏ కులం వారు ఎక్కడ ఎక్కువగా ఉన్నారో ఆయా ప్రాంతాల నుంచి వారు పోటీ చేయడం, దీని వల్ల అగ్ర కులాల వారి ఆధిపత్యానికి గండి పడనుండడంతో ఓబీసీ జనాభా గణన చేయకుండా అడ్డుకుంటున్నారు.

ఒక వైపు అగ్ర కులాల వారు పత్రికల్లో మ్యాట్రిమోనీలో కులాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. కులాల వారీగా పెళ్లిళ్లు కుదిర్చే సంస్థలు టీవీల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. కులపరమైన అపార్ట్‌మెంట్లను, కాలనీలను కట్టుకుంటున్నారు. సమాజంలో ఏది చేయాలన్నా, చేయకూడదన్నా దాని వెనుక కుల హస్తం పని చేస్తోంది. అట్లాంటిది కులపరమైన లెక్కలు సేకరించడానికి డీఎంకే, రాష్ట్రీయ జనతాదళ్ లాంటి ఒకటి రెండు పార్టీలు మినహా అన్ని పార్టీలు ఓబీసీల గణన విషయంలో గోడ మీద పిల్లుల లాగా వ్యవహరిస్తున్నాయి.

కొత్తగా ఏర్పడిన మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్నటువంటి ఓబీసీ జాతీయ నాయకులు నానా పటోలే స్వయంగా అసెంబ్లీలో జనాభా లెక్కల్లో ఓబీసీల వివరాలు సేకరించాలని ప్రతిపాదించారు. అసెంబ్లీలో ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని కాంగ్రెస్, శివసేన, ఎన్సీపీ, బీజేపీలు సమర్థించాయి. అట్లాగే ఒడిషా కేబినెట్ కూడా తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. బీజేపీ మిత్రపక్షమైన జనతాదళ్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కూడా బిహార్ అసెంబ్లీలో ఓబీసీ జనగణనకు మద్దతుగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు.




> ***బీజేపీ ప్రభుత్వం వివిధ సందర్భాల్లో ఓబీసీల వివరాలను సేకరిస్తామని ప్రకటించింది. అయినప్పటికీ అది ఇప్పుడు అమలు కావడం దాదాపు అసంభవంగా కనిపిస్తున్నది. ఈ సందర్భంలో బీసీ విద్యావంతులందరూ తమ బాధ్యతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరమున్నది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలు ఓబీసీ జనగణన 2021లోనే చేపట్టాలని తీర్మానించాలి. తద్వారా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. బీసీల అభివృద్ధి, సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వాలు తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన సందర్భమిది.***

ఇంతకు ముందే చెప్పుకున్నట్టుగా బీజేపీ ప్రభుత్వం కూడా గతంలో వివిధ సందర్భాల్లో ఓబీసీల వివరాలను సేకరిస్తామని ప్రకటించింది. అయినప్పటికీ అది ఇప్పుడు అమలు కావడం దాదాపు అసంభవంగా కనిపిస్తున్నది. ఈ సందర్భంలో బీసీ విద్యావంతులందరూ తమ బాధ్యతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరమున్నది. తెలంగాణ, అంధ్రప్రదేశ్ అసెంబ్లీలు ఓబీసీ జనగణన 2021లోనే చేపట్టాలని తీర్మానించాలి. తద్వారా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. బీసీల అభివృద్ధి, సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వాలు తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన సందర్భమిది.

నిజానికి మండల్ కమిషన్ తన నివేదికలో 1981జనగణనలో ఓబీసీల వివరాలు సేకరించాలని సిఫారసు చేసింది. 'మేము ఓబీసీల వివరాలు సేకరించడంలో చాలా ఇబ్బంది పడ్డాము. ప్రభుత్వ సంస్థలు చాలా వరకు సహకరించలేదు. చివరిసారిగా కులగణన జరిగింది 1931లో. ఆనాటి లెక్కల ఆధారంగా బీసీ జనగణన చేశామని' మండల్ కమిషన్ సభ్యులు అభిప్రాయపడ్డారు. అందుకే, 1931 జనాభా లెక్కల ప్రాతిపదికనే ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని నివేదిక సమర్పించారు.

దేశ జనాభాలో 55 శాతం వరకు ఉన్న ఓబీసీల వివరాలు ఒక క్రమపద్ధతిలో సేకరించినట్లయితే ఈ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా ప్రగతికి ప్రభుత్వం ఎట్లాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో ఒక అంచనాకు రావడానికి వీలవుతుంది. వీటి ఆధారంగా మెరుగైన ప్రణాళికలను రచించి వాటిని అమల్లోకి తీసుకొచ్చినట్లయితే ఓబీసీల అభివృద్ధి జరిగే అవకాశముంది. సంక్షేమ రంగంలో కూడా ఈ లెక్కలు కీలకం కానున్నవి. ఇప్పటికే విద్యార్థులకు వివిధ స్థాయిల్లో స్కాలర్‌షిప్పులు ఇస్తున్నారు. మండల్ కమిషన్ ఆధారంగా 27 శాతం ఉద్యోగాలను ఓబీసీలకు రిజర్వు చేసింది. ఇవన్నీ పకడ్బందీగా అమలు జరగడానికి ఈ 2021 ఓబీసీ జనగణన తోడ్పడుతుంది.

1990వ దశకం నుంచి దేశవ్యాప్తంగా బహుజన చైతన్యం పెరగడంతో 2001, 2011లో పెద్ద ఎత్తున బుద్ధిజీవులు, సంస్థలు, సామాజిక న్యాయం కోసం నిలిచే పార్టీలు వరుసగా బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకొచ్చాయి. 2001లో వాజపేయి ప్రభుత్వం గణాంకాల సేకరణ విషయంలో ఓబీసీలకు మొండి చేయి చూపించింది. ఆ తర్వాత పదేండ్లకు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఓబీసీ జనగణనకు సమ్మతించారు. దీనికి సంబంధించిన విధివిధానాల రూపకల్పన అంతా కేంద్ర మంత్రి, ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన వీరప్ప మొయిలీకి అప్పగించిండ్రు. అయితే, ఈ లెక్కల సేకరణ హోంమంత్రిత్వ శాఖ తరపున సేకరించాలి. దీంతో ఆనాడు హోంమంత్రిగా ఉన్న పి. చిదంబరం 2011 జనాభా లెక్కల్లో భాగంగా కాకుండా ప్రత్యేకంగా సేకరిస్తామని ప్రకటించారు. దీనికి అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ప్రణబ్‌ముఖర్జీ వత్తాసు పలికిండు. దీంతో 2011గణాంకాల్లో ఓబీసీల వివరాలు సేకరించలేదు. కానీ, ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఓబీసీల లెక్కలు సేకరించిండ్రు. ఇందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 4893కోట్ల రూపాయలను ఖర్చు పెట్టింది. 'సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాల' గణన పేరిట సాగిన ఈ లెక్కల సేకరణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పిండ్రు. దీంతో ఆయా రాష్ట్రాలు ఈ లెక్కలను కొందరు ఉపాధి హామీ పథకం కూలీల ద్వారా, మరికొందరు అంగన్‌వాడీ టీచర్ల ద్వారా, మరి కొందరు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల ద్వారా, అట్లాగే ఇంకొన్ని ప్రభుత్వాలు ఎలాంటి బాధ్యత, జవాబుదారీ లేని వ్యక్తుల ద్వారా సమాచార సేకరణ జరిపించాయి. ఇట్లా వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సేకరించిన ఈ గణనలో తొమ్మిది కోట్ల తప్పులు దొర్లాయి. ఇన్ని కోట్ల తప్పులున్న సమాచారాన్ని ప్రాతిపదికగా తీసుకొని ఎలాంటి పాలసీనీ తయారు చేయలేని స్థితి.

నిజానికి 1948 సెన్సస్ చట్టం ప్రకారం జనాభా గణన చేయడమనేది ఒక చట్టబద్ధమైన వ్యవహారం. ఈ చట్టం ప్రకారం జనాభా గణనలో పాల్గొనడానికి నిరాకరించిన సిబ్బందిని, తప్పుడు సమాచారం ఇచ్చిన జనాన్ని శిక్షించడానికి అవకాశమున్నది. చట్టపరంగా గుర్తింపు ఉన్న 2011జనాభా లెక్కల్లో భాగంగా ఓబీసీల వివరాలు సేకరించకుండా ఉండడమంటేనే కాంగ్రెస్ వాళ్ళ చిత్తశుద్ధిని శంకించాలి. అంతేగాకుండా ఎస్ఇసిసి (సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాల గణన) పేరిట దాదాపు ఐదువేల కోట్ల రూపాయలు వెచ్చించి సేకరించిన లెక్కలు నాలుక గీసుకోవడానికి కూడా పనికి రాకుండా పోయాయి. ఈ లెక్కలు బయటపెట్టి వాటి ఆధారంగా ఓబీసీల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలని కొందరు కోర్టును ఆశ్రయించగా అందుకు వారు ఈ లెక్కలకు చట్టబద్ధత లేదని తేల్చేసిండ్రు. ఇందుకు కారణం ఈ గణన చట్టం గుర్తించిన 'రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ సెన్సస్' ద్వారా సేకరించకపోవడం. అంటే జరిగిన అన్యాయాన్ని అర్థం చేసుకోవచ్చు.

ఇవ్వాళ కేంద్ర హోంమంత్రిగా ఉన్న అమిత్‌షా నేతృత్వంలోని జనగణన శాఖ ఈ లెక్కలను సేకరించాల్సి ఉన్నది. బీజేపీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన సందర్భమిది. ఒక వైపు పౌరసత్వ సవరణ చట్టం, మరోవైపు ఎన్నార్సీ, ఎన్‌పిఆర్ విషయంపై దేశం అట్టుడుకుతోంది. దీంతో ఓబీసీ జనగణన ప్రాథమ్య అంశం కాకుండా పోయింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుంచి జరగబోయే 2021 జనగణనలో ఓబీసీ కులాల వారి లెక్కలు సేకరించి ఇన్నేండ్లుగా నష్టపోతున్న ఈ సామాజిక వర్గాల వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉన్నది. కేవలం మూడు శాతం ఆగ్రకులాలు మాత్రమే ఉన్న తమిళనాడులో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వారికి పదిశాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నదని దిలీప్ మండల్ లాంటి సోషియాలజిస్టులు అంటున్నారు. ఈ విషయంలో ఎవరెంత మంది ఉన్నారో సరైన, కచ్చితమైన డేటాను సేకరించి 'సబ్‌కే సాత్, సబ్‌కా విశ్వాస్' అనే నినాదాన్ని ఇప్పటికైనా నిజం చేసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉన్నది. ఈ కేంద్ర ప్రభుత్వంలో ముఖ్యంగా హోం మంత్రిత్వశాఖ సహాయ మంత్రిగా తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డి ఉన్నడు కాబట్టి ఆయన ఈ విషయంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి. అట్లాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని బుద్ధిజీవులు, ఉద్యమకార్యకర్తలు, ప్రజలందరూ త్వరలో జరగబోయే జనగణనలో ఓబీసీల వివరాలను పొందుపరచాలని డిమాండ్ చేయాలి. అందుకు సమిష్టిగా కొట్లాడాల్సిన అవసరం కూడా ఉన్నది.

ఇప్పుడు లెక్కలు తీయడం సాధ్యం కానట్లయితే మరో పదేండ్ల వరకు ఆగాల్సి ఉంటది. అప్పుడు పరిస్థితులెట్లా ఉంటాయో చెప్పలేము. కాబట్టి బ్రాహ్మణీయ, మనువాద భావజాల అధికారుల చేతుల్లో మంత్రులు కీలుబొమ్మలు గాకుండా స్వతంత్రంగా న్యాయంగా వ్యవహరించాల్సిన సందర్భమిది.

■ సంగిశెట్టి శ్రీనివాస్

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం

వేడుక



ప్రేమను వ్యక్తపరచడానికి, బలపరుచుకోవడానికి మార్గాలు బోలెడు. కలిసి సాగించే ఆ ప్రయాణం, ప్రేమ... వివాహనుబంధంగా మారే ఆ పరిణామక్రమం ఆరోగ్యకరమైన రీతిలో సాగాలి. 'ప్రేమను బలపరిచే చర్యలు దాని ఔన్నత్యాన్ని పెంచేవిగా ఉన్నప్పుడే, ప్రేమ విలువ కలకాలం తరగకుండా ఉంటుంది' అంటున్నారు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి.

# ప్రేమ బంధం... మధురం!

ప్రేమించిన వ్యక్తితో సన్నిహితంగా గడపాలని కోరుకోవడం సహజం. ఏకాంతంగా ఊసులు చెప్పుకోవాలనీ, సాన్నిహిత్యంలో మైమరిచిపోవాలనీ అనుకోవడమూ సహజమే! అలాంటి సమయాలు ప్రతి జంటకూ ఏదో ఓ సందర్భంలో దక్కుతూనే ఉంటాయి. మురిపాలు, ముసిముసి నవ్వులు, గుసగుసలు, మనసును గిలిగింతలు పెట్టి, పారవశ్యానికి లోను చేస్తాయి. మధురోహల్లో తేలిపోయే ఆ క్షణాల్లో, గమ్మత్తైన ప్రేమ మత్తులో కూరుకుపోకుండా మెలగడం కష్టతరమే! అయితే ఆ సాన్నిహిత్యానికి పరిధిలు విధించడం, హద్దులు మీరకుండా మెలగడం మీదే ప్రేమికుల ఔన్నత్యం ఆధారపడి ఉంటుంది. ప్రేమలో కచ్చితంగా రొమాన్స్‌కు స్థానం ఉంటుంది. అయితే అదొక అందమైన అనుభవంగా, జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణంగా మిగిలిపోవాలంటే పట్టు తప్పే మనసు పగ్గాల మీద ప్రేమికులు పట్టు ఏర్పరుచుకోవాలి. ప్రేమానుబంధాన్ని వైవాహికబంధంగా మలుచుకోవాలనే బలమైన ఆకాంక్ష పెంచుకోవాలి. ప్రేమించిన వ్యక్తితో సుదీర్ఘంగా సాగించబోయే జీవన ప్రయాణంలో పొందే శాశ్వత ఆనందాలకు ప్రాముఖ్యం ఇవ్వాలి.

**ప్రేమ విలువ పెంచుకోవాలి!**

ప్రేమ భావనలు, మనసును మధురోహల్లో తేలిపోయేలా చేస్తాయి. కాలంతో పాటు వాటి తీవ్రతా పెరుగుతుంది. బంధం బలపడే చర్యల గురించిన ఆలోచనలూ కలుగుతాయి. ఆ క్రమంలో ఒకరికొకరు మరింత దగ్గరయ్యే సందర్భాలూ చోటుచేసుకుంటాయి. అయితే ఆ పరిస్థితి పెళ్లి కన్నా ముందే ఎదురైతే, భావోద్వేగాల తీవ్రతలో కూరుకుపోకుండా, స్పష్టమైన ఆలోచనలతో మెలగాలి. మనసులు కలిసిన తర్వాత సన్నిహితంగా మెలగడానికి సంకోచాలెందుకు? అనుకోవడం పొరపాటు. తమ ప్రేమ ఎలా వికసించబోతోంది? ప్రేమ పెళ్లి రూపం దాల్చే వీలు ఉందా? లేదా? అనే విషయాల పట్ల ప్రేమికులు ఇద్దరూ సమాంతర అవగాహనతో ఆలోచించాలి. అలాగే ప్రేమ తీవ్రత, స్పష్టత, పరిణామం, పెళ్లికి దారి తీసే క్రమం... ఈ అంశాలన్నిటినీ ప్రేమికులు విశ్లేషించి, పెళ్లికి ముందే సన్నిహితంగా మెలగడం ఎంతవరకూ అవసరం? అని ప్రశ్నించుకోవాలి. సాన్నిహిత్యం ఓ అద్భుతమైన అనుభవం. అంతటి అపురూపమైన అనుభవాన్ని తాత్కాలికమైన సంతోషం కోసం పణంగా పెట్టడం ఏ మాత్రం సమంజసం కాదు. ఆ ఆనందం శాశ్వతమై, వివాహబంధం రూపంలో ముందుకు సాగాలంటే ఊగిసలాడే మనసులకు పగ్గాలేయాలి. ఉద్రూతలూగించే కోరికలకు కళ్లెం వేయాలి. అప్పుడే ప్రేమ విలువ, వన్నె తరగకుండా ఆనందమయంగా సాగుతుంది.

• గోగుమళ్ల కవిత

విశేషం



# ప్రేమించాను కానీ...

ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు కూడా ప్రేమకథ ఉంది. 'కాలేజీ తర్వాత నేనూ ప్రేమలో పడ్డాను... కానీ అది పెళ్లి దాకా రాలేదు' అని ఆయన 82 ఏళ్ల వయసులో తన మనసులోని భావాలను పంచుకున్నారు. ఇటీవల పాపులర్ ఫేస్‌బుక్ పేజ్ 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో టాటా తన చిన్ననాటి జ్ఞాపకాలతో పాటు, కుటుంబ విషయాలు, ప్రేమ సంగతులను వెల్లడించారు. మూడు భాగాలుగా సాగే ఈ ఇంటర్వ్యూ మొదటి భాగం సరిగ్గా ప్రేమికుల దినోత్సవానికి ఒక రోజు ముందు విడుదలయ్యింది. దానిని రతన్ టాటా తన ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా పోస్ట్ చేశారు.

టాటాకు పదేళ్ల వయసులోనే తల్లిదండ్రులు నావల్, సూనీ టాటాలు విడిపోయారు. ఆ సమయంలో నానమ్మ నవాజ్‌బాయి టాటా రతన్ టాటాను తీసుకెళ్లి పెంచింది. "నాకు ఇంకా గుర్తుంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత నన్ను, నా సోదరుణ్ణి వేసవి సెలవులకు మా నానమ్మ లండన్ తీసుకెళ్లింది. ఆ సమయంలో (తల్లిదండ్రులు విడిపోయినప్పుడు) డిగ్నిటీగా ఎలా ఉండాలో నేర్పించింది" అని ఆయన గుర్తు చేసుకున్నారు. నిజానికి టాటా చిన్నతనంలోనే తండ్రి అభిప్రాయాలకు భిన్నంగా వ్యవహరించేవాడు. "నాకేమో వయొలిన్ నేర్చుకోవాలని ఉండేది. కాదు... పియానో నేర్చుకోమని నాన్న బలవంతం చేసేవారు. నాకు అమెరికాలో చదవాలని ఉండేది... కుదరదు లండన్‌లో చదవమనేవారు. ఆర్కిటెక్ట్ కావాలని నాకుంటే... ఇంజనీర్ అవ్వాలనేది ఆయన కోరిక" అని ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే చివరికి టాటా నానమ్మ మనవడైన రతన్ వైపు నిలబడటంతో ఆయన కల సాకారమైంది. ఆయన అమెరికాలోని కార్నెల్ యూనివర్శిటీలో తనకు ఇష్టమైన ఆర్కిటెక్చర్ కోర్సు చదివారు. అయితే టాటా తండ్రికి మాత్రం ఇది ఏమాత్రం నచ్చేది కాదు. డిగ్రీ చేతికి వచ్చిన తర్వాత టాటా లాస్ ఏంజిల్స్‌లో రెండేళ్లు పనిచేశారు. "నిజంగా అవి నా జీవితంలో మర్చిపోలేని రోజులు. అక్కడి వాతావరణం అద్భుతంగా ఉండేది. నా సొంత కారులో నాకిష్టమైన ఉద్యోగానికి వెళ్లేవాణ్ణి" అని గతాన్ని తలుచుకున్నారు టాటా.

**ఆ విధంగా ప్రేమకు ఫుల్‌స్టాప్!**

లాస్‌ఏంజిల్స్‌లో ఉన్నప్పుడే ఆయన ప్రేమలో కూడా పడ్డారు. "ప్రేమలో ఉండటమే కాదు... దాదాపుగా పెళ్లిదాకా వెళ్లాను" అంటారాయన. అయితే జీవితం మనం ఊహించినట్టు ఉండదు కదా. అప్పుడే టాటా నానమ్మ ఆరోగ్యం బాగోలేదని వర్తమానం అందడంతో ఆయన ఇండియాకు బయలుదేరి వెళ్లక తప్పలేదు. ఆ అమ్మాయిని పెళ్లి చేసుకుని వెళ్లాలనేది రతన్ టాటా ఆలోచన. "సరిగ్గా అదే సమయంలో (1962) ఇండో చైనా యుద్ధం మొదలయ్యింది. నాతో పాటు వేరే చోటుకు పంపేందుకు ఆమె తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. దాంతో మా ప్రేమబంధం అక్కడితోనే ఆగిపోయింది" అన్నారు టాటా.

ఈ ఇంటర్వ్యూను రతన్ టాటా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వెంటనే వైరల్ అయ్యింది. నెటిజన్ల షేరింగ్, కామెంట్లతో నిండిపోయింది. ఇంటర్వ్యూలోని మొదటి భాగం అత్యంత ఆసక్తికరంగా సాగడంతో ఆయన అభిమానులు మిగతా రెండు భాగాల కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.


నానమ్మతో...



ఇలా చేయండి!

# లవ్లీ గిఫ్ట్!



**బహుమతి... ఇచ్చే వారి మనసు ప్రతిబింబించేలా ఉండాలి. 'వాలెంటైన్స్ డే' నాడు బహుమతులను ఆచి తూచి ఎంచుకోవాలి.**

**అమ్మాయిల కోసం...**

**గూడీస్:** చటుక్కున అందుకుని ఆస్వాదించే చిట్టి బహుమతులు ఇవి. ఈ చిట్టాలో చాక్లెట్లు, సెంటెడ్ క్యాండిల్స్, టెడ్డీ బేర్స్, పండ్లు, సౌందర్య సాధనాలు ఉంటాయి.

**గిఫ్ట్ బాస్కెట్:** ఆమెకు ఇష్టమైన క్యాండీ, ఆమెకు నచ్చిన మూవీ ఉన్న పెన్ డ్రైవ్, ఆమెకు నప్పే స్కార్ఫ్, లేదా చున్నీ, పర్‌ఫ్యూమ్‌ను గిఫ్ట్ బాస్కెట్‌లో ఇవ్వవచ్చు..

**పువ్వులు:** ఎలాంటి బహుమతి ఇచ్చినా, దాంతో పాటు పువ్వులూ వేలంటైన్స్ డే నాడు ఉండి తీరాలి. అందుకోసం గులాబీలు, లిల్లీలు, డైసీలు ఎంచుకోవచ్చు.

**నగలు:** ఆమె అనుసరించే స్టయిల్‌కు తగిన నగలు బహూకరించవచ్చు. ఇందుకోసం ఆమె పేరులో మొదటి అక్షరం పొదిగిన ఉంగరం, బ్రేస్‌లెట్, ఆమె కళ్ల రంగును పోలిన రాళ్ల జూకాలు బహుమతిగా ఇవ్వొచ్చు. ఒకవేళ ఆమె దగ్గర అప్పటికే బోలెడన్ని నగలు ఉంటే, వాటిని దాచుకోవడానికి జ్యువెలరీ బాక్స్ ఇస్తే సరి.

**అబ్బాయిల కోసం...**

**గూడీస్:** చాక్లెట్స్, నెయిల్ కట్టర్, ట్రిమ్మర్, టై లాంటివి ఇవ్వవచ్చు.

**గిఫ్ట్ బాస్కెట్:** ఫన్ సాక్స్, స్కార్ఫ్, వాలెట్, ఎయిర్ పాడ్స్, గ్లోవ్స్ గిఫ్ట్ బాస్కెట్‌లో ఉంచి అందించవచ్చు.

**ఆర్నమెంట్స్:** ఉంగరం, బ్రేస్‌లెట్, బెల్ట్, కీ చైన్, ఇయర్ రింగ్... ఇలా అతడికి నప్పే, అతడి స్టయిల్‌కు సూటయ్యే బహుమతులు అందించవచ్చు.

Valentine's Day

సొగసు

# నువ్వు... నేను!

ప్రేమను తెలిపే మార్గాలు అనంతం.
అయితే, ఎంత చెప్పినా,
ఎంతసేపు చెప్పినా ఎంతో కొంత
మిగిలిపోయిన భావనే కలుగుతోందా?
అయితే ఈ ప్రేమికుల దినోత్సవం నాడు...
ఇలా మీ మనసు తెలిపే దుస్తుల్లో
ప్రేమ తత్వాన్ని చాటండి!




ప్రేమికులు 'నువ్వు, నేను... మనం' అనేలా కలిసిపోవాలి. హృదయం ఒకరైతే, మరొకరు దాని చప్పుడు కావాలి. 'వాలెంటైన్స్ డే' నాడు, ఆ అంతరార్థాలను తెలిపే దుస్తులనే . ధరించాలి!

నేను పుట్టిందే నీ ప్రేమ కోసం అన్నట్టుగా బతికేవాళ్లూ ఉంటారు. 'నీ ప్రేమను అందుకోవడం కోసమే నేను పుట్టాను' అంటూ మురిసిపోయేవాళ్లూ ఉంటారు. మీ జంట అలాంటిదే అయితే ఇదిగో ఈ డ్రెస్సింగ్ మీ కోసమే!

ప్రేమికుల మధ్య ప్రేమ పదిలంగా ఉండాలంటే ఆ ప్రేమను ఇద్దరూ సమంగా ఇచ్చిపుచ్చుకోవాలి. ఆ అర్థాన్ని తెలిపే దుస్తులు ఈ రోజు ఇలా ధరించవచ్చు!

నవజీవన వేదం



శ్రీకృష్ణుడి కథ ఆద్యంతం ప్రేమతత్త్వానికి ప్రతీక. ఎనిమిది మంది భార్యలు, పదహారు వేల మంది గోపికలు, అన్నిటికీ మించి రాధా ప్రణయం... మధుర భక్తికీ, మధుర ప్రేమకూ మారుపేరు కృష్ణ గాథలు. ఇందరివాడైన కృష్ణుడు ఎలాంటి ప్రేమికుడు... ఆయన ప్రేమ ఎలాంటిది? వటపత్ర శాయి నిజంగానే తామరాకు మీద నీటి బొట్టు లాంటి ఒక అసక్త ప్రేమికుడా?

# అంత మంది భార్యలున్నా...

చిత్రం: నిఖిలా శివశంకర్ సౌజన్యంతో

భగవద్గీతలో 'అసక్తః' అనే ఒక మాట ఉంది. కర్మేంద్రియాలతో పనిచేస్తున్నా, మనస్సు అందులో లీనం కాకుండా ఉండడాన్ని అసక్తంగా ఉండడం అంటారు. శ్రీకృష్ణపరమాత్మ జీవితం ఇందుకు మంచి ఉదాహరణ. భగవద్గీత మూడో అధ్యాయం ఏడో శ్లోకంలో అసక్తంగా ఉండడం గురించి శ్రీకృష్ణపరమాత్మ వివరించాడు.

*యస్త్వింంద్రియాణి మనసా నియమ్యారభతేర్జున*
*కర్మేంద్రియైః కర్మయోగ మసక్తః స విశిష్యతే*

భగవద్గీత అర్థం కావాలంటే ప్రామాణికమైన వ్యాఖ్యానం ఒక్కటే. అది - శంకరాచార్య రచించిన 'శంకరభాష్యం'. "అర్జునా! నిజమైన కర్మయోగం ఏమిటంటే 'యస్త్వింంద్రియాణి మనసా నియమ్యారభతే'... ముందు ఇంద్రియాలను నిగ్రహించుకోవాలి. అది మనస్సుతోనే సాధ్యం. ఎందుకంటే మనస్సును లాగేస్తుంటాయి ఇంద్రియాలు. మనస్సుకు, ఇంద్రియాలకు మధ్య జరిగే సంగ్రామమే జీవితం. ఇంద్రియాలు గుర్రాల లాంటివి. మనస్సు సారథి లాంటిది. గుర్రాల పగ్గాలు సారథి చేతుల్లో ఉండాలి. మనస్సులో వైరాగ్యం ఉండాలి. 'ఈ భోగాలేవీ శాశ్వతం కావు' అనే ఆలోచన ఉండాలి. ఫలితం మీద దృష్టి లేకుండా పని మీదే దృష్టి పెట్టడం- అది కూడా కర్మేంద్రియాలతో పనిచేయడం, మనస్సు అందులో లీనం కాకుండా అసక్తంగా ఉండడం ముఖ్యం. ఇందుకు శ్రీకృష్ణుడే ఉదాహరణ.

> ఫలితం మీద దృష్టి లేకుండా ఉండడం, పని మీదే దృష్టి పెట్టడం... అది కూడా కర్మేంద్రియాలతో పని చేయడం, మనస్సు అందులో లీనం కాకుండా అసక్తంగా ఉండడం ముఖ్యం. ఇందుకు శ్రీకృష్ణుడే ఉదాహరణ.

భారతయుద్ధం ముగిశాక శ్రీకృష్ణపరమాత్మ అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యులతో మాట్లాడుతున్నాడు. ఆ సమయంలో భర్త అభిమన్యుణ్ణి కోల్పోయిన ఉత్తర మృతశిశువును తీసుకుని పరుగు పరుగున వచ్చింది. మృతశిశువును పట్టుకుని ఏడుస్తూ ఉంటే వ్యాసుడు - "శిశువును తీసుకెళ్లి అస్ఖలిత బ్రహ్మచారి చేతుల్లో పెట్టు. నీ బిడ్డ బతుకుతాడు" అని చెప్పాడట. భీష్ముడు కఠిన బ్రహ్మచర్యం పాటించాడు. దాంతో ఉత్తర మృతశిశువును తీసుకుని భీష్మాచార్యుల దగ్గరకు వచ్చింది. "ఎలాగైనా నా బిడ్డను బతికించు" అని భీష్ముణ్ణి వేడుకుంది. అప్పుడు భీష్ముడు "నేను అస్ఖలిత బ్రహ్మచారిని కాదు. అదిగో వేణువు ఊదుతూ నిలుచుని ఉన్నాడే ఆయన అస్ఖలిత బ్రహ్మచారి. ఆయన చేతుల్లో పెట్టు, నీ బిడ్డ బతుకుతాడు. నా మాట విని ఆలస్యం చేయకుండా వెళ్లు" అని చెప్పాడు.

భీష్మునిపై గౌరవంతో ఉత్తర ఆ శిశువును తీసుకెళ్లి శ్రీకృష్ణుని పాదాల దగ్గర పెట్టింది. వెంటనే శ్రీకృష్ణుడు వేణువు పక్కన పెట్టి శిశువును చేతుల్లోకి తీసుకోగానే శిశువు బతికాడు. అది చూసి ఆశ్చర్యపోయింది ఉత్తర. 'శ్రీకృష్ణుడి గురించి రకరకాలుగా అంటారు - చాలా మంది భార్యలు అని! మరి ఇదెలా సాధ్యం?' అనుకుంది. ఉండబట్టలేక 'తాతగారూ! ఇదెలా సాధ్యం?' అని కృష్ణుణ్ణి అడిగింది. 'అది కూడా భీష్ముడినే అడుగు' అన్నాడు శ్రీకృష్ణపరమాత్మ. భీష్ముడిని ఉత్తర అడిగింది. 'ఆయన ఎంతమందితో కాపురం చేసినా మనస్సును నిగ్రహించుకున్నాడు. ఆయన మనస్సు ఎప్పుడూ కాపురాలు చేయలేదు. వాళ్లనుకున్నారు ఆయన భార్యలమని! కానీ ఆయన ఎప్పుడూ అనుకోలేదు వారు తన భార్యలని" అని అన్నాడు. ఇది 'అస్ఖలిత బ్రహ్మచర్యం' అంటే. శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో చెప్పిన 'అసక్తః' అనే మాటను పాటించాడు.

*****

### స్నేహితుడు ఎలా ఉండాలి?

స్నేహితుడి లక్షణాలు ఏమిటి? ఆ స్నేహితుడిని ఎలా కాపాడుకోవాలి? స్నేహం అంటే ఏమిటి? స్నేహితుడితో ఎలా ఉండొచ్చు? ఎలా ఉండకూడదు? అతను ఏ పనిచేస్తే సమర్థించవచ్చు? ఏ పనిచేస్తే సమర్థించకూడదు? భర్తృహరి సుభాషితాలను తెలుగులో అందించిన ఏనుగు లక్ష్మణకవి పద్యం ద్వారా తెలుసుకుందాం. ఈనాటి యువతరం తల్లితండ్రుల కన్నా ఎక్కువగా స్నేహితులను ప్రేమిస్తున్నారు. స్నేహం బాగుండాలంటే ఆరు లక్షణాలు చూసుకోవాలి.

*అఘము వలన మరల్చు హితార్థ కలితు*
*జేయు గోప్యంబు దాచు, బోషించు గుణము*
*విడువ డాపన్ను లేవడి వేళనిచ్చు*
*మిత్రుడీ లక్షణంబుల మెలగుచుండు*

స్నేహితుడు తప్పుపనిచేయకుండా ఆపాలి. తప్పుపని చేయబోతుంటే వారించాలి. గట్టిగా చెప్పాలి. స్నేహితుడికి మేలు చేకూర్చాలి. స్నేహితుడిలో కొన్ని లోపాలుంటే వాటిని ప్రచారం చేయకూడదు. స్నేహితుడిగా వాటిని దాచాలి. వాడిలో ఉన్న మంచి గుణాలు చెప్పాలి. ఆపదలో ఉన్న మిత్రుడిని ఎప్పుడూ వదిలిపెట్టకూడదు. ఈ లక్షణాలు స్నేహంలో ఉండాలి. అప్పుడే స్నేహం నిలబడుతుంది. మరి ఈరోజు స్నేహాలలో ఈ లక్షణాలన్నీ ఉంటున్నాయా? ఒక్కసారి ఆలోచించండి.



● డా. గరికిపాటి నరసింహారావు

జ్ఞానారవిందం

**'నేను' కన్నా భిన్నంగా ఏదీ లేనప్పుడు, అంతా 'నేనే' అయినప్పుడు జీవితంలోని ద్వంద్వాలు అన్నీ అంతరించిపోతాయి. చావు పుట్టుకల అర్థం, సృష్టి- స్థితి- లయాలకు ఉన్న పరమార్థం అవగతం అవుతుంది.**

# అది తెలిస్తే అంతా తెలిసినట్టే!

నేను ఎవరిని? ఈ ప్రపంచం ఏమిటి? ఈ ప్రపంచంలోని చావు పుట్టుకలు ఎక్కడి నుంచి వచ్చాయి? పుట్టుకకు ముందు నేను ఉన్నానా? మరణం తరువాత నేను ఉంటానా? ఉంటే ఎలా ఉంటాను? ఈ చావు పుట్టుకల వలయంలోకి నేను రావడం ఎందుకు జరిగింది? ఇన్ని బాధలు పడడం ఎందుకు? ఈ జగత్తులోకి నేను రావడానికి కారణం ఏమిటి? ఏది సాధించాలని వచ్చాను? ఏం చేస్తున్నాను? చేయాల్సిందే చేస్తున్నానా? లేక తప్పటడుగులు వేస్తున్నానా? ఈ రహస్యం తెలిసేదెలా?

ఈ ప్రశ్నలు ఈనాటివి కావు. అనాదిగా మానవుణ్ణి వేధిస్తున్నవే! వీటన్నిటికీ సమాధానాలు మన మహర్షులు ఏనాడో కనుగొన్నారు. "అన్నిటికీ మూలం 'నేను ఎవరిని?' అనే ప్రశ్న. దీనికి సమాధానం తెలుసుకుంటే మిగిలిన ప్రశ్నలకు సమాధానాలు వాటంతట అవే దొరుకుతాయి" అంటారు భగవాన్ శ్రీరమణ మహర్షి. అందుకే "నేనెవరిని అనేది ముందు తెలుసుకో!" అని చెప్పారు ఆ మహానుభావుడు. అయితే ఈ ప్రశ్నలన్నిటికీ 'అహం బ్రహ్మాస్మి' అని ఒకే ఒక వాక్యంలో 'బృహదారణ్యకోపనిషత్తు' సమాధానం చెప్పింది. 'అహం' అంటే 'నేను'. 'బ్రహ్మ' అంటే సర్వానికీ మూలం అయిన పరతత్త్వం. 'అస్మి' అంటే 'అయి ఉన్నాను' అని అర్థం. మనలో రెండు 'నేను'లు ఉన్నాయి. ఒకటి అజ్ఞానంలో ఉన్న 'నేను'. ఈ 'నేను'కు అసలైన 'నేను' ఎవరో తెలీదు. మరొకటి అన్ని 'నేను'లూ నేనైన 'నేను'! వీటిలో మొదటిది రెండవ దాన్ని తెలుసుకొని, దానిలో ఏకమైనప్పుడు- మొదటిది తన ఉనికిని కోల్పోతుంది. అసలైన 'నేను' మిగులుతుంది. అదే 'బ్రహ్మ'. 'ఓం తద్బ్రహ్మ' అంటుంది మంత్రపుష్పం.

ఇప్పుడు మనకు అనుభవంలో ఉన్న 'నేను' ఈ దేహానికే పరిమితమై, తన ఉనికిని అంతటితోనే సరిపెట్టుకుంటోంది. 'నేను వేరు- మిగిలినవారందరూ, ఈ ప్రపంచమంతా నాకన్నా భిన్నమైనది' అనుకుంటోంది. ఈ 'నేను' ఎక్కడ ఉందో అక్కడ 'నాది' అనేది కాచుకొనే ఉంటుంది. ఈ 'నేను - నాది' అనేవే అహంకార - మమకారాలు. ఇవి ఎక్కడ ఉన్నాయో అక్కడ సుఖ దుఃఖాలు, వెలుగు చీకట్లూ, ఈర్ష్య అసూయలు, పగ ప్రతీకారాలు, అభిమాన దురభిమానాలు, జయాపజయాలు... ఇలా ద్వంద్వాలన్నీ ఉంటాయి. వీటన్నిటినీ జయించేందుకే ఆధ్యాత్మిక సాధన - అంటే ఈ 'నేను'ను ఆ 'నేను'తో కలిపే సాధన అవసరం అవుతుంది.

అసలు ఆధ్యాత్మికం అంటే ఏమిటి? దాన్ని గురించి శ్రీఅరవిందులు ఇలా చెప్పారు: "ఆధ్యాత్మికం అంటే మేధాశక్తి కాదు. ఉన్నతమైన ఆదర్శం కాదు. నైతికమైన ప్రవర్తన కాదు. నియమ నిష్ఠలు కాదు. మతపరమైన విశ్వాసాలు కాదు. ఉత్సాహంతో కూడిన భావతీవ్రత కాదు. అత్యుత్తమమైన ఈ లక్షణాల రాశి కూడా కాదు! మన అంతరంగంలో స్థిరమైన సత్యం ఒకటి ఉంది. మన మనస్సుకూ, జీవశక్తికీ, దేహానికీ కూడా అది అతీతమైనది. అది మనలోనే కాదు, సకల సృష్టిలోనూ ఉంది. దానికి ఆధారంగా కూడా ఉంది. ఆ అతీత సత్యంతో మనం ఏకం కావాలి. సన్నిహితం కావాలి. సంయోగం కావాలి. మనలో ఉన్న ఆకాంక్షా జ్వాల అందుకోసమే! అదే ఆధ్యాత్మికం అంటే! ఈ 'నేను' ఆ 'నేను'ను చేరుకోవడానికి చేసే ప్రయాణమే యోగసాధన అంటే.! ఇంతవరకూ మానవుడు చేస్తున్న ఆలోచనలు అప్పుడు ఆ 'నేను'ను కలుసుకోవడంతో ఆగిపోతాయి. 'అహం బ్రహ్మాస్మి - నేనే బ్రహ్మను' అని తెలుసుకోవడమే ఈ జీవితానికి సార్థకత! అదే మోక్షం!!" కానీ శ్రీ అరవిందుల యోగం అంతటితో సరిపెట్టుకోదు. వాస్తవానికి వారి యోగసాధన అక్కడి నుంచే ప్రారంభమవుతుంది. "దైవాన్ని తెలుసుకోవాలి. దైవంతో ఏకం కావాలి. దైవాన్ని అభివ్యక్తం చేయాలి" అంటారు శ్రీఅరవిందులు.

మనం ఆ స్థితిని సాధించినప్పుడు... మనం సాధించినది మనతోనే ఆగిపోదు. 'నేను' అంతటా, అన్నిటా అభివ్యక్తం అవుతుంది. అనుభూతం అవుతుంది. ప్రకటితం అవుతుంది. తన వెలుగును ప్రసరిస్తుంది. అంతా తానే అయినప్పుడు ఇక తనకు వెలితి ఏముంటుంది? తనకు లేనిది కానీ, కావలసింది కానీ ఏదీ ఉండదు. అంతా నిండుగా ఉంటుంది. తన కన్నా భిన్నంగా ఏదీ లేనప్పుడు, అంతా తానే అయినప్పుడు ఈ అవినీతి, దోపిడి, నేను- నాది, గెలుపు - ఓటమి, తన - పర, అధికార లాలస, స్వార్థం, అహంకారం, ఈర్ష్య - ద్వేషం, పగ - ప్రతీకారం, ఆశ - నిరాశ వంటి ద్వంద్వాలు, మత ఛాందసాలు, ప్రాంతీయ దురభిమానాలు, భాషా వైషమ్యాలు, ఉగ్రవాదాలు, పనికిమాలిన ఇజాలు... అన్నీ అంతరించిపోతాయి. చావు పుట్టుకల అర్థం - సృష్టి - స్థితి, లయాలకు ఉన్న పరమార్థం అవగతం అవుతుంది. మనలో ఈ అవగాహనను పెంపొందించుకోవడానికి ఇకనైనా ప్రయత్నించమని చెబుతోంది బృహదారణ్యకోపనిషత్తు.

> ఆధ్యాత్మికం అంటే మేధాశక్తి కాదు. ఉన్నతమైన ఆదర్శం కాదు. నైతికమైన ప్రవర్తన కాదు. నియమ నిష్ఠలు కాదు. మతపరమైన విశ్వాసాలు కాదు. ఉత్సాహంతో కూడిన భావతీవ్రత కాదు. అత్యుత్తమమైన ఈ లక్షణాల రాశి కూడా కాదు! మన అంతరంగంలో స్థిరమైన సత్యం ఒకటి ఉంది. మన మనస్సుకూ, జీవశక్తికీ, దేహానికీ కూడా అది అతీతమైనది. అది మనలోనే కాదు, సకల సృష్టిలోనూ ఉంది. ఆ అతీత సత్యంతో మనం ఏకం కావాలి. సన్నిహితం కావాలి. సంయోగం కావాలి. మనలో ఉన్న ఆకాంక్షా జ్వాల అందుకోసమే! అదే ఆధ్యాత్మికం అంటే!



● కె. సంపూర్ణ

దైవమార్గం

# కృప కురిసేది వారి మీదే!

గలిలయలో పట్టణంలో సీమోను అనే పరిసయుడు యేసు ప్రభువును తన ఇంటికి భోజనానికి రమ్మని అహ్వానించాడు. ఏసు ప్రభువు రాక గురించి తెలిసిన ఎందరో సామాన్యులు అక్కడకు చేరుకున్నారు. వారిలో 'పాపాత్మురాలు'గా ముద్రపడిన ఒక మహిళ కూడా ఉంది. ఆమె ఏసు ప్రభువు ముందు కూలబడి, తన కన్నీటితో ఆయన పాదాలను తడిపింది. ఆయన కాళ్ళను తన కేశాలతో తుడిచింది. ఆయన పాదాలను ముద్దుపెట్టుకుంది. సుగంధ భరితమైన నూనెతో ఆ పాదాలకు అభిషేకం చేసింది.



యేసు ప్రభువును ఆహ్వానించిన సీమోనుకు చిరాకు కలిగింది. 'ఆమె పాపాత్మురాలు. ఈయనే కనుక నిజమైన ప్రవక్త అయితే, తనను స్పృశించినది ఎవరో, ఆమె ఎటువంటి మహిళో ఆయనకు తెలిసి ఉండాలి కదా!' అని తనలో తాను అనుకున్నాడు.

ఇది గమనించిన యేసు ప్రభువు" సీమోనూ, నేను నీకొక విషయం చెప్పాలనుకుంటున్నాను" అన్నాడు.

"బోధకుడా! చెప్పండి" అన్నాడు సీమోను.

"ఒక ధనవంతుడి దగ్గర ఇద్దరు అప్పు తీసుకున్నారు. ఒకరు తీసుకున్నది అయిదు వందల దీనారాలు. రెండో వ్యక్తి తీసుకున్నది యాభై దీనారాలు. వారిద్దరిలో ఎవరూ అప్పు తీర్చలేకపోయారు. ఇద్దరి అప్పులనూ ఆ ధనవంతుడు మాఫీ చేశాడు. ఆ రుణదాతను వారిద్దరిలో ఎవరు ఎక్కువ ఇష్టపడతారు?" అని ప్రశ్నించాడు.

"బహుశా అయిదు వందల దీనారాల ను మాఫీ పొందిన వ్యక్తేనని అనుకుంటున్నా!" అని చెప్పాడు సీమోను.

"నీ తీర్పు సరైనదే! నువ్వు నన్ను నీ ఇంటికి ఆహ్వానించావు. కాళ్ళు కడుక్కోవడానికి నీరు ఇవ్వడం, స్వాగతపూర్వకంగా ముద్దు పెట్టుకోవడం, తలకు నూనె రాయడం సాంప్రదాయం. అవేవీ నువ్వు చెయ్యలేదు. కానీ ఆమె కన్నీళ్ళతో నా పాదాలను తడిపింది. తన కేశాలతో వాటిని తుడిచింది. ముద్దు పెట్టుకుంది. నా పాదాలను సుగంధ తైలంతో అభిషేకించింది. నిజమే! ఆమె చాలా పాపాలు చేసింది. కానీ అందుకు ఆమె పశ్చాత్తాపం చెందుతోంది. కాబట్టి అవన్నీ క్షమాపణకు నోచుకున్నాయి. ఎక్కువ పాపాల నుంచి క్షమకు నోచుకున్నందుకు ఆమె ఎక్కువ ప్రేమను చూపిస్తోంది. తక్కువ పాపాల నుంచి క్షమ పొందినవారి ప్రేమ తక్కువగా ఉంటుంది. అది సహజమే కదా! అన్నాడు ఏసు ప్రభువు.

తరువాత ఆ మహిళను చూసి "నీ పాపాలు క్షమకు నోచుకున్నాయి. నీ విశ్వాసమే నిన్ను కాపాడింది. వెళ్ళు! వెళ్ళి ప్రశాంతంగా జీవించు!" అని ఆశీర్వదించాడు.

మనుషుల యోగ్యతల గురించి దైవం కన్నా తెలిసినవారు మరెవరూ ఉండరు. ఎవరి విశ్వాసం నిష్కల్మషమైనదో ఆయనకు తెలుసు. తన కృపను అటువంటి విశ్వాసులపైనే ఆయన వర్షిస్తాడు.

### డైలీ సుడోకు -279

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 4 | 2 | 6 | | 9 | | | 5 |
| 3 | 1 | 6 | 8 | | 5 | 7 | 9 | |
| | | 9 | | | | | 4 | |
| | | 5 | 9 | | 6 | | | |
| | 3 | 7 | 4 | | 1 | 5 | 2 | |
| | | | 3 | | 7 | 9 | | |
| | 9 | | | | | 2 | | |
| | 2 | 3 | 1 | | 4 | 8 | 5 | 7 |
| 5 | | | 2 | | 8 | 4 | 3 | |

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

**సుడోకు - 278 సమాధానం**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 3 | 4 | 7 | 2 | 5 | 9 | 8 | 1 | 6 |
| 8 | 1 | 2 | 4 | 3 | 6 | 5 | 7 | 9 |
| 5 | 6 | 9 | 7 | 8 | 1 | 3 | 2 | 4 |
| 4 | 7 | 1 | 8 | 9 | 2 | 6 | 5 | 3 |
| 9 | 5 | 3 | 6 | 1 | 4 | 2 | 8 | 7 |
| 2 | 8 | 6 | 5 | 7 | 3 | 9 | 4 | 1 |
| 1 | 3 | 8 | 9 | 2 | 7 | 4 | 6 | 5 |
| 6 | 9 | 5 | 1 | 4 | 8 | 7 | 3 | 2 |
| 7 | 2 | 4 | 3 | 6 | 5 | 1 | 9 | 8 |

దర్మపథం

# కర్తవ్యమే ప్రధానం



తత్త్వం అంటే అంత తేలిగ్గా తెలియనిది. తర్కం అంటే అంత తేలిగ్గా తెగనిది. వాదోపవాదాలు చేసేవారు పొద్దస్తమానం ఏదో ఒక తర్కాన్ని ప్రదర్శించి కాలం వెళ్ళబుచ్చుతుంటారు. తమను అందరూ పండితులుగా గుర్తించాలని ఆరాటపడతారు. వాదన మొదలుపెట్టారంటే చాలు- 'ఫలానా గ్రంథం, ఫలానా అధ్యాయం, ఫలానా పేజీ, ఫలానా శ్లోకం' అంటూ ఎక్కాల పుస్తకంలా ఏకరవు పెట్టేస్తారు. సిద్ధాంతానికీ, ఆచరణకీ ఉన్న కొద్దిపాటి సర్దుబాటులను కూడా గ్రహించలేరు, సహించలేరు. ఉత్త పిడివాదంతో ఊకదంపుడు కొడుతూ ఉంటారు.

అలాంటివారిలో మాలుంక్యపుత్రుడు ఒకడు. ఒకసారి బుద్ధుని దగ్గరకు అతను వచ్చి, కుతర్కం మొదలుపెట్టాడు.

"మాలుంక్యా! తర్కం, వితర్కం కన్నా కర్తవ్యం, కార్యాచరణ ప్రధానం. తర్కం వల్ల ఉపయోగం ఉండదు" అన్నాడు బుద్ధుడు.

అయినా మాలుంక్యుడు మొండిపట్టు వదలలేదు. 'అదెట్లా? ఇదెట్లా?' అంటూ వితర్కం మొదలుపెట్టాడు.

"మాలుంక్యపుత్రా! విను. ఒక వ్యక్తికి విషం పూసిన బాణం బాగా దిగింది. అదుగో! అతణ్ణి ఒక వైద్యుడి దగ్గరకు తీసుకువచ్చారు. బాణం దిగిన వ్యక్తి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. అతనికి వైద్యం వెంటనే అవసరం. అలాంటి సమయంలో వైద్యుడు ఆ రోగితో "నీ మీద బాణం వేసింది ఎవరు? బ్రాహ్మణుడా? శూద్రుడా? వైద్యుడా? అతను కుడి వైపు నుంచి వేశాడా? ఎడమ వైపు నుంచి గురి చూశాడా? వెనుక నుంచా? ముందు నుంచా? ఎటునుంచి వేశాడు? అసలు ఆ బాణం వెదురుతో చేసినదా? రాగితో చేసినదా? ఇనుముతో చేసినదా? టేకుతో చేసినదా? దాని నారి గుర్రపు నరమా? ఎద్దు నరమా? గాడిద నరమా? ఆ బాణానికి ఉన్న ఈకలు ఏ పక్షివి? నెమలివా? గద్దవా? కోడివా? అసలు ఆ బాణం వేసిన వాడి పేరేమిటి? ఊరేమిటి? ఇంటి పేరేమిటి? నల్లగా ఉన్నాడా? తెల్లగా ఉన్నాడా? చామన ఛాయగా ఉన్నాడా? పొట్టివాడా? పొడుగరా? ఒక మాదిరి కుదమట్టం వాడా?" అంటూ ఇలా పిచ్చి పిచ్చి ప్రశ్నలు అడగడం అవసరమా? లేదా వైద్యం చేయడం అవసరమా?" అని ప్రశ్నించాడు బుద్ధుడు.

మాలుంక్యపుత్రుడు మారు మాట్లాడలేదు. 'తర్కం, వితర్కం, కుతర్కం కన్నా కర్తవ్యమే ప్రధానం!' అనే బుద్ధుని సందేశం అతనికి అర్థమయింది. ఆ తరువాత అతను ఇంకెప్పుడూ వితర్కాలకు దిగలేదు. ప్రశ్నల పరంపరలు కురిపించలేదు.

● బొర్రా గోవర్ధన్

సందేశం

# దానమే స్వర్గానికి దారి

ధనవంతుడైన వాడు దానధర్మాలు చేయాలి. పిసినారితనానికి దూరంగా ఉండాలి. "దానం అనేది స్వర్గంలోని ఒక వృక్షం. దాని శాఖలు ప్రపంచంలో అటూ ఇటూ విస్తరించి ఉన్నాయి. ధార్మికుడైన దాత ఏదో ఒక కొమ్మను పట్టుకుంటాడు. అది అతణ్ణి స్వర్గం వరకూ చేరుస్తుంది. పిసినారితనం నరకంలోని ఒక చెట్టు. దాని శాఖలు కూడా ఇహలోకంలో అన్ని వైపులా విస్తరించి ఉంటాయి. దానిలో ఒక దాన్ని పిసినారి పట్టుకుంటాడు. ఆ కొమ్మ అతణ్ణి నరకానికి చేరుస్తుంది" అని దైవ ప్రవక్త మహమ్మద్ పేర్కొన్నారు. "అల్లాహ్‌కు అయిష్టమైన గుణాలు రెండు. అవి పిసినారితనం, దుర్నీతి" అని దైవ ప్రవక్త ఒక సందర్భంలో చెప్పారు. దాతృత్వ స్వభావం ఉన్నవాడు దైవ సామీప్యం పొందుతాడు. ప్రజలకు దగ్గర అవుతాడు. స్వర్గానికి దగ్గరలో, నరకానికి దూరంగా ఉంటాడు. పిసినారి స్వర్గానికీ, ప్రజలకూ దూరమై, నరకానికి చేరువ అవుతాడు. "దేవుడికి దాసుడిగా ఉండే పిసినారి కన్నా అజ్ఞాని అయినప్పటికీ దాత ఆ దైవానికి ప్రియమైన వాడు" అని ఆయన తెలిపారు.

గొప్ప దాతగా పేరు పొందిన హజ్రత్ అలీ ఒక రోజు విలపిస్తున్నారు. అది చూసిన ప్రజలు కారణం అడిగారు. "వారం రోజుల నుంచీ నా ఇంటికి ఒక్క అతిథి కూడా రాలేదు" అని ఆయన సమాధానం ఇచ్చారు.

పిసినారిగా ఉండే మనిషికి దైవ ధ్యాస అంతగా ఉండదు. అతను అందరికీ దూరంగా ఉంటాడు. అతని దగ్గరకు ఎవరూ రారు. అతని ధనం వల్ల ఎవరికీ ప్రయోజనం చేకూరదు. అందుకని అతణ్ణి ఎవరూ ఇష్టపడరు. ఫలితంగా అతని మనసు అసంతృప్తికి లోనై ఉంటుంది. శాంతి చేకూరే బదులు మనో వ్యథ ఎక్కువ అవుతుంది. ఆ వ్యథ నరకయాతన కన్నా తక్కువ కాదు.



దాన ధర్మాల పట్ల చిత్తశుద్ధి ఉన్నవాడు తన దగ్గర ఉన్న ధనాన్ని దైవ ప్రసాదితంగా భావిస్తాడు. అతని మనసులో ఎప్పుడూ దేవుడే మెదులుతూ ఉంటాడు. ప్రజలకు అతను విరివిగా సాయపడుతూ ఉంటాడు. ప్రజలు నిర్భయంగా, నిర్మొహమాటంగా అతని వద్దకు వస్తారు. అరమరికలు లేకుండా మాట్లాడుతారు. అందరితో అతనికి సత్సంబంధాలు పెరుగుతాయి. అలాంటి వ్యక్తి జీవితం భువిలోనే దివిగా మారుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది.

● మహమ్మద్ వహీదుద్దీన్

సమాచారం

# 'అందరికీ యోగా' కోసం...




యోగాను మతరహితమైన సాధనంగా, శాస్త్రీయమైన ఉపకరణంగా వినియోగిస్తూ మానవ శ్రేయస్సుకు దోహదం చేయడం లక్ష్యంగా పనిచేస్తోంది భారతీయ యోగా సంఘం (ఐవైఎ). దాని రెండో పాలక మండలి సమావేశాన్ని తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులోని ఈశా యోగకేంద్రంలో ఇటీవల నిర్వహించారు. నిర్దేశిత లక్ష్య సాధన దిశగా పని చేస్తున్న వివిధ సంఘాల అధిపతులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు జరిగాయి. ఆ సాధనాల శాస్త్రీయతను పరిరక్షిస్తూ, ఎక్కువమందికి యోగాను దగ్గర చేయడానికి వీలైన మౌలిక సదుపాయాల ఏర్పాటు, వివిధ సంస్థల భాగస్వామ్యం, క్రీడగా యోగాను ప్రోత్సహించడం, ఈ దిశగా ప్రభుత్వం నుంచి సహకారం పొందడం తదితర విషయాలు ఈ చర్చల్లో చోటు చేసుకున్నాయి. ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్, ఐవైఎ ఛైర్మన్ బాబా రామ్‌దేవ్ తదితర ప్రముఖులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.


ROYAL
14
Happy Valentine's Day


ADITYA MUSIC
These Smiles Are Dangerous Than CORONA
నేడే విడుదల
LIFE
అనుభవించు రాజా
Writer & Director: Suresh Thirumur Producer: Raja Reddy Kandala
Cinematography: Rajini Music: Ram Editor: Suneel Maharana


కె.ఎస్. రామారావు సమర్పించు
క్రియేటివ్ కమర్షియల్స్
Happy Valentine's Day
ADITYA MUSIC
నేడే విడుదల
VIJAY DEVERAKONDA
వరల్డ్ ఫేమస్ లవర్
#WORLDFAMOUSLOVER
కె.ఏ. వల్లభ కె. క్రాంతి మాధవ్
గోపీ సుందర్ జయకృష్ణ గుమ్మడి సాహి సురేష్ కోటగిరి వెంకటేశ్వర రావు
మోహన్ సునీల్ సుబ్బారావు వంశీ శేఖర్


COMING BLOODY SOON
SRI SAI BALAJI FILMS
VS ASSOCIATES
"VELLIPOMAKE" Song by Lipsika Releasing Today 8.15 AM
A FILM BY
SHAILESH TIWARI
బాలమిత్ర
AN EMOTIONAL THRILLER
PRODUCER'S BODDULA LAXMAN SHAILESH TIWARI
MUSIC JAYAVARDHAN.ANKEY DOP RAJINI EDITOR RAVI TEJA GANDRA
CHOREOGRAPHER VIGNESH SHUKLA THRILLS VENKAT ART BHEEMESH DESIGNS B.BHASKER
Trade Enquiry : 88851 22175
Smoking is injurious to health


SINGLE KINGULAM
people MEDIA FACTORY
HAPPY VALENTINE'S DAY
2M+ VIEWS & COUNTING
SUNDEEP KISHAN & FRIENDS IN
A1 ఎక్స్‌ప్రెస్
DIRECTOR
DENNIS JEEVAN KANUKOLANU
A HIPHOP TAMIZHA MUSICAL
PRODUCERS
T.G.VISHWA PRASAD ABHISHEK AGARWAL
SUNDEEP KISHAN DAYA PANNEM
CO-PRODUCER VIVEK KUCHIBHOTLA
SIVA CHERRY, SEETARAM, MAYANK SINGHANIYA, DIVYA VIJAY



# నాకు మెంటల్

**జైల్లో చిత్రహింసలతో పిచ్చెక్కింది..**

**సుప్రీంకు తెలిపిన నిర్భయ దోషి వినయ్**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: నిర్భయ హత్యాచారంలో ఉరిశిక్ష పడిన నలుగురు దోషులు రోజుకో ఎత్తుగడ వేస్తున్నారు. శిక్ష అమలుకాకుండా సాగదీసేందుకు రాజ్యాంగపరంగా, చట్టపరంగా అన్ని అవకాశాలనూ వాడుకుంటున్నారు. తిహార్ జైల్లో తనను చిత్రహింసలు పెట్టారనీ, దాని కారణంగా తాను మానసిక వ్యాధితో బాధపడుతున్నానని దోషులలో ఒకడైన వినయ్ శర్మ సుప్రీంకోర్టుకు గురువారం తెలిపాడు. క్షమాభిక్ష కోసం తాను రాష్ట్రపతికి పెట్టుకున్న పిటిషన్‌ను తిరస్కరించడాన్ని శర్మ సుప్రీంకోర్టులో సవాలుచేశాడు. తన మానసిక వ్యాధిని రాష్ట్రపతి పరిగణనలోకి తీసుకోలేదని, ఆదరాబాదరాగా ఈ దరఖాస్తును దురుద్దేశంతో తిరస్కరించారని అతను పేర్కొన్నాడు. అయితే కేంద్ర ప్రభుత్వం దీన్ని తోసిపుచ్చింది. వినయ్ శర్మ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంతోనే ఉన్నాడని కోర్టుకు తెలిపింది. దీనిపై శుక్రవారం తీర్పు ఇవ్వనున్నట్లు త్రిసభ్య ధర్మాసనం ప్రకటించింది. కాగా, మరో దోషి పవన్ గుప్తా తరపున వాదించేందుకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అంజనా ప్రకాశ్‌ను నియమిస్తూ త్రిసభ్య ధర్మాసనం ఆదేశాలిచ్చింది. నలుగురు దోషుల ఉరితీతకు తాజాగా డెత్ వారెంట్లు జారీ చేయాలని కోరుతూ నిర్భయ తల్లి, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన వ్యాజ్యాలపై ఢిల్లీలోని ట్రయల్ కోర్టులో విచారణ సాగుతోంది.

## సత్య నాదెళ్లతో భేటీకి గ్రీన్‌సిగ్నలివ్వని మోదీ!

వాషింగ్టన్, ఫిబ్రవరి 13: మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఈ నెలాఖరులో భారత్ వస్తున్నారు. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం.. ఆయన ఈ నెల 24-26 మధ్య ఢిల్లీ, ముంబై, బెంగళూరుల్లో పర్యటిస్తారు. కొందరు పారిశ్రామికవేత్తలతో భేటీ అవుతారు. ప్రధాని మోదీని కలిసేందుకూ నాదెళ్ల అపాయింట్‌మెంట్ కోరారు. కానీ, ఇంతవరకూ పీఎంవో దీనిపై స్పందించలేదని తెలుస్తోంది. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై ఇటీవల ప్రతికూల వ్యాఖ్యలు చేసిన సత్య నాదెళ్ల.. బీజేపీ ఆగ్రహానికి గురయ్యారు. ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ దానిపై వివరణ ఇచ్చింది. సత్య కూడా తన వ్యాఖ్యలను సవరించుకున్నారు.

## 2 వేల కోట్ల దారిమళ్లింపు!

- తెలుగు రాష్ట్రాల్లో సోదాల్లో వెల్లడి
- ఢిల్లీ, పుణే సహా 40చోట్లకు పైగా దాడులు: ఆదాయపన్ను శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విజయవాడ, కడప, విశాఖపట్నం నగరాలు, ఢిల్లీ, పుణే సహా 40కి పైగా వేర్వేరు ప్రాంతాల్లో గత వారం జరిపిన సోదాల్లో అనేక అనుమానాస్పద లావాదేవీలు బయటపడ్డాయని ఆదాయపన్ను విభాగం వెల్లడించింది. రూ.2 వేల కోట్లకు పైగా దారిమళ్లినట్లు అంచనా వేస్తున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న మూడు ప్రముఖ మౌలిక సదుపాయాల కంపెనీలపై దాడులు చేసినట్లు ఐటీ కమిషనర్, సీబీడీటీ అధికార ప్రతినిధి సురభి అహ్లువాలియా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ కంపెనీల సన్నిహితులతో పాటు ఒక ప్రముఖ వ్యక్తి మాజీ వ్యక్తిగత కార్యదర్శి ఇంట్లోనూ సోదా చేసినట్లు తెలిపారు. బోగస్ సబ్ కాంట్రాక్టర్లు, అధిక ఇన్వాయిసింగ్, బోగస్ బిల్లింగ్ వంటి అక్రమ నగదు వ్యవహారాలతో పాటు కీలకమైన డాక్యుమెంట్లు, ఈమెయిల్స్, వాట్సాప్ మెసేజ్‌లు, పలు విదేశీ లావాదేవీలు బయటపడ్డాయని పేర్కొన్నారు. 'రూ.2 వేల కోట్లకు పైగా దారి మళ్లించారని ప్రాథమిక విచారణలో తేలింది. పద్దుల రికార్డులు, పన్ను ఆడిట్లను తప్పించుకోవడానికి రూ.2 కోట్ల కంటే తక్కువ టర్నోవర్ కలిగిన చిన్న చిన్న సంస్థలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా డబ్బు మళ్లించారు. సబ్‌కాంట్రాక్టర్ల ఐటీ రిటర్న్లు అన్నీ ప్రధాన కార్పొరేట్ కార్యాలయం ఐపీ అడ్రస్‌తోనే ఉన్నాయి. వివిధ కంపెనీలకు చెందిన రూ.కోట్ల విలువైన ఎఫ్‌డీఐ రశీదులు, లెక్క చూపని రూ.85 లక్షల నగదు, రూ.71 లక్షల విలువైన నగలు స్వాధీనం చేసుకున్నాం' అని తెలిపారు. 25కిపైగా బ్యాంకు లాకర్లు సీజ్ చేసినట్లు చెప్పారు.



# ట్రంప్‌కు మురికివాడ కనిపించొద్దని..

**అడ్డుగా గోడ నిర్మిస్తున్న గుజరాత్ ప్రభుత్వం**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్షుడు పర్యటనకు వస్తున్నారంటే.. భద్రతపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు ఇక్కడి అభివృద్ధిని ఆయనకు చూపించే ప్రయత్నం చేయడం సహజం. అయితే గుజరాత్ ప్రభుత్వం మాత్రం తమ రాష్ట్రంలోని వెనకబాటును దాచుకునే ప్రయత్నం చేస్తోంది. త్వరలో భారత్ వస్తున్న ట్రంప్.. గుజరాత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి మురికివాడలు ఆయన కంట పడకుండా చేసేందుకు వాటికి అడ్డుగా గోడను నిర్మిస్తోంది. ప్రధాని మోదీతో కలిసి ట్రంప్.. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సర్దార్ పటేల్ స్టేడియం దాకా రోడ్‌షో నిర్వహించనుండటంతో ఎయిర్‌పోర్టు నుంచి ఇందిరా బ్రిడ్జి వరకు రోడ్డు పక్కనుంచి అర కిలోమీటరు దూరం, 6 నుంచి 7 అడుగుల ఎత్తున గోడను నిర్మిస్తున్నారు. అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (ఏఎంసీ) ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ దేవ్ శరణ్ పేరుతో దశాబ్దాలుగా మురికివాడ ఉంది. దాదాపు 2500 జనాభా ఇక్కడ నివాసిస్తున్నారు. అయితే నగర సుందరీకరణలో భాగంగానే ఈ గోడను నిర్మిస్తున్నట్లు ఏఎంసీ అధికారులు చెబుతున్నారు. ఏఎంసీ చేపట్టిన ఈ చర్యను ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. అభివృద్ధి చేయడానికి బదులు.. వెనకబాటును కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఏఐసీసీ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా అన్నారు. గుజరాత్ మోడల్ అభివృద్ధి ఇదేనా? అని ప్రశ్నించారు.

# నేర చరితులకు టికెట్లెందుకు?

(మొదటిపేజీ తరువాయి)

వారి నేరచరిత్రను (ఉంటే..) వారే వెల్లడించాలని 2018 సెప్టెంబరులో ఐదుగురు సభ్యుల సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం ఆదేశించిన సంగతి తెలిసిందే. అభ్యర్థులు తమ నేరాల చిట్టాను రాజకీయ పార్టీలకు తెలియపర్చాలని, పార్టీలు ఆ వివరాలను వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేయాలని, ఈసీ ఫారాల్లోనూ వాటిని నింపాలని ధర్మాసనం అప్పుడే సూచించింది. అయితే ఆ తీర్పు అమలు సరిగా జరగడం లేదని, పార్టీలేవీ పట్టించుకోలేదని, ఈసీ కూడా 1968 నాటి ఎన్నికల చిహ్నాల ఉత్తర్వులను, ప్రవర్తన నియమావళిని సవరించలేదని అశ్వనీకుమార్ ఉపాధ్యాయ అనే బీజేపీ నేత ఆరోపించారు. పార్టీలతో పాటు ఈసీపైనా కోర్టు ధిక్కార నేరం కింద చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న తర్వాత జనవరి 31న కోర్టు తన తీర్పును వాయిదా వేసి గురువారం వెలువరించింది.

### 24 గంటల్లోగా వెబ్‌సైట్లో ఉండాలి..!

"అభ్యర్థులను ఎంపిక చేసిన 24 గంటల్లోగా లేదా నామినేషన్ వేసిన రెండు వారాల్లోగా.. (ఈ రెండింటిలో ఏది ముందైతే అది) వివరాలు వెబ్‌సైట్లో ఉండాలి. హోం పేజీలోనే ఉంచాలి. బుక్‌మన్ ఓల్డ్ స్టైల్ అనే ఫాంట్‌లో పెట్టాలి. ఫాంట్ సైజు 15, లైన్ స్పేసింగ్ 1.5గా ఉండాలి" అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. "పార్టీల సోషల్ మీడియా అకౌంట్లలోనూ పెట్టాలి. అంతేకాదు సమాచార, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియపరచాలి" అని పేర్కొంది. ఎవరికీ తెలియని, ఊరూ పేరూ లేని పత్రికలు, ఎక్కడా కనిపించని చానెళ్లలో పార్టీలు ఈ వివరాలు ఇలా పెట్టి, అలా తీసేస్తున్నాయన్న పిటిషనర్ వాదనను కోర్టు తీవ్రంగా పరిగణించింది. "ప్రతి అభ్యర్థీ పేరొందిన చానెల్‌లో సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల మధ్యలో అంటే ప్రైమ్ టైమ్‌లో మూడుసార్లు తన నేర చరిత్ర గురించి ప్రకటనలు ఇవ్వాలి. భారీ సర్క్యులేషన్ ఉన్న దినపత్రికల్లో తాను నామినేషన్ వేసిన వారంలోగా నేరచరితను ప్రకటించాలి. లేటెస్ట్ టీఆర్‌పీ, సర్క్యులేషన్ వివరాల ఆధారంగా రాష్ట్ర సీఈవోనే స్వయంగా చానెళ్లు, వార్తా పత్రికల జాబితాను రూపొందించి ఇస్తారు. వీటిలో ఒక స్థానిక, ఒక జాతీయ దిన పత్రిక ఉండాలి. వాటిలో మాత్రమే అభ్యర్థులు ప్రకటనలు ఇవ్వాలి" అని జస్టిస్ రోహింటన్ ఫాలీ నారిమన్, జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ వి.రామసుబ్రమణియన్‌ల ధర్మాసనం కీలక ఆదేశాలు జారీచేసింది. పార్టీలు ఈ ఆదేశాలను అంగీకరిస్తూ, నివేదికలను 72 గంటల్లోగా ఈసీకి అందజేయాలని స్పష్టం చేసింది.

### నేరచరితుల సంఖ్య పెరుగుతోంది..

గడిచిన నాలుగు సార్వత్రిక ఎన్నికల్లో నేరచరితుల సంఖ్య పెరుగుతూ వస్తోందని, నేరమయ రాజకీయాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ధర్మాసనం పేర్కొంది. "ఒక అభ్యర్థి గెలవాలంటే కావాల్సింది సత్తా కాదు.. అతని యోగ్యత. పార్టీలు దీన్ని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులను ఎంపిక చేయాలి" అని హితవు పలికింది. రాజ్యాంగ ధర్మాసనం 2018లో ఇచ్చిన ఆదేశాల వల్ల ఏమీ ఒరగలేదని, నేరచరిత ఉంటే పోటీకి అనర్హుడని కోర్టు చెబితేనే తప్ప ప్రయోజనం ఉండదని ఈసీ వాదించింది. కానీ, ధర్మాసనం మాత్రం ఆ దిశగా వెళ్లలేదు. నిర్ణయాధికారం ప్రజలదేనని పరోక్షంగా పేర్కొంటూ వివరాలు ప్రజాక్షేత్రంలోనే ఉంచాలని ఆదేశించింది.

*ఇది శాంపిల్ మాత్రమే..*

# ముందుంది అసలు కథ

- నిర్ణయాల్లో డబుల్ సెంచరీ కొడతాం
- 8 నెలల్లోనే సెంచరీ చేశాం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: రెండో టర్మ్‌లో ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు శాంపిల్ మాత్రమే.. అసలు కథ ముందుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'టైమ్స్ నౌ' నిర్వహించిన 'ఇండియా యాక్షన్ ప్లాన్ 2020' సదస్సులో ఆయన ప్రసంగించారు. క్రికెట్ పరిభాషలో తమ ప్రభుత్వ పనితీరు, లక్ష్యాల గురించి చెప్పారు. మొత్తం సిరీస్ అంతా బాగా ఆడి, కొత్త రికార్డులు సృష్టించి, సిరీస్‌ను భారత్ వశం చేయాలన్న పట్టుదలతో ఉన్నామని తెలిపారు. "ఫ్రంట్ ఫుట్ వేసి ఆడాలనుకుంటున్న భారత్... ప్రపంచంలో పిన్న



దేశం. 8 నెలల వయసు ప్రభుత్వం నిర్ణయాల్లో సెంచరీ స్కోర్ చేసింది. వేగంగా నిర్ణయాలు తీసుకుంది. పని కూడా అంతే వేగంగా సాగింది" అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో కొన్నింటిని ఆయన గుర్తుచేశారు. "మధ్యతరగతి ప్రజలకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేశాం. ఢిల్లీలో అనధికార కాలనీలను క్రమబద్ధీకరించాం. బాలలపై వేధింపులను నిరోధించడానికి, చిట్ ఫండ్‌ల నియంత్రణకు చట్టాలు తెచ్చాం. ఆర్టికల్ 370ను నిర్వీర్యం చేశాం. తక్షణ తలాక్‌ను నిషేధించాం. కార్పొరేట్ పన్ను తగ్గించాం. సీడీఎస్ పోస్టును సృష్టించాం. యుద్ధ విమానాలు కొని తెచ్చాం. రామాలయ నిర్మాణానికి ట్రస్టు ఏర్పాటు చేశాం. పౌరసత్వ చట్టాన్ని సవరించాం" అని చెప్పారు. ఇలాంటి నిర్ణయాలను ఆగకుండా చెప్పగలనని అన్నారు. "ఇది కేవలం శాంపిల్ మాత్రమే. రియల్ యాక్షన్ ఇప్పుడు మొదలవుతుంది. నిర్ణయాలు సెంచరీతో ఆగవు. డబుల్ సెంచరీ అవుతాయి" అని వ్యాఖ్యానించారు. దేశం ప్రస్తుతం దశాబ్దపు ప్రణాళిక రచించుకొని, దానికి అనుగుణంగా పనిచేస్తోందని చెప్పారు. దేశంలో వస్తున్న మార్పులు ప్రజల్లో విశ్వాసాన్ని పాదుకొల్పాయని చెప్పారు. తమ జీవన ప్రమాణాల పెరుగుదలపై పేదలు నమ్మకంతో ఉన్నారని అన్నారు. "ప్రస్తుతం దేశం దశాబ్దాల నాటి సమస్యలను అధిగమిస్తూ ముందుకెళుతోంది. అభివృద్ధి ఎంతో వేగంగా జరుగుతోంది. భారత్ సమయాన్ని వృథా చేసుకోదు" అని చెప్పారు.

# 'గోలీ మారో' వ్యాఖ్యలతో నష్టపోయాం

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశామని గుర్తు చేశారు.

### సీఏఏపై ఎవరైనా నాతో చర్చించొచ్చు: షా

షాహీన్‌బాగ్ నిరసనకారులను ఉద్దేశించి ప్రతి ఒక్కరికీ శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉందని షా అన్నారు. సీఏఏపై చర్చించాలనుకునే వారెవరైనా తన ఆఫీసును సంప్రదించవచ్చని, వారికి మూడు రోజుల్లో సమయమిస్తానని చెప్పారు. అయితే, ఈ ఎన్నికలను సీఏఏ, ఎన్నార్సీపై రెఫరెండంగా భావించడం లేదన్నారు. దేశాన్ని మతం ప్రాతిపదికన కాంగ్రెస్ పార్టీనే విడగొడుతోందని షా ఆరోపించారు. హద్దు మీరిన నాయకులపై బీజేపీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని చాలా మంది సోషల్ మీడియాలో అప్పుడే ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వంటి కొందరిని మాత్రం ఎన్నికల సంఘం శిక్షించింది. 'దేశద్రోహులను కాల్చి చంపేయాలి' అని ఢిల్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ సభకు హాజరైన ప్రజలతో వల్లె వేయించారు. షాహీన్ బాగ్ నిరసనకారులకు ఆమ్ ఆద్మీ పార్టీ బిర్యానీ తినిపిస్తోందని, తాము మాత్రం బుల్లెట్లు తినిపిస్తామని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఓ సభలో చెప్పారు. 'షాహీన్‌బాగ్‌లో ఉన్న లక్షలాది మంది ఆందోళనకారులు మీ ఇళ్లలోకి చొరబడి మీ కూతుళ్లపై, సోదరీమణులపై అత్యాచారం చేస్తారు. ఇప్పుడే మేల్కొనండి. రేపు జరగరానిది జరిగితే మోదీజీ, అమిత్ షా వచ్చి కాపాడరు' అని బీజేపీ ఎంపీ పర్వేశ్ శర్మ రెచ్చగొట్టారు. అమిత్ షా కూడా ఈవీఎంలో కమలం బటన్ నొక్కితే షాహీన్‌బాగ్‌కు కరెంటు పాస్ కావాలని పిలుపునిచ్చారు. అయితే, ఈ ఎన్నికల్లో ఆప్ 62 సీట్లలో ఘన విజయం సాధిస్తే బీజేపీ 8 సీట్లు మాత్రమే సాధించింది. గత ఎన్నికల్లో 3 సీట్లే దక్కించుకున్న బీజేపీ ఈసారి సీట్లు, ఓట్ల శాతాన్ని మెరుగు పరుచుకుంది.

### షా అనుమతి కావాలా?: ఏచూరి

దేశంలో పర్యటించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుమతి కావాలా? అంటూ సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి మండిపడ్డారు. రాజకీయ నాయకులతో సహా ఎవరైనా కశ్మీర్‌లో ఎప్పుడైనా పర్యటించే అనుమతి ఉందన్న షా వ్యాఖ్యలను ఆయన ఖండించారు. 'దేశంలో పర్యటించేందుకు మీ అనుమతి కావాలా? నేను మీ అనుమతి లేకుండానే సుప్రీం అనుమతితో కశ్మీర్‌లో పర్యటించాను. తెలుసా?' అని ప్రశ్నించారు. తన పర్యటన గురించి షాకు తెలియదంటే ఇది అసమర్థ ప్రభుత్వమని తెలుస్తోందన్నారు.

# చిత్రజ్యోతి




# మోహన్‌బాబు నా గాడ్‌ఫాదర్!

● 'ఆకాశమే నీ హద్దురా' పాట ఆవిష్కరణ వేడుకలో సూర్య ● తొలిసారిగా గగనతలంలో వేడుక




"ఒంటరి మనిషి రథాన్ని లాగలేడు. ఈ సినిమాకి మోహన్‌బాబు సార్ వంటి బలమైన నటుడు అవసరం. ఈ సినిమాలో ఆయన నాకు గాడ్‌ఫాదర్. మా ఇద్దరి కాంబినేషన్‌లో సన్నివేశాలు హైలెట్‌గా ఉంటాయి" అన్నారు నటుడు సూర్య. డెక్కన్ ఎయిర్‌లైన్స్ అధినేత జీఆర్ గోపీనాథ్ జీవితకథతో సుధ కొంగర దర్శకత్వంలో సూర్య హీరోగా నటిస్తున్న 'ఆకాశమే నీ హద్దురా' చిత్రంలోని ఒక పాటను గురువారం మధ్యాహ్నం ఎగురుతున్న విమానంలో ఆవిష్కరించారు. భారతీయ సినీ చరిత్రలోనే గగనతలంలో పాటను విడుదల చేయడం ఇదే తొలిసారి. స్పైస్ జెట్ బోయింగ్ 737 విమానంలో జరిగిన ఈ వేడుకలో సూర్య నిర్వహిస్తున్న అగరం ఫౌండేషన్‌కు సంబంధించిన 70 మంది చిన్నారులు కూడా పాల్గొన్నారు. తమిళనాడు వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆ చిన్నారులకు విమానం ఎక్కాలన్న కలను సూర్య ఈ వేడుక ద్వారా నెరవేర్చారు. స్పైస్‌జెట్ ప్రెసిడెంట్ అజయ్‌సింగ్, తెలుగు నట దిగ్గజం మోహన్‌బాబు, సీనియర్ నటుడు శివకుమార్, దర్శకురాలు సుధ కొంగర, సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా మోహన్‌బాబు మాట్లాడుతూ, సూర్య క్రమశిక్షణ కలిగిన నటుడని, ఆయనతో కలిసి నటించడం సంతోషంగా ఉందని అన్నారు. తమిళం, తెలుగుతో పాటు హిందీలోనూ ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సూర్య మాట్లాడుతూ, ఈ వేడుకకు అనుమతి ఇచ్చిన చెన్నై విమానాశ్రయ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సామాన్యుడికి కూడా విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన జీఆర్ గోపీనాథ్ పాత్రలో నటించడం గౌరవంగా ఉందని, ఈ చిత్రాన్ని దర్శకుడు సుధ అద్భుతంగా తెరకెక్కించారని చెప్పారు. ముఖ్యంగా తెలుగు స్టార్ మోహన్‌బాబుతో కలిసి నటించడం మర్చిపోలేని అనుభూతినిచ్చిందని సూర్య తెలిపారు.

**- ఆంధ్రజ్యోతి, చెన్నై**

## మనోజ్ పాన్ ఇండియా సినిమా

దాదాపు మూడేళ్ల తర్వాత మనోజ్ వెండితెరపై సందడి చేయనున్నారు. ఇటీవల 'ఓ ఆసక్తికర విషయం అభిమానులతో పంచుకుంటాను' అని ట్వీట్ చేసిన మనోజ్, తన తాజాగా చిత్రానికి సంబంధించిన వివరాల్ని వెల్లడించారు. ఆయన హీరోగా శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకత్వంలో 'అహం బ్రహ్మాస్మి' సినిమా చేస్తున్నట్లు మనోజ్ తెలిపారు. సినిమా టైటిల్ పోస్టర్‌ను ట్విట్టర్‌లో షేర్ చేశారు. మార్చి 6న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుందీ సినిమా. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం రూపొందనుంది. విద్యా నిర్వాణ, మంచు ఆనంద్ సమర్పణలో ఎం.ఎం ఆర్ట్స్ బ్యానర్‌పై మంచు మనోజ్, నిర్మలాదేవి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. "మూడేళ్ల తర్వాత మీ ముందుకొస్తున్నా. నా తొలి చిత్రం 'దొంగ దొంగది' సమయంలో ఎలాంటి ఉద్వేగంగా ఉన్నానో.. ఇప్పుడూ అలాగే ఉన్నా. నాకు జీవితం అయిన కళను ఇంతకాలం మిస్సయ్యాను. సినీ అమ్మా వచ్చేశా" అంటూ ట్విట్టర్‌లో రాసుకొచ్చారు మనోజ్.

## రొమాంటిక్ డ్రామా



నాగశౌర్య, రీతూ వర్మ

నాగశౌర్య, రీతూ వర్మ జంటగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న నూతన చిత్రం గురువారం హైదరాబాద్‌లో మొదలైంది. లక్ష్మీ సౌజన్య దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. సూర్య దేవర నాగవంశీ నిర్మాత. రొమాంటిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 19న ప్రారంభం కానుంది. సినిమాకు సంబంధించి ఇతర వివరాలు త్వరలో వెల్లడిస్తామని నిర్మాత సూర్య దేవర నాగవంశీ చెప్పారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: వంశీ పచ్చి పులుసు, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, ఎడిటర్: నవీన్ నూలి; ఆర్ట్: ఏ.ఎస్.ప్రకాశ్, సమర్పణ: పి.డి.వి.ప్రసాద్.






## 'చావు కబురు చల్లగా' షురూ!




కార్తికేయ, లావణ్య త్రిపాఠి జంటగా అల్లు అరవింద్ సమర్పణలో 'చావు కబురు చల్లగా' చిత్రం గురువారం ఫిల్మ్‌నగర్ దైవ సన్నిధానంలో మొదలైంది. కౌశిక్ పెగళ్లపాటి దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి బన్నీ వాసు నిర్మాత. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ మనమరాలు బేబి అన్విత క్లాప్ ఇవ్వగా, అల్లు ఆయాన్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ఇందులో కార్తికేయ బస్తి బాలరాజు పాత్రలో కనిపించబోతున్నారు. ఈ నెల 19 నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. ఆమని, శ్రీకాంత్ అయ్యంగర్, మహేశ్, భద్రం తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సునీల్ రెడ్డి, సంగీతం: జేక్స్ బిజోయ్, ఎడిటర్: సత్య, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. రాఘవ కరుటూరి.

## 'ఆర్జీవి' తో జొన్నవిత్తుల



గీత రచయిత జొన్నవిత్తుల మరోసారి మెగాఫోన్ చేపట్టారు. బాల కుటుంబరావు పొన్నూరి నిర్మించే 'ఆర్జీవి' చిత్రానికి ఆయన దర్శకత్వం వహిస్తున్నారు. 'కార్తికేయ' చిత్ర నిర్మాత వెంకట శ్రీనివాస్ బొగ్గరం చిత్ర సమర్పకుడు. ఇటీవల ఈ చిత్రం షూటింగ్ సంస్థ కార్యాలయంలో లాంఛనంగా మొదలైంది. ఈ సందర్భంగా జొన్నవిత్తుల మాట్లాడుతూ 'ప్రస్తుత సమాజంలో కొందరు వ్యక్తులు స్వేచ్ఛ పేరుతో యువతను తప్పుదోవ పట్టించే భావజాలాన్ని ఓ సిద్ధాంతంలా ప్రచారం చేస్తున్నారు. దీని వల్ల సమాజానికి కలిగే నష్టాన్ని ఒక ఆసక్తికరమైన చిత్రంగా రూపొందిస్తున్నాను. ఈ చిత్రం పిచ్చెక్కించే వినోదంతో పాటు అటువంటి వాళ్లకు పిచ్చి తగ్గించే ఔషధం అవుతుంది మార్చి మొదటి వారంలో షూటింగ్ ప్రారంభిస్తాం' అని తెలిపారు.

## క్యారెక్టర్ అర్థం కావడానికి ఆరు నెలలు పట్టింది

**- రానా**



ప్రభు, రానా, విష్ణు విశాల్

"పది సంవత్సరాలుగా చేసిన సినిమాలతో చాలా విషయాలు నేర్చుకున్నా. ఈ సినిమా మాత్రం నాకు జీవితం అంటే ఏంటో తెలిసింది. ఇలాంటి సినిమా ఇచ్చిన ప్రభు సాల్మన్‌కి రుణపడి ఉంటాను" అని రానా దగ్గుబాటి అన్నారు. ఆయన కీలక పాత్రధారిగా నటిస్తున్న త్రిభాషా చిత్రం 'అరణ్య'. ప్రభు సాల్మన్ దర్శకుడు. ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం హిందీలో 'హాథీ మేరే సాథి', తమిళంలో 'కాండన్' పేర్లతో ఏప్రిల్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది. గురువారం తెలుగు ట్రైలర్‌ను రామానాయుడు స్టూడియోలో విడుదల చేశారు. రానా మాట్లాడుతూ "అస్సాంలోని జాదవ్ ప్రియాంక్ అనే వ్యక్తి జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది. 1300 ఎకరాల్లో అడవిని పెంచిన ఘనత ఆయనది. ప్రభు కథ చెప్పాక ఆ క్యారెక్టర్ అర్థం చేసుకోవడానికి నాకు ఆరు నెలలు పట్టింది. కో యాక్టర్స్, ఫోన్ అందుబాటులో లేకుండా చాలా రోజులు పనిచేయాల్సి వచ్చింది. దీని వల్ల నేనెవరు? నేనేంటి? అన్న విషయాలు తెలుసుకున్నా. పర్యావరణంలో మనం ఒక భాగం అని చెప్పే సినిమా ఇది. త్వరలోనే మిగతా ట్రైలర్లు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి" అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ఈ కథ సురేశ్‌బాబుకు చెప్పడానికి బయలుదేరినప్పుడు 'ఆయన్ని ఒప్పించడం అంత ఈజీ కాద'ని చాలామంది భయపెట్టారు. ఆయనతో 20 నిమిషాలు మాట్లాడి స్టార్టింగ్, క్లైమాక్స్ సన్నివేశాల గురించి మాత్రమే చెప్పాను. తర్వాతి రోజు నుంచి సినిమా ట్రాక్‌లోకి వచ్చేసింది. 30 ఏనుగులతో ఈ సినిమా తీశాం. లీడర్ ఏనుగు కోసం ఆడిషన్ చేశామంటే మేమంత పర్ఫెక్ట్‌గా సినిమా తీశామో అర్థం చేసుకోవచ్చు. ఈ కథ కోసం రానా తనని తానే అరణ్యగా మార్చుకున్నారు. ఇదొక ఐకానిక్ మూవీ అని చెప్పగలను" అని అన్నారు. "'అరణ్య' కథ విన్నప్పుడు దర్శకుడి ఇమేజినేషన్, క్రియేటివిటీ నాకు బాగా నచ్చాయి. 'ప్రకృతిని మనం ఎలా ఉపయోగించుకుంటున్నాం' అన్నది ఈ సినిమా చెబుతుంది. సొసైటీకి ఎంతో అవసరమైన చిత్రమిది, అని డి.సురేశ్ బాబు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఈరోస్ సీఎంఓ మానవ్ సేతీ, డిస్ట్రిబ్యూషన్ హెడ్ నందు అహూజా, విష్ణు విశాల్ పాల్గొన్నారు.

## అర్థవంతమైన సినిమాలే చేస్తా

**- ప్రీతి అస్రాని**



"చిన్నప్పటి నుంచి సినిమాలంటే పిచ్చి. అక్క టీవీ నటి కావడంతో ఆమెను అనుసరించేదాన్ని. ఆమె స్ఫూర్తితోనే నేనూ హీరోయిన్‌గా మారాను. అర్థవంతమైన, నటనకు ఆస్కారమున్న పాత్రలు చేయాలనుకుంటున్నా" అని ప్రీతి అస్రాని అన్నారు. ఆమె కథానాయికగా నటించిన చిత్రం 'ప్రెజర్ కుక్కర్. సాయి రోనక్ కథానాయకుడు. సుజోయ్, సుశీల్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీతి అస్రాని గురువారం విలేకర్లతో మాట్లాడుతూ "నేను గుజరాత్ అమ్మాయిని. షార్ట్ ఫిల్మ్స్ చేసిన అనుభవం ఉంది. తెలుగులో హిట్టైన 'మళ్ళీ రావా'లో అంజలిగా నా పాత్రకు మంచి పేరొచ్చింది. 'ప్రెజర్ కుక్కర్' హీరోయిన్‌గా నా తొలి సినిమా. బీటెక్ పూర్తయిన యువత అమెరికాలోనే స్థిరపడాలని పేరెంట్స్, బంధువులు ఎంతగా ఒత్తిడి చేస్తున్నారు? దాని వల్ల ఏం కోల్పోతున్నారు అన్న ఇతివృత్తంతో ఈ సినిమా చేశాం. ఇందులో నా పాత్ర పేరు అనిత. సోషల్ యాక్టీవిస్ట్‌గా, స్వతంత్ర భావాలున్న అమ్మాయిగా కనిపిస్తా. కామెడీ, లవ్, ఎమోషన్స్ ఇలా అన్ని అంశాలతో సినిమా రియలిస్టిక్‌గా సాగుతుంది. తెలంగాణా యాస నేర్చుకుని మరీ డబ్బింగ్ చెప్పా. గోపీచంద్ హీరోగా నటిస్తున్న 'సిటీమార్'లో కబడ్డీ టీం కెప్టెన్‌గా కనిపిస్తాను" అని ఆమె తెలిపారు.

| సెన్సెక్స్ | నిఫ్టీ | బంగారం | వెండి (కిలో) | రూపాయి (ఒక డాలర్‌కు) | ముడి చమురు |
|---|---|---|---|---|---|
| 41,459.79 | 12,174.65 | 40,766 | 45,890 | 71.31 | 56.37 |
| 106.11 ↓ | 26.55 ↓ | 183 ↑ | 215 ↑ | (2 పైసలు) ↑ | ↑ |
| | | ముంబై 10 గ్రాములు (99.9 శాతం స్వచ్ఛత) | | | |

## ఈ ఏడాది రూ.5,000 కోట్ల ఆదాయం

▸▸ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అంచనా




ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20)లో సుమారు రూ.5,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించవచ్చని ఎయిర్ ఇండియా (ఏఐ) ఎక్స్‌ప్రెస్ అంచనా వేస్తోంది. విమాన సర్వీసులు పెరగటం, ఇంధన ఖర్చు తగ్గటం వంటి అంశాలు రాబడులు పెరిగేందుకు దోహదకారిగా ఉండనున్నాయని పేర్కొంది. మాతృసంస్థ ఎయిర్ ఇండియాతో పాటు ఏఐ ఎక్స్‌ప్రెస్‌ను కూడా విక్రయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న సంగతి తెలిసిందే. 2018-20 ఆర్థిక సంవత్సరంలో సంస్థ రూ. 4171.5 కోట్ల ఆదాయంపై రూ. 168.5 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.5,000 కోట్లు అధిగమిస్తుందని సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి అవుతుందని భావిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంతో పోలిస్తే.. ఈ ఏడాది నిర్వహణ ఆదాయం 40 శాతం పెరిగి రూ. 3124.34 కోట్లకు చేరిందని వివరించింది. ప్రస్తుతం ఏఐ వారానికి 651 విమానాలను నడుపుతోంది.




ప్రారంభ ధర రూ.57 లక్షలు

## జెఎల్‌ఆర్ డిస్కవరీ స్పోర్ట్‌లో బీఎస్-6 వెర్షన్

ముంబై: జాగ్వార్ లాండ్ రోవర్ (జెఎల్‌ఆర్).. బీఎస్-6 వెర్షన్ ఎస్‌యూవీ డిస్కవరీ స్పోర్ట్‌ను విడుదల చేసింది. పెట్రోల్, డీజిల్ ఇంజన్లతో లభ్యంకానున్న ఈ ఎస్‌యూవీ ప్రారంభ ధర రూ.57.06 లక్షలు. సరికొత్త ప్రీమియం ఎల్ఈడీ లైట్స్, యానిమేటెడ్ డైరెక్షనల్ ఇండికేటర్స్‌తో కొత్త డిస్కవరీ స్పోర్ట్‌ను తీసుకువచ్చినట్లు జెఎల్‌ఆర్ ఇండియా ప్రెసిడెంట్, ఎండీ రోహిత్ సూరి వెల్లడించారు. 2015లో డిస్కవరీ స్పోర్ట్‌ను విడుదల చేసిన నాటి నుంచి వినియోగదారుల అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు. గత ఏడాది దేశీయ ఆటోమొబైల్ రంగం గడ్డు పరిస్థితులను ఎదుర్కొందని అయితే, ఈ ఏడాది పాజిటివ్ ఉండొచ్చని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత మార్కెట్లోకి సరికొత్త టెక్నాలజీలతో కూడిన వాహనాలను మాత్రమే జెఎల్‌ఆర్ విడుదల చేయటం లేదని, ఈ ఏడాది ప్రొడక్ట్ పోర్టుఫోలియోను 10 నుంచి 12కు పెంచాలని చూస్తున్నట్లు సూరి తెలిపారు. కాగా 2020లో కొన్ని ఎలక్ట్రిఫైడ్ ఉత్పత్తులు, హైబ్రిడ్ వాహనాలను కూడా దేశీ మార్కెట్లోకి తీసుకురావాలని యోచిస్తున్నట్లు సూరి వెల్లడించారు.

## మార్కెట్లోకి బీఎండబ్ల్యూ 530ఐ స్పోర్ట్

న్యూఢిల్లీ: జర్మనీ లగ్జరీ కార్ల దిగ్గజం బీఎండబ్ల్యూ మార్కెట్లోకి 530ఐ స్పోర్ట్‌ను తీసుకువచ్చింది. ఈ సెడాన్ కారు ధర రూ.55.4 లక్షలు (ఎక్స్‌షోరూమ్). 2 లీటర్ బీఎస్-6 ప్రమాణాలతో కూడిన 4 సిలిండర్ పెట్రోల్ ఇంజన్‌తో ఈ కారును రూపొందించింది. 252 హార్స్ పవర్, 8 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో తీసుకువచ్చిన ఈ కారు కేవలం 6.1 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. చెన్నైలోని బీఎండబ్ల్యూ గ్రూప్ ప్లాంట్‌లో 530ఐ స్పోర్ట్‌ను ఉత్పత్తి చేసినట్లు కంపెనీ తెలిపింది. సరికొత్త టెక్నాలజీలైన బీఎండబ్ల్యూ డిస్‌ప్లే, గెశ్చర్ కంట్రోల్ వంటి వాటిని ఇందులో పొందుపరిచినట్లు తెలిపింది.

ధర రూ.55.4 లక్షలు



## టీవీలు, ఫర్నీచర్ దిగుమతులపై ఆంక్షలు!



న్యూఢిల్లీ: టీవీల దిగుమతులపై ఆంక్షలు విధించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆంక్షలు విధించడం వల్ల పలు దేశాల నుంచి వీటి దిగుమతులు తగ్గే అవకాశం ఉంటుంది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వాణిజ్య మంత్రిత్వ శాఖలు ఆంక్షలు విధించే ప్రతిపాదన గురించి చర్చిస్తున్నాయి. ఒకవేళ దిగుమతులను నియంత్రిత కేటగిరీలోకి చేర్చితే ఆయా ఉత్పత్తుల దిగుమతికి వాణిజ్య మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) నుంచి లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. 2018-19 సంవత్సరంలో భారత్ దిగుమతి చేసుకున్న టీవీల విలువ 100 కోట్ల డాలర్లు. ఇందులో చైనా ఎగుమతి చేసిన టీవీల విలువనే 53.5 కోట్ల డాలర్లుగా ఉంది. వియత్నాం (32.7 కోట్ల డాలర్లు), మలేషియా (10.9 కోట్ల డాలర్లు), హాంకాంగ్ (1.05 కోట్ల డాలర్లు), కొరియా, ఇండోనేషియా, థాయ్‌లాండ్, జర్మనీ దేశాల నుంచి భారత్‌కు టీవీలు వస్తున్నాయి. కాగా ఫర్నీచర్ దిగుమతులపై కూడా ఆంక్షలు విధించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆంక్షల వల్ల దేశీయంగా తయారీ పెరగడానికి, దిగుమతులు తగ్గడానికి ఆస్కారం ఉంటుందని చెబుతున్నారు. ఇటీవలే ప్రభుత్వం రిఫైన్డ్ పామ్ ఆయిల్ దిగుమతులపై ఆంక్షలు విధించింది.

## నాణ్యమైన ఉత్పత్తులు అందించటమే లక్ష్యం

**హెరిటేజ్ ఎండీ నారా భువనేశ్వరి వెల్లడి**

మల్లవల్లి (హనుమాన్‌జంక్షన్ రూరల్): రైతులకు అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఫీడ్ ఉత్పత్తులను అందించడమే హెరిటేజ్ లక్ష్యమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి అన్నారు. మల్లవల్లిలోని హెరిటేజ్ న్యూట్రివెట్ ప్లాంట్‌లో సరికొత్త ఫీడ్ ఉత్పత్తులను భువనేశ్వరి విడుదల చేశారు. ఈ సందర్భంగా చేపల దాణా ఫ్లోటింగ్, సింకింగ్ ఉత్పత్తులతో కూడిన మొదటి లోడ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ.. 27 ఏళ్ల హెరిటేజ్ సుదీర్ఘ ప్రయాణంలో నాణ్యమైన ఉత్పత్తులను అందజేస్తూ వస్తోందన్నారు. గడచిన ఐదేళ్లుగా కల్తీ లేని పశుదాణాను సంస్థ అందిస్తోందని భువనేశ్వరి వివరించారు. కల్తీ ఉత్పత్తులతో రైతులు మోసపోతుండటంతో హెరిటేజ్ వంద శాతం శాఖాహార చేపల మేత తయారీని ప్రారంభించిందని ఆమె చెప్పారు. వైద్యుల పర్యవేక్షణలో ప్రయోగాత్మకంగా రైతుల చేపల చెరువులో వాడి అన్ని రకాలైన పరీక్షలు నిర్వహించిన అనంతరమే అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. శాఖాహార దాణాతో చేపలు ఆరోగ్యంగా పెరుగుతాయని, నీరు ఏ మాత్రం కలుషితంకాదని, దీని వల్ల ఎదుగుదల పెరిగి ఉత్పత్తి గణనీయంగా వస్తుందని హెరిటేజ్ న్యూట్రివెట్ డైరెక్టర్ ఎం సాంబశివరావు తెలిపారు.




హెరిటేజ్ ఆక్వా ఫీడ్ ఉత్పత్తుల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న నారా భువనేశ్వరి

## బెజోస్ ఎస్టేట్@ రూ.1,200 కోట్లు





శాన్‌ఫ్రాన్సిస్కో: ప్రపంచంలో అత్యంత సంపన్నుడు, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ విశాలమైన కొత్త ఇంటిని (వార్నర్ ఎస్టేట్) కొనుగోలు చేశారు. దీని ధర 16.5 కోట్ల డాలర్లు (రూ.1,200 కోట్లు). లాస్ ఏంజెల్స్‌లో ఇదే అత్యంత ఖరీదైన ఎస్టేట్‌గా చెబుతున్నారు. దీంతో బెజోస్ కొత్త రికార్డు సృష్టించారని వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. ఇంతకు ముందు లచ్‌లాన్ మర్డోక్ తన బెల్-ఎయిర్ ఎస్టేట్ కోసం 15 కోట్ల డాలర్లు చెల్లించారు. బెజోస్ తన వార్నర్ ఎస్టేట్‌ను మీడియా మొఘల్ డేవిడ్ గెఫెన్ నుంచి బెజోస్ కొనుగోలు చేశారు. బెవెర్లీ హిల్స్‌లోని ఈ ఎస్టేట్ తొమ్మిది ఎకరాల (3.6 హెక్టార్ల) విస్తీర్ణంలో ఉంది. 1930లో వార్నర్ బ్రదర్స్ మాజీ అధ్యక్షుడు జాక్ వార్నర్ దీనిని నిర్మించారు. జార్జియన్ స్టైల్‌లో దీన్ని నిర్మించడానికి దశాబ్దకాలం పట్టింది. ఇందులో విశాలమైన టెర్రస్‌లు, గెస్ట్ హౌజ్‌లు, టెన్నిస్ కోర్ట్, నైన్ హోల్ గోల్ఫ్ కోర్స్ కూడా ఉన్నాయి. బెజోస్ సంపద 11,000 కోట్ల డాలర్లకు పైగా ఉంటుంది. ఆయన సారథ్యంలోని అమెజాన్ ఆన్‌లైన్ రిటైల్ రంగంలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అమెజాన్.. అమెజాన్ ప్రైమ్ ద్వారా అతిపెద్ద స్ట్రీమింగ్ వీడియో సర్వీసులు అందిస్తోంది. వాషింగ్టన్ పోస్ట్ పత్రికను బెజోస్ హస్తగతం చేసుకున్నారు.

## లక్ష ఉద్యోగాలే లక్ష్యం

▸▸ పరిశ్రమల శాఖ సమీక్షలో మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి

అమరావతి (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది చివరి నాటికల్లా లక్ష ఉద్యోగాలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సూచించారు. గురువారం నాడిక్కడ ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో కలిపి రాష్ట్ర యువతకు లక్ష ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పారిశ్రామిక విధానం, ఉపాధి కల్పన సహా పాలసీలో దృష్టి పెట్టాల్సిన కీలక రంగాలపై ఈ సమావేశంలో ప్రధానంగా మంత్రి చర్చించారు. ఇప్పటి వరకూ సంక్షేమం దిశగా ప్రభుత్వ పాలన సాగిందని, ఇకపై పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సీఎం వెల్లడించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అందుకు తగ్గట్లుగా ఈడీబీని మరింత పటిష్టం చేయాలని పరిశ్రమల శాఖ డైరెక్టర్‌కు మంత్రి సూచించారు.

### ఏపీ, తెలంగాణల్లో పెరిగిన జీఎస్‌టీ వసూళ్లు

న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది జనవరి నెలకు గాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో జీఎస్‌టీ వసూళ్లను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని రెవెన్యూ విభాగం ప్రకటించింది. జీఎస్‌టీ రాబడిలో ఏపీ కంటే తెలంగాణ ముందంజలో ఉంది. జనవరిలో తెలంగాణ 19 శాతం వృద్ధిని సాధించగా ఏపీ కేవలం 9 శాతం మాత్రమే వృద్ధిని నమోదు చేసుకుంది. జనవరి నెలలో ఏపీలో జీఎస్‌టీ రాబడి మొత్తం రూ.2,356 కోట్లుగా ఉండగా తెలంగాణలో రూ.3,787 కోట్లుగా ఉంది. గత ఏడాది ఏపీలో ఈ రాబడి రూ.2,159 కోట్లుగా ఉండగా తెలంగాణలో రూ.3,195 కోట్లుగా ఉన్నాయి.

## భారత్‌కు ఎస్ అండ్ పీ 'బీబీబీ-' రేటింగ్

న్యూఢిల్లీ: గ్లోబల్ రేటింగ్స్ ఏజెన్సీ అయిన స్టాండర్డ్ అండ్ పూర్స్.. భారత్‌కు స్థిర ఔట్‌లుక్‌తో కూడిన 'బీబీబీ-' సావరిన్ రేటింగ్‌ను ఇచ్చింది. దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో వృద్ధి రెండు మూడేళ్ల కాలంలో క్రమంగా రికవరీ అవుతుందని పేర్కొంది. బీబీబీ రేటింగ్ అంటే ఆర్థికపరమైన లక్ష్యాలను సాధించేంత సత్తా ఉన్నట్టు అర్థం. ఇటీవలి త్రైమాసికాల్లో భారత ఆర్థిక వ్యవస్థలో వృద్ధి తగ్గినప్పటికీ నిర్మాణాత్మక వృద్ధి పనితీరు మాత్రం అలాగే ఉందని ఎస్ అండ్ పీ తెలిపింది. 2020-21లో దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 6 శాతానికి, 2021-22లో 7 శాతానికి, ఆ తర్వాత 7.4 శాతానికి పెరుగుతుందని ఎస్ అండ్ పీ అంచనా వేస్తోంది.

## ఎయిర్ ఇండియా చీఫ్‌గా రాజీవ్ బన్సాల్

న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా రాజీవ్ బన్సాల్ నియమితులయ్యారు. 1988 బ్యాచ్ నాగాలాండ్ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన బన్సాల్.. ప్రస్తుతం పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఎయిర్ ఇండియా ప్రస్తుత సీఎండీ అశ్వనీ లోహానీ తన పదవీ కాలం పూర్తి చేసుకున్న తర్వాత రాజీవ్ బన్సాల్ బాధ్యతలు స్వీకరిస్తారని నియామకాల కమిటీ వెల్లడించింది.

### కొత్త ఆర్థిక సర్వీసుల కార్యదర్శిగా దేబాశిష్ పాండా

కేంద్ర ఆర్థిక సర్వీసుల కార్యదర్శిగా దేబాశిష్ పాండా నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన ఆర్థిక సర్వీసుల శాఖలో ప్రత్యేక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పాండా ఉత్తర ప్రదేశ్‌కు చెందిన 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. రాజీవ్ కుమార్ స్థానంలో దేబాశిష్ పాండాను నియమించేందుకు కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. రాజీవ్ కుమార్ ఈ నెలాఖరులో పదవీ విరమణ చేసిన అనంతరం పాండా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## ఎగుమతుల కోసం 13 రంగాలపై ప్రత్యేక దృష్టి

న్యూఢిల్లీ : దేశం నుంచి ఎగుమతులను ఉత్తేజితం చేయాలన్న లక్ష్యంతో పోటీ సామర్థ్యం గల టెక్స్‌టైల్ వంటి 13 రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్టు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. ఏ రంగంలో అయినా పోటీ సామర్థ్యం ఉన్నప్పుడే ఎగుమతులు పెరుగుతాయంటూ మగ్గం మీద తయారయ్యే టెక్స్‌టైల్స్‌ను ఆయన ప్రస్తావించారు. వచ్చే పదేళ్ల కాలంలో టెక్స్‌టైల్ 3700 కోట్ల డాలర్ల నుంచి ఎగుమతులు 10 వేల కోట్ల డాలర్లకు చేరే అవకాశం ఉందని, మరింత శ్రద్ధ పెట్టడం అవసరమని ఆ రంగం ప్రతినిధులకు చెప్పానని ఆయన తెలిపారు. ఎగుమతుల్లో సేవల రంగం అద్భుతమైన వృద్ధిని నమోదు చేస్తున్నదని ఆయన అన్నారు. గత ఆగస్టు నుంచి వరుసగా ఐదు నెలలుగా ఎగుమతుల వృద్ధిలో క్షీణత నమోదవుతున్న నేపథ్యంలో ఆయన మాటలకు ప్రాధాన్యత ఏర్పడింది. భారతదేశం ఎందుకు ఆత్మరక్షణ విధానాల్లోకి ప్రవేశిస్తోందన్న ప్రశ్నకు స్పందిస్తూ దేశీయంగా తగినన్ని సామర్థ్యాలున్నప్పుడు అలాంటి చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఇ కామర్స్ కంపెనీలు తప్పనిసరిగా ఎఫ్‌డీఐ నిబంధనలకు కట్టుబడాలని గోయల్ పిలుపు ఇచ్చారు.

## దయచేసి మీ డబ్బు తీసుకోండి

▸▸ బ్యాంకులను కోరిన విజయ్ మాల్యా



లండన్: తనకు ఇచ్చిన అసలులో వంద శాతాన్ని వెనక్కి తీసుకోవాలని భారత బ్యాంకులను లిక్కర్ కింగ్ విజయ్ మాల్యా గురువారంనాడు మరోమారు కోరారు. "రెండు చేతులు జోడించి అడుగుతున్నా మీరు ఇచ్చిన అసలులో వంద శాతాన్ని వెంటనే వెనక్కి తీసుకోండి" అని లండన్‌లోని రాయల్ కోర్ట్స్ ఆఫ్ జస్టిస్ వెలుపల మాల్యా అన్నారు. "నేను తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడం లేదని బ్యాంకులు ఫిర్యాదు చేయడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆస్తులను జప్తు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద నేను ఎలాంటి నేరం చేయలేదు. కానీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సుమోటోగా నా ఆస్తులను జప్తు చేసింది" అని మాల్యా అన్నారు. "బ్యాంకులు దయచేసి మీ సొమ్మును తీసుకోండి. ఒకే రకమైన ఆస్తుల కోసం అటు ఈడీ, ఇటు బ్యాంకులు పోరాడుతున్నాయి" అని మాల్యా అన్నారు.

### ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



| 13వ తేదీకి.. | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 390 | విజయవాడ | 405 |
| 14వ తేదీకి.. | | విశాఖపట్నం | 410 |
| చిత్తూరు | 438 | వరంగల్ | 393 |
| గోదావరి | 405 | డజను గుడ్లు రూ. 60 | |

### ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 59 | విజయవాడ | 65 |
| వరంగల్ | 59 | గుంటూరు | 65 |
| మహబూబ్‌నగర్ | 59 | ఒంగోలు | 67 |
| కరీంనగర్ | 60 | చిత్తూరు | 72 |
| కర్నూలు | 59 | నెల్లూరు | 72 |
| విశాఖపట్నం | 60 | అనంతపురం | 59 |
| గోదావరి | 59 | | |

### బులియన్



| బంగారం (10 గ్రాములు) | హైదరాబాద్ | విజయవాడ | విశాఖపట్నం | ప్రొద్దుటూరు | చెన్నై |
|---|---|---|---|---|---|
| 24 క్యారెట్లు | 40,630 | --- | 42,030 | 41,000 | 40,830 |
| క్రితం ముగింపు | 40,600 | 41,000 | 41,840 | 40,870 | 40,550 |
| 22 క్యారెట్లు | 38,680 | --- | 38,660 | 37,970 | 38,890 |
| క్రితం ముగింపు | 38,660 | 38,000 | 38,490 | 37,880 | 38,620 |
| వెండి (కిలో) | 45,800 | --- | 47,300 | 47,300 | 49,700 |
| క్రితం ముగింపు | 45,600 | 47,200 | 47,000 | 47,000 | 49,400 |

## సీమన్స్‌తో వరంగల్ నిట్ జట్టు

కాజీపేట: సీమన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో వరంగల్ ఎన్ఐటీ (నిట్) రూ.172 కోట్ల వ్యయంతో భారీ పరిశోధనా ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే ఎంటీఏబీ టెక్నాలజీ సెంటర్ లిమిటెడ్ సహకారంతో సాంకేతిక పరిశోధన లేబొరేటరీలను ఏర్పాటు చేయనుంది. గురువారం నాడిక్కడ నిట్ డైరెక్టర్ ఎన్‌వీ రమణా రావు, సీమన్స్ ఇండస్ట్రీ సేల్స్ లీడర్ మాథ్యూ థామస్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందంలో భాగంగా పరిశోధనా ప్రాజెక్ట్ కోసం సీమన్స్ భాగస్వామ్య సంస్థ ఎంటీసీ (టెక్నాలజీ సెంటర్) రూ. 151.5 కోట్లు అందించనుండగా వరంగల్ నిట్ రూ.20.23 కోట్లు కేటాయించనుందని డైరెక్టర్ రమణా రావు తెలిపారు.

## మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ రద్దు

లండన్: కరోనా వైరస్ ఆందోళనల దృష్ట్యా ఈ ఏడాది మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ-2020) సదస్సును రద్దు చేస్తున్నట్లు జీఎస్ఎం అసోసియేషన్ (జీఎస్ఎంఏ) ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితుల్లో సదస్సును నిర్వహించడం కష్టసాధ్యమని, ఆతిథ్య నగరం ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుందని అసోసియేషన్ తెలిపింది. భవిష్య ఎడిషన్లు అద్భుతంగా జరిగేందుకు వారితో కలిసి పని చేస్తామని పేర్కొంది. స్పెయిన్‌లోని బార్సిలోనాలో 2006 నుంచి జరుగుతున్న ఈ సదస్సు ప్రపంచ టెలికాం రంగంలోనే అతిపెద్దది. ప్రభుత్వాలు, మంత్రులు, టెలికాం సంస్థలు ప్రతి ఏటా ఇందులో పాలుపంచుకుని రంగంలో మార్పులపై చర్చలు జరుపుతుంటాయి. ఈ ఏడాది కరోనా వైరస్ కారణంగా.. పలువురు స్పాన్సర్లు, జీఎస్ఎంఏ బోర్డులో ఉన్న పలు సంస్థలు సదస్సు నుంచి వైదొలిగారు. వీటిలో వొడాఫోన్, సిస్కో, ఎల్‌జీ, వీవో, ఎన్‌టీటీ డొకోమో, సోనీ, అమెజాన్, ఫేస్‌బుక్, మీడియాటెక్, ఇంటెల్, ఎన్‌విడియా తదితర సంస్థలున్నాయి.

## 4జీ డౌన్‌లోడ్ వేగంలో జియో టాప్




న్యూఢిల్లీ: జనవరిలో 4జీ డౌన్‌లోడ్ వేగంలో రిలయన్స్ జియో అగ్రస్థానంలో నిలిచింది. సెకనుకు 20.9 మెగాబైట్ల (ఎంబీపీఎస్) వేగంతో జియోలో డేటా డౌన్‌లోడ్ అవుతుండగా.. 4జీ అప్‌లోడ్ వేగంలో వొడాఫోన్ అగ్రస్థానం దక్కించుకుంది. ఈమేరకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా వెల్లడించింది. గత ఏడాది నవంబరులో 27.2 ఎంబీపీఎస్‌తో ఉన్న జియో, ఈసారి 20.9 ఎంబీపీఎస్ కు పడిపోయినా.. తొలిస్థానంలోనే నిలవడం గమనార్హం. తర్వాతి స్థానంలో ఉన్న భారతి ఎయిర్‌టెల్ (7.9 ఎంబీపీఎస్) కంటే జియో మూడు రెట్లు వేగంగా ఉందని ట్రాయ్ పేర్కొంది.

## సువెన్ ఫార్మా లాభంలో 43% క్షీణత

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి సువెన్ ఫార్మాసూటికల్స్ నికర లాభం 42.85 శాతం తగ్గి రూ.51.4 కోట్లకు పరిమితమైంది. ఏడాది క్రితం ఇదే కాలానికి కంపెనీ రూ.89.9 కోట్ల లాభాన్ని ప్రకటించింది. సమీక్ష త్రైమాసికానికి ఆదాయం కూడా 34 శాతం తగ్గి రూ.278.4 కోట్ల నుంచి రూ.183.6 కోట్లకు చేరింది. రూపాయి ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.2.5 (250%) మధ్యంతర డివిడెండ్, రూ.2.5 (250%) ప్రత్యేక డివిడెండ్‌ను చెల్లించడానికి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

## వొడాఫోన్ ఐడియా నష్టం రూ.6,439 కోట్లు

న్యూఢిల్లీ : డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో రూ.11,380.5 కోట్ల ఆదాయంపై రూ.6,438.8 కోట్ల నికర నష్టాన్ని వొడాఫోన్ ఐడియా ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే నష్టం దాదాపు 1,438 కోట్లు పెరిగింది. ఏజీఆర్ బకాయిల కేటాయింపులు, నిర్వహణ ఖర్చులు పెరగడం, ఆస్తుల తరుగుదల మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం, లాభాలకు గండి కొట్టాయి.

## జీఎంఆర్ ఇన్‌ఫ్రా నష్టం రూ.281 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి జీఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నష్టం తగ్గింది. ఏడాది క్రితం ఇదేకాలంతో పోలిస్తే 2019 డిసెంబరు త్రైమాసికానికి ఏకీకృత ప్రాతిపదికన నష్టం రూ.561 కోట్ల నుంచి రూ.281 కోట్లకు పరిమితమైంది. మొత్తం ఆదాయం రూ.2,119.87 కోట్ల నుంచి రూ.2,297.65 కోట్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలలకు రూ.6,668 కోట్ల ఆదాయంపై రూ.1,075 కోట్ల నష్టాన్ని చవిచూసింది. డిసెంబరుతో ముగిసిన మూడు నెలలకు హైదరాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల రద్దీ ఏడాది క్రితంతో పోలిస్తే 55 లక్షల నుంచి 59 లక్షల ప్రయాణికులకు పెరిగింది. 9 శాతం వృద్ధి నమోదైంది. నాన్ ఏరో ఆదాయం 20 శాతం వృద్ధితో రూ.143 కోట్ల నుంచి రూ.171 కోట్లకు చేరింది. సమీక్ష త్రైమాసికానికి ఈ విమానాశ్రయం నగదు లాభం రూ.231 కోట్ల నుంచి రూ.241 కోట్లకు చేరింది.

### రూ.150 కోట్లతో ఎన్ఏసీఎల్ కొత్త యూనిట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): విస్తరణలో భాగంగా వివిధ రకాల రసాయనాల తయారీకి గుజరాత్‌లో తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఎన్ఏసీఎల్ (గతంలో నాగార్జునా అగ్రికెమ్) నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేక అనుబంధ సంస్థను ఏర్పాటు చేయనుంది. రూ.150 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ప్రాజెక్టును చేపట్టనున్నట్లు కంపెనీ వెల్లడించింది. వ్యవసాయ రసాయనాలతోపాటు వివిధ రకాల రసాయనాలను ఇక్కడ తయారు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని పైడిభీమవరంలో చేపట్టిన కొత్త ప్రాజెక్టు కోసం కూడా ప్రత్యేక అనుబంధ కంపెనీని ఎన్ఏసీఎల్ ఏర్పాటు చేస్తోంది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ ఆదాయం 19 శాతం పెరిగి రూ.201.59 కోట్ల నుంచి రూ.240.55 కోట్లకు చేరింది. నికర లాభం రూ.1.45 కోట్ల నుంచి రూ.3.09 కోట్లకు చేరింది.

### అపోలో హాస్పిటల్స్ డివిడెండ్ 65%

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వాటాదారులకు అపోలో హాస్పిటల్స్ రూ.5 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.3.25 (65%) మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. డివిడెండ్ చెల్లింపునకు ఫిబ్రవరి 26 రికార్డు తేదీ. ఏకీకృత ప్రాతిపదికన డిసెంబరుతో ముగిసిన మూడు నెలలకు అపోలో హాస్పిటల్స్ రూ.89.95 కోట్ల నికర లాభం ప్రకటించింది. ఏడాది క్రితం ఇదే కాలం లాభం రూ.49.87 కోట్లతో పోలిస్తే 80 శాతం పెరిగింది. సమీక్ష త్రైమాసికానికి మొత్తం ఆదాయం రూ.2,507 కోట్ల నుంచి రూ.2,921 కోట్లకు పెరిగింది.

### బీపీసీఎల్ లాభం రూ.2,051 కోట్లు

న్యూఢిల్లీ : డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో బీపీసీఎల్‌కు బాగా కలిసొచ్చింది. ఈ కాలానికి కంపెనీ రూ.85,926.70 కోట్ల ఆదాయంపై రూ.2,051.43 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే లాభం మూడింతలు పెరిగింది. ఆదాయం స్వల్పంగా తగ్గినా నికర లాభం గణనీయంగా పెరగడం విశేషం.

## 12100 దిగువన బలహీనం

**టెక్ వ్యూ**

నిఫ్టీ మైనర్ అప్‌ట్రెండ్‌లో ప్రారంభమైనా గరిష్ఠ స్థాయి 12220 వద్ద నిలదొక్కుకోలేకపోయింది. తదుపరి ఏర్పడిన రియాక్షన్‌లో ఇంట్రాడే కరెక్షన్‌లో పడినా చివరిలో స్వల్ప రికవరీతో క్లోజయింది. మరో సారి కీలకమైన 20, 50 డీఎంఏల వద్ద పరీక్ష ఎదుర్కొంటోంది. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఈ స్థాయిల కన్నా పైన నిలదొక్కుకోవాలి. గత కొద్ది రోజుల్లో బలమైన రికవరీ సాధించి 600 పాయింట్లకు పైగా లాభపడినందు వల్ల ప్రస్తుత స్థాయిల్లో కన్సాలిడేషన్ ఏర్పడవలసి ఉంది.

శుక్రవారం స్థాయిలివే...

**నిరోధం : 12250 మద్దతు : 12100**

- కదలికలు పరిమితంగానే ఉన్నాయి. తదుపరి ఇంట్రాడే నిరోధం 12210. ప్రధాన నిరోధం 12250. ఇదే స్వల్పకాలిక అవరోధం. ఆ పైన నిలదొక్కుకున్నప్పుడే స్వల్పకాలిక అప్‌ట్రెండ్ మరింతగా కొనసాగుతుంది.
- ప్రధాన మద్దతు స్థాయి 12100. గతంలో ఏర్పడిన ఈ బాటమ్ వద్ద విఫలమైతే స్వల్పకాలిక బలహీనతలో పడుతుంది. స్వల్పకాలిక ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి.

■ వి.సుందర్ రాజా

## ప్రారంభ సెషన్ మెరుగు

**ఆస్ట్రో వ్యూ**

**తిథి :** మాఘ బహుళ షష్ఠి

**నక్షత్రం :** స్వాతి

**అప్రమత్తం :** ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్ర జాతకులు, వృశ్చిక, మీన రాశుల వారుఅప్రమత్తంగా ఉండాలి.

**ట్రెండ్ మార్పు వేళలు : 1.01**

**ధోరణి :** నిఫ్టీ ఫ్యూచర్స్ నిలకడగా ప్రారంభమై 10.20 వరకు అదే ధోరణిలో ట్రేడ్ కావచ్చు. ఆ తర్వాత 12 గంటల వరకు మెరుగ్గా నిలిచి తదుపరి 3.15 వరకు నిస్తేజంగా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

**ట్రేడింగ్ వ్యూహం :** నిఫ్టీ ఫ్యూచర్స్ 10.20 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 12 గంటల సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 12.15 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని 3.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

**నిరోధం : 12215, 12250**

**మద్దతు స్థాయిలు : 12135, 12100**

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

**గమనిక :** ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinancialastrologer.blogspot.in

# నేడు మళ్లీ ఢిల్లీకి జగన్

- హోం మంత్రి అమిత్ షాతో సమావేశం
- మండలి రద్దు, 3 రాజధానులే ఎజెండా!
- సొంత వ్యవహారాలకేనని విపక్షాల విమర్శలు

అమరావతి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం మళ్లీ ఢిల్లీ వెళ్లనున్నారు. బుధవారం అక్కడకు వెళ్లి ప్రధాని మోదీని కలిసి వచ్చిన ఆయన.. శుక్రవారం సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో సమావేశం కానున్నారు. ఉభయుల చర్చల్లో శాసనమండలి రద్దు, పాలన వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానుల ఏర్పాటే ప్రధాన ఎజెండా అని చెబుతున్నారు. కాగా.. ప్రధానిని కలిసినప్పుడు కూడా ఆయన ఈ రెండింటినీ ప్రస్తావించారు. ప్రత్యేక హోదా, పోలవరం, ఇతర సాయాల కోసం 11 అంశాలతో విజ్ఞాపన పత్రాన్ని సమర్పించిన సంగతి తెలిసిందే. వైసీపీ వర్గాల సమాచారం ప్రకారం.. మండలిని తక్షణమే ఎందుకు రద్దు చేయాల్సి వచ్చిందో మోదీకి సీఎం వివరించారు. ఆ సభలో రెండేళ్లలో తమకు సంపూర్ణ మెజారిటీ వచ్చే వీలున్నా.. తమ పార్టీ నేతలను సభ్యులుగా నియమించుకునే అవకాశం ఉన్నా.. వెంటనే రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పినట్లు తెలిసింది. ఈ అంశాలపై షాతో మాట్లాడాలని ప్రధాని సూచించినట్లు సమాచారం. తదనుగుణంగా అమిత్ షా అపాయింట్‌మెంట్‌ను జగన్ కోరారు. బుధ, గురువారాల్లో ఇతర కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నందున.. శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు అమిత్‌షా సమయమిచ్చారు. ప్రధానిని కలిసొచ్చి 48 గంటలు తిరగక ముందే.. అమిత్ షాతో జగన్ ప్రత్యేకంగా సమావేశం కానుండడంపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. తన సొంత వ్యవహారాల కోసమే షాను కలుస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.


పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఎమ్మెల్సీ కంతేటి సత్యనారాయణ రాజు మనవడి వివాహానికి హాజరైన సీఎం

### ఎన్డీఏలోకి వైసీపీ?

మరోవైపు.. ఎన్‌డీఏలో చేరికకు వైసీపీ సిద్ధమైందన్న ప్రచారమూ జోరందుకుంది. వైసీపీపీ నేత విజయసాయి రెడ్డికి కేంద్ర మంత్రి పదవి దక్కనుందని రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో షాను జగన్ కలవనుండడం ఆసక్తి కలిగిస్తోంది.

# 'హద్దు'మీరుతున్నారు!

- ఎడాపెడా విలీనాలు, పునర్విభజనలు
- ఈ ఉత్తర్వుల చెల్లుబాటు అనుమానమే!

అమరావతి/ కలికిరి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): కేంద్రం ఏమి చెప్పినా... రాజ్యాంగ సంస్థ ఆదేశించినా.. మా దారి మాదేనన్న ధోరణిలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ వ్యవహరిస్తోంది. జనాభాలెక్కల సేకరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీల సరిహద్దులు 2019 డిసెంబరు 31 నాటికి ఎలా ఉన్నాయో అలాగే ఉంచాలని రాజ్యాంగ సంస్థ జాతీయ సెన్సస్ రిజిస్ట్రార్ 2017 డిసెంబరు 22న రాష్ట్రాలన్నిటికీ లేఖలు రాసింది. కొత్త జిల్లాల ఏర్పాటు.. సరిహద్దుల మార్పు.. ఉన్న జిల్లాలను డీనోటిఫై చేయడం.. కొత్త మండలాల ఏర్పాటు.. ఇప్పటికే ఏర్పాటైన మండలాల సరిహద్దుల మార్పు.. మండలాల డీనోటిఫికేషన్.. ఉన్న గ్రామ పంచాయతీల విభజన లేక కలపడం.. ప్రస్తుత పట్టణాల పరిధి మార్చడం.. కొన్ని ప్రాంతాలను తొలగించడం.. కొత్త పట్టణాలకు నోటిఫికేషన్ ఇవ్వడం.. ప్రస్తుత పట్టణాలను డీనోటిఫై చేయడం.. జిల్లా, నగర, పట్టణ, మండల, గ్రామాల పేర్లు తొలగించడం.. ఇతర పరిధులు మార్చడం చేయరాదని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. పదేళ్లకోసారి జరిగే జాతీయ జనాభా వివరాల సేకరణ ప్రక్రియ నేపథ్యంలో ఈ సరిహద్దులన్నీ ఎలాంటి మార్పులకు అవకాశం లేకుండా 2019 డిసెంబరు 31 నాటికి ఉన్న విధంగా స్తంభింప చేయాలని (ఫ్రీజ్) స్పష్టం చేశారు. గత సెప్టెంబరు 6న సెన్సస్ డైరెక్టరు జనరల్ కూడా ఇదే విధమైన ముందస్తు సూచనలు చేస్తూ అప్పటి సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యానికి లేఖరాశారు. ఆవాస గృహాలకు సంబంధించిన సెన్సస్ సర్వే ఏప్రిల్-సెప్టెంబరు మధ్యలో జరుగనుందని పేర్కొన్నారు. ఆ తరువాత 2021 ఫిబ్రవరి 9 నుంచి 28 వరకూ జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని తెలిపారు. ఈ కారణంగా చట్ట ప్రకారం 2020 జనవరి 1నుంచి 2021 మార్చి 31వరకూ భౌగోళిక హద్దులు మార్చకుండా నోటిఫికేషన్ జారీచేయాలని అన్ని రాష్ట్రాలను కోరారు.

### ఉత్తర్వులిచ్చినా బేఖాతరు

తగిన చర్యల కోసం ఫ్రీజింగ్ ఉత్తర్వులను ప్రభుత్వం రెవెన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖలకు నిరుడు సెప్టెంబరు 27న పంపింది. అయినా జనవరి 1 నుంచి అన్ని జిల్లాల్లోనూ గ్రామ పంచాయతీల విభజనలు, లేదా విలీనాలకు ఉత్తర్వులు భారీ సంఖ్యలోనే జారీ అయ్యాయి. కేంద్ర సెన్సస్ అధికారులు జారీ చేసిన వేర్వేరు ఉత్తర్వులు బహిరంగం కావడంతో.. పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు జారీ చేసిన ఉత్తర్వులు ఎంతవరకు చెల్లుబాటవుతాయనేది అనుమానమేనని అధికార వర్గాలు చెబుతున్నాయి. కుప్పంలాంటి కొత్త పురపాలికలు కూడా జనవరి 1 తర్వాతే ఏర్పాటయ్యాయి. వీటన్నిటి పరిస్థితి ఎలా ఉంటుందన్న దానిపై చర్చ నడుస్తోంది. చిత్తూరు జిల్లాలో కూడా అనేక పంచాయతీల్లో విలీనమో, విభజనో చాలా చోట్ల జరిగింది. ఇందులో భౌగోళిక హద్దులు, పేర్ల మార్పిడి వంటి ఉత్తర్వులు జనవరి 1 తర్వాతే జారీ అయ్యాయి. ఈ జిల్లాలో ఇదివరకు 1,363 పంచాయతీలుండేవి. గతేడాది వీటికి అదనంగా 9 ట్రైబల్ ఏరియా పంచాయతీలను ఏర్పాటు చేశారు. నేడో రేపో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రానుందన్న ప్రచారాల నేపథ్యంలో జనవరిలో పెద్దఎత్తున పంచాయతీల పునర్విభజన చేపట్టారు. ఫలితంగా మొత్తం జిల్లాలో పంచాయతీల సంఖ్య 1,453కు పెరిగింది. మరి కొన్ని చోట్ల 2-3 పంచాయతీలను విలీనం చేయడంతో మొత్తమ్మీద గ్రామ పంచాయతీల సంఖ్య ప్రస్తుతానికి 1,405గా తేలింది. ఇవి కాకుండా ఇంకా 45 పంచాయతీలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి.

### త్వరలో మెగా డీఎస్సీ: మంత్రి సురేశ్

అనంతపురం, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహించనున్నట్టు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ తెలిపారు. అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రంలో ఆంగ్ల బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించామని, 1 నుంచి మూడో తరగతి వరకు ఇంటెన్సివ్ లెర్నింగ్, 4, 5 తరగతులకు బ్రిడ్జి కోర్సులు ప్రవేశపెడతామన్నారు. 'జగనన్న విద్యాకానుక' కింద విద్యార్థులకు త్వరలోనే కిట్లు పంపిణీ చేస్తామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని 43 వేల ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని అమలు చేస్తామని తెలిపారు.

## పై నుంచి ఆదేశాల్లేకుండానే జీవో 13 విడుదల!!

- 31న రాత్రివేళ జీవో జారీ
- ముందే జీవో ఇచ్చింది ఎవరు?
- సచివాలయంలో జోరుగా చర్చ

అమరావతి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి సచివాలయంలో ఉన్న విజిలెన్స్ కమిషన్, కమిషనరేట్ ఆఫ్ ఎంక్వైరీస్ కార్యాలయాలను తక్షణమే కర్నూలుకు తరలించాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని పేరుతో వచ్చిన జీవో నంబరు 13 వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. ఫైలుపై సీఎస్ సంతకం పెట్టకుండానే జీవోను విడుదల చేయడమే కాకుండా.. ముందుగా జీవో విడుదల చేసి.. తర్వాత తీరిగ్గా ఆదేశాలు జారీచేయాలని కింది స్థాయి అధికారులకు ఆదేశాలివ్వడం సంచలనంగా మారింది. ఏదైనా జీవో విడుదల చేయాలంటే ముందు కరెంటు ఫైలు, నోట్‌ఫైళ్లు ఆమోదం పొందాలి. వాటిపై కాంపిటెంట్ అథారిటీగా ఉన్న అధికారి సంతకం చేయాలి. ఆ మేరకు జీవో రూపంలో ఉత్తర్వులివ్వాలని ఉన్నతాధికారి నుంచి ఆదేశాలు అందాకే జీవోలు ఇస్తారు. జీవో 13 విషయంలో మాత్రం జనవరి 31న రాత్రి జీవో ఇచ్చారు. మర్నాడు సాయంత్రం 3.34 గంటలకు ఆదేశాలు జారీచేయాలని జీఏడీ, సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ నుంచి అసిస్టెంట్ సెక్రటరీకి ఆదేశాలందాయి. సీఎం కార్యాలయంలో జనరేట్ అయిన ఆ నోట్‌ఫైల్ జనవరి 29 రాత్రి 9.42 గంటలకు సీఎస్ నీలం సాహ్నికి చేరింది. దానిపై సీఎం సంతకం లేదు. 30వ తేదీ మధ్యాహ్నం 2.36 గంటలకు సీఎస్ నుంచి ఆ ఫైలు ప్రవీణ్ ప్రకాశ్‌కు చేరింది. ఆమె ఆ ఫైలుపై సంతకం కూడా చేయలేదు. ఒకటో తేదీన సాయంత్రం 3.34కి నోట్‌ఫైలుపై ప్రవీణ్ ప్రకాశ్ 'ప్లీజ్ ఇష్యూ ఆర్డర్స్' అని రాసి డిజిటల్ సంతకం పెట్టి అసిస్టెంట్ సెక్రటరీకి పంపారు. కానీ అంతకుముందు రోజు రాత్రే విజిలెన్స్ కమిషన్, కమిషనరేట్ ఆఫ్ ఎంక్వైరీస్ కార్యాలయాలను కర్నూలుకు తరలించాలని జీవో ఇచ్చేశారు. ఇది ఎవరిచ్చారు.. ఏ అధికారి లాగిన్ నుంచి విడుదలైందో తెలియరావడం లేదు. ఆదేశాల్లేకుండా ముందే జీవోలు విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమని సచివాలయ ఉద్యోగులు అంటున్నారు.

# రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదు

- వివేకా హత్య కేసుపై హైకోర్టులో సీనియర్ న్యాయవాదుల వాదన

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురై ఏడాది కావస్తున్నా ఇప్పటి వరకు ఈ కేసులో ఒక్క సాక్ష్యాన్ని కూడా పోలీసులు సంపాదించలేక పోయారని పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేనందున ఈ కేసును సీబీఐకి, లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సిట్‌కు అప్పగించినా, ఇప్పటి వరకు మూడు మార్లు సిట్‌ను ఏర్పాటు చేశారని...అందువల్ల, దర్యాప్తు సక్రమంగా సాగే అవకాశం లేదని పేర్కొన్నారు. వివేకా హత్య కేసును సీబీఐకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినా ఫలితం లేకపోయిందన్నారు. పోలీసుల దర్యాప్తు సక్రమంగా జరగడం లేదని భావించిన పక్షంలో కేసును హైకోర్టు సీబీఐకి అప్పగించవచ్చని గతంలో సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసిందని పేర్కొన్నారు. వివేకా హత్య కేసును సీబీఐకి గానీ, లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థకు గానీ ఇవ్వాలని కోరుతూ గతంలో వివేకా సతీమణి సౌభాగ్యమ్మ, నాటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్, టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అదేవిధంగా వివేకా కుమార్తె డాక్టర్ ఎన్.సునీత, అల్లుడు ఎన్.రాజశేఖర్‌రెడ్డి కూడా ఇదే భావన వ్యక్తం చేస్తూ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. వీటిపై గురువారం న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు ముందు విచారణ జరిగింది. సౌభాగ్యమ్మ, సునీతల తరపున హైకోర్టు సీనియర్ న్యాయవాది వీరారెడ్డి, ఆదినారాయణరెడ్డి, బీటెక్ రవిల తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆర్.బసంత్, సల్మాన్ ఖుర్షీద్, జగన్ తరపున వివేక్ వాదనలు వినిపించారు. విచారణ ప్రారంభంలోనే జగన్ తరపు న్యాయవాది వాదిస్తూ.. వివేకా హత్యకేసులో గత ప్రభుత్వం సరైన దర్యాప్తు చేయించకపోవడంతో సీబీఐకి ఇవ్వాలని అప్పట్లో జగన్ పిటిషన్ వేశారని, అయితే, ప్రస్తుతం దర్యాప్తు సక్రమంగా సాగుతున్నందున తమ పిటిషన్‌పై ఎలాంటి ఆదేశాలు అవసరం లేదన్నారు. ఆ మేరకు మెమోను న్యాయమూర్తికి అందించారు. కాగా, వివేకా హత్య కేసును దర్యాప్తు చేసేందుకు తమకెలాంటి అభ్యంతరం లేదని సీబీఐ స్పష్టం చేసింది.



### వారిపై కేసులు పెట్టలేదేం..?

సునీత తరపు సీనియర్ న్యాయవాది వీరారెడ్డి వాదిస్తూ వివేకా హత్య కేసులో అనేక అనుమానాలున్నాయన్నారు. అప్పట్లో ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ సీబీఐ విచారణ కోసం హైకోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. ఇప్పుడు అదే కేసును సీబీఐకి ఇవ్వాలని వివేకా కుమార్తె ఎన్నిమార్లు కోరినా పట్టించుకోవడం లేదన్నారు. వివేకా మృతదేహం బాత్రూంలో 8 అడుగుల మేర రక్తపు మడుగులో పడి ఉందని, కానీ మంచంపై ఎలాంటి రక్తపు మరకలు లేవన్నారు. అంటే ఎవరో ఆయన్ని బాత్రూంలోకి తీసుకెళ్లారని స్పష్టమవుతోందన్నారు. ఆ రోజు వివేకా మృతదేహం వద్దకు మొదటిగా చేరుకున్నది ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఒక్కరేనని, ఆయన తరువాతే ఒక్కొక్కరుగా బంధువులు వచ్చారని వివరించారు. అయితే ఎవ్వరూ హత్య జరిగిన ప్రదేశానికి రాకుండా తలుపులు మూసేశారని, ఆ సమయంలో అక్కడ ముగ్గురు వైద్యులు, పారా మెడికల్ స్టాఫ్, సీఐ, ఎస్సైతో పాటు మొత్తం 15 మంది ఉన్నారని తెలిపారు. వారంతా అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేసి, గాయాలకు బ్యాండేజ్ కట్టి, మృతదేహాన్ని బెడ్‌షీట్లో చుట్టి తొలిగా బెడ్‌పైకి, ఆ తరువాత ఆసుపత్రికి చేర్చారని తెలిపారు. అది హత్యేనని అందరికీ తెలిసే రక్తం శుభ్రం చేయించారని కోర్టుకు తెలిపారు. "మరి ఈ విషయంలో అందరిపైనా కేసులు పెట్టకుండా కేవలం ముగ్గురిపైనే ఎందుకు కేసు పెట్టారు? మృతదేహం వద్ద నాలుగు లైన్లతో లేఖ దొరికింది. అందులో వివేకా సంతకంగా చెబుతున్నది తెలుగులో ఉంది. ఆయన తెలుగులో సంతకం చేయరు. వివేకా సహాయకుడు శ్రీనివాస్‌రెడ్డి పులివెందుల సమీపంలోని ఓ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకునేటప్పుడు జగన్‌కు, అవినాష్‌రెడ్డి తండ్రికి లేఖలు రాసినట్లు చెబుతున్నారు. తన భార్యాపిల్లలకు డబ్బు సాయం చేయాలని ఆ లేఖల్లో ఉంది. అతను చనిపోవడానికి గల కారణాలను వీడియో తీసి పంపించాడు. ఆ వీడియోను ఏం చేశారు? ఆ లెటర్లు అతను రాసినవేనా? ఆయన నిజంగా డబ్బు సాయం కోరాడంటే ఈ హత్య కేసులో అతని పాత్ర ఏంటి? అతని ఊపిరితిత్తుల్లో, కడుపులో రక్తం చేరినట్లు పోస్టుమార్టం నివేదిక చెబుతోంది. పురుగుల మందు తాగితే రక్తం చేరదు. ఎవరో బలంగా కొట్టడం వల్లనే రక్తం చేరింది. శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య చేసుకున్నది నిజమే అయితే.. అందుకు కారణం వివేకాకేసు కారణంగానే కదా? మరి ఆ కేసును కూడా సిట్‌కే అప్పగించాలి. కానీ దర్యాప్తును స్థానిక పోలీసులకు ఎందుకు అప్పగించారు? ఇవన్నీ పలు అనుమానాలకు తావిస్తున్నాయి. అందువల్ల నిజం తేల్చేందుకు కేసును సీబీఐకి అప్పగించండి" అని న్యాయవాది వీరారెడ్డి అభ్యర్థించారు. కాగా, ఆదినారాయణరెడ్డి తరపు న్యాయవాది ఆర్.బసంత్ వాదిస్తూ, ఈ కేసులో అమాయకుల్ని ఇరికించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీటెక్ రవి తరపున సల్మాన్ ఖుర్షీద్ వాదనలు వినిపిస్తూ, "ఈ హత్య కేసులో బీటెక్ రవి కూడా సమన్లు పంపారు. ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేని రవికి రాజకీయ వైరంలో భాగంగానే ఈ సమన్లు పంపించారు" అని ఆరోపించారు. కాగా, ఏజీ వాదనలు వినేందుకు అనువుగా విచారణను ఈ నెల 20కి వాయిదా వేశారు.

## 48 గంటల్లో ధాన్యం చెల్లింపులేవీ?

- నెరవేరని సర్కారు హామీ.. 2 వారాలైనా రైతులకు అందని నగదు

అమరావతి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ధాన్యం సేకరణ కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే 48 గంటల్లోనే రైతుల ఖాతాలకు నగదు చెల్లిస్తామన్న ప్రభుత్వ హామీకి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ధాన్యం సేకరణ వేగంగానేఉన్నా.. రైతులకు చెల్లింపులు మాత్రం ఆలస్యంగా జరుగుతున్నాయి. రెండు వారాలుగా చెల్లింపులు నిలిచిపోవడంతో పౌరసరఫరాల కార్పొరేషన్‌కు ధాన్యం విక్రయించిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పౌరసరఫరా కార్పొరేషన్ సకాలంలో బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి రుణాలు సమీకరించుకోలేకపోవడం, ప్రభుత్వం నుంచి కూడా నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో బకాయిలు మరింత పేరుకుపోతున్నాయి. పౌరసరఫరాల కార్పొరేషన్ రాష్ట్రవ్యాప్తంగా 1698 కొనుగోలు కేంద్రాల ద్వారా 3,89,321మంది రైతుల నుంచి 39,87,010 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. దీని మొత్తం విలువ రూ.7251కోట్లు కాగా, ఇప్పటివరకూ రూ.5343 కోట్లు రైతులకు చెల్లించింది. మొదట్లో నిధుల చెల్లింపు సక్రమంగానే జరిగినా రెండు వారాలకు పైగా చెల్లింపులు నిలిచిపోయి బకాయిలు రూ.1900కోట్లకు చేరాయి. ఏటా ధాన్యం సేకరణకు పౌరసరఫరాల కార్పొరేషన్ ముందుగానే రుణాలు సమీకరించుకుంటుంది. కానీ ఈసారి రుణాలు సమీకరించడంలో వెనుకబడింది. తాజాగా నాబార్డు నుంచి రూ.వెయ్యి కోట్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వాటితోపాటు కేంద్రం నుంచి వచ్చే నిధులు కలిపితే ప్రస్తుత బకాయిలకు సరిపోతాయని భావిస్తున్నారు. కానీ భవిష్యత్తులో సేకరించే ధాన్యానికి నిధులు ఎలాగనేది ప్రశ్నార్థకంగా మారింది.

### కందులు, శనగ కొనుగోలుకు కేంద్రం ఓకే!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ఏపీలో ప్రస్తుత రబీ సీజన్‌లో ఉత్పత్తయిన కందులు, శనగ పంట ఉత్పత్తుల కొనుగోలుకు కేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తక్షణం 23,600 టన్నుల కొనుగోలుకు కేంద్రం అనుమతించగా, మొత్తం 80వేల టన్నులు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏపీ మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకేష్ హట్కార్ కేంద్ర ఎరువుల మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి ధర్మపాల్‌కు విన్నవించారు. వాటిని కూడా కొనుగోలు చేయాలని ప్రతిపాదనలు సమర్పించారు.

### బడ్జెట్‌లో అన్యాయంపై 17న ధర్నాలు: వామపక్షాలు

విజయవాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు ప్రజామద్దతు సమీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించింది. బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 17వ తేదీన అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించింది. రామాయపట్నం పోర్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేసింది. వామపక్షపార్టీల ఆధ్వర్యంలో గురువారం విజయవాడలోని ఎంబీ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రత్యేక హోదా, వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక ప్యాకేజీ, పోలవరానికి నిధులు, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, వాల్తేరు డివిజన్ తరలింపు తదితర సమస్యలను పరిష్కరించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సమావేశంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, ఏపీసీసీ అధికార ప్రతినిధి గంగాధర్ మాట్లాడారు.

### బాబూ బస్సుయాత్ర ఎందుకు: బొత్స

బొబ్బిలి, ఫిబ్రవరి 13: విపక్ష నేత చంద్రబాబు బస్సుయాత్ర ఎందుకు చేస్తున్నారో సమాధానం చెప్పాలని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. గురువారం విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. 13 జిల్లాలను సమాంతరంగా అభివృద్ధి చేస్తానని సీఎం జగన్ కృతనిశ్చయంతో ఉంటే, చంద్రబాబు అడ్డుకుంటున్నారని విమర్శించారు.

### మోదీ-జగన్ భేటీపై దుష్ప్రచారం: కన్నబాబు

సర్పవరం జంక్షన్(కాకినాడ), ఫిబ్రవరి 13: ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి జగన్‌ల భేటీపై దుష్ప్రచారం తగదని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కురసాల కన్నబాబు టీడీపీపై మండిపడ్డారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా కాకినాడ వైద్యనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ పనులు తదితరాలపై ప్రధానితో సీఎం ఏకాంతంగా 100 నిమిషాలకుపైగా చర్చించారన్నారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు మెరుగవుతాయనే భయంతోనే టీడీపీకి రాద్ధాంతం సృష్టిస్తోందని మండిపడ్డారు. మోదీ సీఎంకు అక్షింతలు వేశారని సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు పేర్కొనడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.


కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో పవన్ రోడ్‌షో



## ఓడినా.. మీ కన్నీళ్లకు అండగా ఉంటా

- దళారుల మధ్య వ్యవస్థ చిక్కుకుంది.. 2 వారాల్లో చేనేత సమస్యలపై రౌండ్‌టేబుల్
- జీ+3 ఇళ్లూ ఇవ్వరు.. డబ్బూ వెనక్కివ్వరా?.. కేంద్ర నిధుల వినియోగంలో వైఫల్యం
- కేంద్రం దృష్టికి తీసుకెళ్తా.. మీ కష్టాలకు కాపు కాస్తా.. కర్నూలు పర్యటనలో పవన్

కర్నూలు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో జనసేన పార్టీ ఓడినా.. ప్రజల కన్నీళ్లు, కష్టాలకు అండగా ఉండడానికే ప్రజల్లో పర్యటిస్తున్నానని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రెండు రోజుల కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా చివరి రోజైన గురువారం కర్నూలు నగర శివారులోని జీ+3 ప్రభుత్వ నివాసాలు, సగంలో నిలిచిన జోహరాపురం బ్రిడ్జి నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మిగనూరుకు వెళ్లిన పవన్... అక్కడ చేనేత కార్మికుల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం దళారుల మధ్య వ్యవస్థ చిక్కుకుపోయిందన్నారు. చేనేతకారుల కష్టానికి తగిన ఫలితం దక్కేవరకూ జనసేన అండగా ఉంటుందని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేతకారులను ప్రాంతాల వారీగా ఆహ్వానించి సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామన్నారు. త్వరలోనే కేంద్రంతో సంప్రదించి తగు పరిష్కార మార్గం చూపుతామని, ఇందుకుగానూ రెండు వారాల గడువు ఇవ్వాలని పవన్ కోరారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలు, భయాలకు లొంగినందుకే ప్రజలు కష్టాలపాలు కావాల్సివచ్చిందన్నారు. కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయన్న కారణంతో పింఛన్లను నిలిపివేసే ప్రక్రియను వెనక్కు తీసుకోవాలని పవన్ డిమాండ్ చేశారు.

### పాతవి వదిలేసి.. కొత్త పథకాలా?

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గత ప్రభుత్వం చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఎందుకు అందించలేకపోతున్నారని పవన్ ప్రశ్నించారు. కొనసాగుతున్న వాటిని పూర్తి చేయకుండా మళ్లీ అధికారంలోకి రావాలనే తపనతో కొత్త పథకాలను అమలు చేస్తున్నారని వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కేంద్రం ఇస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. లబ్ధిదారులు అధికారులను ఆశ్రయిస్తే గత ప్రభుత్వానికి మీరు చెల్లించారు మాకేమీ సంబంధం లేదని చెబుతారా? ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ ఇలా గృహనిర్మాణ పథకాల పేరుతో రూ.కోట్లు దుర్వినియోగం చేస్తున్నారు. జీ+3 ఇళ్ల లబ్ధిదారులకు ఇవ్వకుండా మళ్లీ ఉగాదికి పేదలందరికీ ఇళ్ల పట్టాలు అంటున్నారు' అని విమర్శించారు. ఈ పర్యటనలో పవన్ వెంట బీజేపీ నేత పార్థసారథి ఉన్నారు.

## సీబీఐ విచారణకు జంకెందుకు?: బుద్దా

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): 'వారం రోజుల్లో కేసులు ఛేదించే దమ్మున్న ప్రభుత్వం అని డప్పు కొట్టుకుంటున్న వారు సొంత బాబాయ్ హత్య కేసును 9 నెలలైనా ఎందుకు ఛేదించలేకపోతున్నారు? ఇంతకీ బాబాయ్‌ని చంపిందెవరు? బాబాయ్ హత్య వెనుక ఉన్న కుట్ర ఏంటీ? రాష్ట్రాన్ని వేధిస్తున్న ఈ ప్రశ్నకు సమాధానం ఎప్పుడు?'.. అని టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల ముందు సీబీఐ విచారణ కోరిన వ్యక్తులు ఇప్పుడెందుకు భయపడుతున్నారు? ప్రభుత్వంపై నమ్మకం లేదంటూ సొంత చెల్లి కోర్టు మెట్లు ఎక్కడం వెనుక మర్మం ఏమిటీ?... అంటూ గురువారం ట్విటర్ వేదికగా ప్రశ్నలు కురిపించారు.

### మీ ఆస్తుల సంపాదన ఎలాగో చెప్పండి? వర్ల

'మీ నివాసశైలిని చూస్తే.. మీరు, మీ నాయకులు నిజాయితీపరులు కాదని, మీకు విశ్వసనీయత లేదని స్పష్టమవుతోంది. అలా కాకపోతే... మీ ఆస్తుల సంపాదన ఎలానో, ఏమిటో తెలియజేయండి' అని వైసీపీ ఎంపీ విజయసాయిని ఉద్దేశించి టీడీపీనేత వర్ల రామయ్య ట్వీట్ చేశారు.

# ఆయన ఉన్నారుగా!

## 9 నెలలుగా ప్రభుత్వంలో ఇదేమాట

- సీఎం 'టాస్క్'లన్నీ విజయకుమార్‌కే
- రాగానే కీలక మున్సిపల్ బాధ్యతలు
- ఇంతలోనే ప్లానింగ్ విభాగం పగ్గాలు
- సీఆర్డీయే ప్రాంత పరిధి కుదింపు, రాజధానుల సన్నాహంలో కీలకమిదే
- జగన్ సొంత ప్రాంతం పులివెందుల అభివృద్ధిపైనా పర్యవేక్షణ ఆయనకే
- మంగళగిరి,తాడేపల్లికూడా ఆ చేతికే
- ఫలితమిస్తున్న 'సీఎం స్తుతి పాఠాలు'!?
- ప్రభుత్వ వర్గాల్లో ప్రస్తుతం ఇదే చర్చ



అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): విజయ్‌కుమార్... ఆయనో ఐఏఎస్ అధికారి! ఇది కొన్ని నెలల క్రితం దాకా రాష్ట్ర ప్రభుత్వ అధికార వర్గాల్లో ఉన్న సాధారణ అభిప్రాయం. మరి ఇప్పుడో! విజయకుమార్.. అన్నీ ఆయనే! జేఎస్ఆర్‌కేఆర్ విజయకుమార్ పనితీరో లేక వ్యతిరేకంగా వచ్చిన అభియోగాల వల్లనో తెలియదు కానీ కొద్ది నెలల క్రితం వరకూ ఆయన పేరు అంతగా వినిపించేదీ కాదు. ప్రసార మాధ్యమాల్లో కూడా చాలా అరుదుగా తప్ప కనిపించేవారూ కాదు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది! అప్పటివరకూ 'లూప్ లైన్'లో ఉన్న ఆ అధికారి కోసం రాష్ట్రంలోని కీలక పోస్టులు వరుస కడుతున్నాయి! ఒక దశలో ఒక్క 'ఫోకల్ పోస్ట్' దక్కితే చాలుననుకున్న ఆయనను 'కీ' పోస్టులు వెతుక్కుంటూ వస్తున్నాయి! ఆయన వ్యవహారసరళి, పనితీరును దగ్గర్నుండి చూసిన ఐఏఎస్‌లు సహా ఇతర అధికారులు, ఉద్యోగులు ఈ పరిణామంతో విస్తుపోతున్నారట! వివిధ సందర్భాల్లో ప్రభుత్వ పెద్దలను ప్రత్యేకించి ముఖ్యమంత్రిని ఆకాశానికెత్తేస్తూ చేసిన 'స్తుతిపాఠాలే' ఆయన స్థితిని మార్చివేశాయని పలువురు అభిప్రాయపడుతున్నారు! గతేడాది వార్డు కార్యదర్శులకు నియామక పత్రాలను అందజేసేందుకు విజయవాడలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో, వేలాదిమంది సమక్షంలో సీఎంను 'దేవుని బిడ్డ'గా సంబోధిస్తూ చేసిన ప్రసంగం హైలైట్ అంటున్నారు!

### వద్దంటే పోస్టులు..

విజయ్‌కుమార్ గ్రూప్-1కు ఎంపికై, కాలక్రమంలో ఐఏఎస్ అయ్యారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని జిల్లాలకు కలెక్టర్‌గా వ్యవహరించడంతోపాటు వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పని చేశారు. అయితే అత్యధిక స్థానాల్లో ఆయన సగర్వంగా చెప్పుకోదగిన ఘనతలు స్వల్పమేనంటారు. ఫలితంగా గత ప్రభుత్వ హయాంలో ఆయనను అంతగా ప్రాధాన్యం లేని పోస్టింగులకే పరిమితం చేశారు. అలాంటిది రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే.. ఆయనను రాష్ట్ర పురపాలక శాఖ డైరెక్టర్ అండ్ కమిషనర్(డీఎంఏ)గా నియమించారు. రాష్ట్రంలోని 110 పట్టణ స్థానిక సంస్థలపై ఆయనే పర్యవేక్షణాధికారి. అయినా ఆ హోదాకు తగిన సామర్థ్యం ఆయనలో పూజ్యం అని ఆ శాఖ వర్గాలే అంటున్నాయి. పురపాలకశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నిర్వహించిన పలు సమీక్షలు, సమావేశాల్లో విజయకుమార్ పనితీరుపై అసహనాన్ని వ్యక్తం చేయడాన్ని గుర్తు చేస్తున్నాయి. ఇంతలోనే డీఎంఏ బాధ్యతలకు అదనంగా అతి కీలకమైన రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమానాభివృద్ధికి తోడ్పడే ప్రణాళికలను రచించడమే కాకుండా అవి సక్రమంగా అమలయ్యేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించడంలోనూ అంతగా సఫలీకృతులు కాలేకపోతున్నారన్న విమర్శలు పలు వర్గాల నుంచి వినవస్తున్నాయి. అయితే.. రాష్ట్ర సమగ్రాభ్యున్నతి కోసమంటూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్(బీసీజీ) గత నెలలో సమర్పించిన భారీ నివేదికను కేవలం కొద్ది గంటల్లోనే ఆమూలాగ్రం చదివేసి, ఆకళింపు చేసుకుని, సవివరంగా ప్రసార మాధ్యమాలకు (ప్రభుత్వం కోరుకుంటున్న విధంగా) తెలియజేసిన 'వైనం' మాత్రం ఇక్కడ గమనార్హం!

ఇక ప్రస్తుతానికొస్తే.. ముఖ్యమంత్రి సొంత ప్రాంతం పులివెందులతోపాటు, మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం విజయకుమార్‌ను నియమించింది! పులివెందుల పురపాలక సంఘాన్ని వందలాది కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. అందువల్లనే రాష్ట్రంలోని ఇతర పట్టణ స్థానిక సంస్థలకు నిధులు అరకొరగా మాత్రమే దక్కుతున్న తరుణంలోనూ పులివెందులపై నిధుల వర్షం కురుస్తుండడం చూస్తున్నాం. తాజాగా దీనితోపాటు గుంటూరు జిల్లాలో, అమరావతికి చేరువలో ఉన్న మంగళగిరి, తాడేపల్లి పురపాలక సంఘాలనూ భారీఎత్తున అభివృద్ధి పరచాలన్న సీఎం నిర్ణయంతో వాటికీ మహర్దశ పట్టినట్లయింది. సాధారణంగానైతే ఆయా పట్టణాల్లో చేపట్టదలచిన పథకాల దృష్ట్యా ఒక్కొక్కదానికి ఒక్కొక్క స్పెషల్ ఆఫీసర్ అవసరమవుతారు. కానీ ప్రభుత్వం వీటిని తీర్చిదిద్దే పనిని విజయ్‌కుమార్‌కే అప్పగించింది.

### ఆయన చేతికే 'కీ'

పరిపాలనా వికేంద్రీకరణ పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన మూడు రాజధానులకు సన్నాహాలపాటు సీఆర్డీయేను కుదించే ప్రక్రియ ప్రస్తుతం చురుగ్గా సాగుతోంది. డీఎంఏగా, ప్లానింగ్ విభాగపు ఉన్నతాధికారిపాత్ర కీలకం. ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న పట్టణ వార్డు సచివాలయాల వ్యవస్థ వేళ్లూనుకునేలా చేయడంలోనూ, త్వరలోనే జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సక్రమ నిర్వహణలోనూ పోషించాల్సిన భూమిక అత్యంత ముఖ్యమైంది. అయినప్పటికీ.. అలనాటి సవ్యసాచినే తలదన్నేలా ఒకటికి మిక్కిలి విధుల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం విజయ్‌కుమార్‌పైనే ఉంచడం ప్రభుత్వ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## రైతుల మాక్ అసెంబ్లీ

అసైన్డ్ రైతులు, రైతుకూలీలు తుళ్లూరులో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. సీఎం జగన్ పాత్రను నాగేశ్వరరావు, విపక్ష నేత చంద్రబాబు పాత్రను సుబ్బారావు, స్పీకర్ తమ్మినేని పాత్రను సారంగం, మంత్రులు బొత్స పాత్రను సునీల్, కొడాలి నాని పాత్రను వెంకటేశ్వరావు, ప్రతిపక్షనేతలు అచ్చెన్నగా రోశయ్య, రామానాయుడుగా అనిల్ హావభావాలు ప్రదర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా, ఎమ్మెల్యే రోజా పాత్రలు కూడా వేసి నిరసన తెలిపారు. పోలీసులు రంగప్రవేశం చేసి అడ్డుకున్నారు.



# క్వారీలపై కొరడా

(మొదటి పేజీ తరువాయి)

మొత్తానికన్నా ఈ జరిమానాలే అనేక రెట్లు ఎక్కువగా ఉండటం గ్రానైట్ వ్యాపారాలను బెంబేలెత్తిస్తోంది. దీంతో అధికారులు పిలుస్తున్నా.. జరిమానా నోటీసులు తీసుకోవడానికి వారంతా జంకుతున్నారు. ప్రకాశం జిల్లాలో గ్రానైట్ వ్యాపారం చేస్తున్న టీడీపీ నేతలకు, వారి కుటుంబాలకు అందించడానికి కూడా నోటీసులు సిద్ధమయినట్టు తెలుస్తోంది. ఇందులో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరు నేతలపై వైసీపీ నేతల 'ఆకర్ష'లు, ఆర్థికంగా దెబ్బతీసేలా ఇప్పటికే వరుస దాడుల పరంపర రీత్యా రాజకీయ ప్రత్యర్థులను కావాలనే ప్రభుత్వం టార్గెట్ చేస్తున్నదన్న అభిప్రాయం బలపడుతోంది. ప్రకాశం జిల్లాలో 35 గెలాక్సీ గ్రానైట్ క్వారీల్లో 'అక్రమాలు' జరిగినట్టు గుర్తించి, వాటి యజమానాలకు నోటీసులు జారీ చేశారు. గ్రానైట్ క్వారీల్లో పేరొందిన పెరల్ కంపెనీకి రూ.200 కోట్ల మేర జరిమానా విధించినట్లు సమాచారం. రూ. 1200 కోట్లుదాకా ఈ సంస్థలన్నింటిపై బాదేశారు. రాయల్టీ 15శాతం పెంచుతూ గనులు, భూగర్భశాఖ అధికారులు ఉత్తర్వులు ఇచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే.. ఈ నోటీసులు అందడం గమనార్హం! అయితే, ఈ విడతలో శిద్దా, గొట్టిపాటి కంపెనీలు లేవు. రేపో, మాపో మరికొందరికి నోటీసులు ఇవ్వడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. బల్లికురవ, గురిజేపల్లిలోని బ్లాక్ గ్రానైట్ క్వారీలకు మలి విడతలో జరిమానాలు విధిస్తూ నోటీసులు ఇవ్వబోతున్నట్లు తెలిసింది. అత్యంత విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. శిద్ధా రాఘవరావు నిర్వహిస్తున్నవాటితోపాటు బంధువులు, సన్నిహితులవి, అనుబంధంగా మరికొందరు కలిసి చేస్తున్నవి కలిపి మొత్తం 33 క్వారీలను అధికారులు గుర్తించారు. బల్లికురవలో గొట్టిపాటి రవికుమార్ క్వారీలకు నోటీసులు సిద్ధమయ్యాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గెలాక్సీ గ్రానైట్ చీమకుర్తి ప్రాంతంలోనే దొరుకుతుంది. గ్రానైట్ రాయల్టీని 15శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండురోజుల కిందట ఆ ఉత్తర్వులు జారీ కాగా గురువారం సాయంత్రానికి యజమానులకు జారీ చేయాల్సిన జరిమానా నోటీసులు జిల్లాలోని మైనింగ్ అధికారులకు అందాయి. వీటిని వచ్చి తీసుకోవాలని 35క్వారీల యజమానులకు జిల్లా గనుల అధికారులు సమాచారం ఇచ్చారు.

### వస్తారా.. మేమే రావాలా..

నోటీసులు తీసుకోవాలని మైనింగ్ ఏడీ కార్యాలయం నుంచి ఫోన్‌లు వెళుతుండటంతో, కొన్ని క్వారీల యజమానులు ఫోన్‌లు స్విచ్ఛాఫ్ చేసి అందుబాటులో లేకుండా పోయారు. దీంతో శుక్రవారం నోటీసులు తీసుకుని వెళ్లి క్వారీలకు నేరుగా ఇవ్వాలని అధికారులు నిర్ణయించుకున్నారు. అయితే ఇప్పటికి వచ్చిన 35నోటీసుల్లో అధికారపార్టీతో సంబంధాలున్న కొంతమంది ప్రముఖుల క్వారీలు లేవని తెలుస్తుంది. ఇవన్నీ చీమకుర్తి ప్రాంతంలో గెలాక్సీ గ్రానైట్ వెలికితీసే క్వారీలే! ఇక.. బల్లికురవ, గురిజేపల్లి ప్రాంతాల్లో బ్లాక్ గ్రానైట్ నిక్షేపాలను భారీగా వెలికితీస్తారు. ఆ రెండు ప్రాంతాల్లో 30కిపైగా క్వారీలు ఉన్నాయి. ఈ క్వారీలకు కూడా శుక్ర, శనివారాల్లో నోటీసులు జారీచేయబోతున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. గొట్టిపాటి, ఆయన బంధువులు, సన్నిహితుల కంపెనీలు ఇక్కడే ఉన్నాయి. గొట్టిపాటిని టార్గెట్‌గా చేసుకుని ఇప్పటికే ఆయన క్వారీల్లో పలుమార్లు తనిఖీలు నిర్వహించారు. దరిమిలా ఆ సంస్థలకు కూడా వందల కోట్ల జరిమానాలు విధించే నోటీసులు రాబోతున్నట్లు సమాచారం. 'తనిఖీల్లో వెల్లడైన అక్రమాలు, లోపాల ఆధారంగా పక్షపాతం లేకుండా ఈ నోటీసులు ఇస్తున్నాం. వాటిని తీసుకోవడానికి రావాల్సిందిగా ఆ సంస్థలకు సమాచారం ఇస్తున్నాం. వారు వచ్చి తీసుకోకపోతే నేరుగా క్వారీలకు వెళ్లి మేమే ఇస్తాం. బల్లికురవ, గురిజేపల్లి ప్రాంతాల్లో క్వారీయింగ్ చేస్తున్న సంస్థలకు శుక్రవారం నోటీసులు అందుతాయి' అని గనులు, భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జగన్నాథరావు వెల్లడించారు.

# రాజధాని నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే

- జగన్ ప్రభుత్వం ఒక్కలేఖ కూడా రాయలేదు
- భూదందా కోసమే 'మూడు' రాగాలు
- అమరావతి కొనసాగింపే మా ఆకాంక్ష: సునీల్ దేవదర్

గుడివాడ, ఫిబ్రవరి 13: 'రాజధానిగా అమరావతినే కొనసాగించాలని రాష్ట్ర బీజేపీ కోరుకుంటోంది. రాజధాని నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వ ప్రమేయం ఉండదు. మూడు రాజధానుల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి జగన్ ప్రభుత్వం ఇంతవరకూ ఒక్క లేఖ కూడా పంపలేదు. జగన్‌కు ఉత్తరాంధ్ర, రాయలసీమ మీద ప్రేమ లేదు. అమరావతిలో అవినీతి చేయడానికి ఏమీ మిగలలేదని భూ దందా చేయడానికే రాజధానిని విశాఖకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్క రాజధాని కూడా కట్టలేని వారు మూడు రాజధానులు ఎలా కడతారు?' అని బీజేపీ ఏపీ బాధ్యుడు సునీల్ దేవదర్ ప్రశ్నించారు. గురువారం గుడివాడలోని ఘంటసాల గ్రాండియర్ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన బందరు పార్లమెంటరీ పార్టీ (తూర్పు కృష్ణా జిల్లా) బీజేపీ అధ్యక్షుడిగా మట్టా ప్రసాద్ ప్రమాణస్వీకారానికి విచ్చేసిన ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రాజధాని తరలింపునకు ఒకరకంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఒక కారణమని విమర్శించారు. ఆయన తాత్కాలిక నిర్మాణాలు అని అనడంతోనే సమస్య వచ్చిందని పేర్కొన్నారు. బూత్‌స్థాయిలో పార్టీని పటిష్ఠం చేయడానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఐదేళ్లలో చంద్రబాబు రూ.2.50 లక్షల కోట్లు అప్పు చేస్తే జగన్ ఆరు నెలల్లోనే రూ.50వేల కోట్లు అప్పులు చేశాడని దుయ్యబట్టారు. అప్పుల భారంతో రాష్ట్రం కుదేలైందని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### 'మూడు'తో ప్రజల మధ్య చిచ్చు: సత్యకుమార్

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 13: మూడు రాజధానుల పేరుతో ప్రజల్లో చిచ్చుపెట్టడం తగదని బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ హితవు పలికారు. రాష్ట్రానికి మధ్యలో ఉన్నందున అమరావతిలోనే రాజధానిగా కొనసాగించాలని స్పష్టం చేశారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో గురువారం బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికార వికేంద్రీకరణను పక్కనపెట్టి అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలని హితవు పలికారు. సరైన ప్రణాళిక లేకుండా తొందరపాటు నిర్ణయాలతో రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే వైసీపీ ప్రభుత్వం బస్సు, విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. డీజిల్, పెట్రోలుపై సెస్ విధించడంవల్ల ప్రజలపై భారం పడుతోందన్నారు. 'అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందంటున్న ప్రభుత్వం విచారణ జరిపి ఎందుకు చర్యలు తీసుకోదు? ఇన్‌సైడర్ ట్రేడింగ్ కోసం వైసీపీ నాయకులు విశాఖపట్నం వెళ్లారా?' అని ప్రశ్నించారు. టీడీపీ, వైసీపీ పరస్పరం దుమ్మెత్తిపోసుకుంటూ ప్రజల సమస్యలను గాలికొదిలేశాయని ధ్వజమెత్తారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నా, వైసీపీ నాయకులు రెవెన్యూ లోటు అంటూ కాలం చెల్లినపాట పాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజావ్యతిరేక నిర్ణయాలు ప్రజలకు శాపంగా మారాయన్నారు. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. సీఏఏను లోక్‌సభలో సమర్థించి రాష్ట్రంలో వ్యతిరేకించడం తగదన్నారు.


తుళ్లూరులో దీక్ష చేస్తున్న దళిత రైతులు


మందడంలో రాస్తారోకో చేస్తున్న రైతులు

## కులం పేరుతో

# కూలదోస్తారా?

- మేమూ ఇక్కడి వాళ్లమే..
- అమరావతిలో దళిత రైతుల నినాదాలు
- 'జీవో 41' రద్దు చేయాలని డిమాండ్
- తుళ్లూరులో దళిత రైతు కూలీల ర్యాలీ
- వేడుకల్లో 'సేవ్ అమరావతి' ప్లకార్డులు

గుంటూరు, తుళ్లూరు, మంగళగిరి, తాడికొండ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తుళ్లూరులో అమరాతి ప్రాంత 151 మంది దళిత అసైన్డ్ రైతులు గురువారం 12 గంటల పాటు నిరాహారదీక్ష చేపట్టారు. 151 మంది వైసీపీ ఎమ్మెల్యేలకు కనువిప్పు కలగాలని వేడుకున్నారు. ఒక సామాజిక వర్గం పేరు చెప్పి అమరావతిపై ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సంబందించిన అసైన్డ్ రైతులు, రైతు కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కూడా ఈ మట్టికి చెందినవారమేనని, తమ జీవితాలు ఈ భూమితోనే ముడిపడి ఉన్నాయని నినదించారు. అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం మాట తప్పిందన్నారు. జీవో 41, 316లను సవరించి అసైన్డ్ రైతులకు రిజిస్ట్రేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. "రైతులకు, మాకు మధ్య చిచ్చుపెట్టడానికి అగ్రిమెంట్‌లో ఉన్న దానికంటే 500 గజాలు ఎక్కువ ఇస్తామంటున్నారు. అమ్ముకునే అధికారం లేకుండా ఎన్ని గజాలు ఇస్తే ఉపయోగం ఏమిటి" అని నిలదీశారు. ఇక్కడ తమ కోసం గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను ఇవ్వకుండా ఈ ప్రాంతంలో వేరే పేదలకు భూమివ్వడం కుట్ర కాదా? అని ప్రశ్నించారు. కాగా, రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన ఆందోళనలు గురువారానికి 58వ రోజుకు చేరాయి. తుళ్లూరు, మందడం తదితర ప్రాంతాల్లో రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. మహిళలు 'జై అమరావతి' అని చేతులకు గోరింటాకుగా పెట్టుకొని నిరసన తెలిపారు.

- అమరావతి కోసం రైతులు చేపట్టిన దీక్షకు ఓయూ విద్యార్థులు మద్దతు తెలిపారు. త్వరలో ఏపీ విద్యార్థి సంఘాలను కలుపుకొని బస్సు యాత్ర నిర్వహిస్తామని తెలిపారు. జేఏసీ ఆధ్వర్యంలో పెనుమాకలో జరుగుతున్న కార్యక్రమాలు గురువారం 58వ రోజుకు చేరుకున్నాయి.
- తెలంగాణ రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షుడు ప్రసాద్, దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు రైతులకు సంఘీభావం తెలిపారు.

### దీక్షా శిబిరంపైకి మద్యం బాటిల్

కృష్ణాయపాలెంలో ఆందోళన చేస్తున్న రైతుల శిబిరంపై ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మద్యం సీసాను విసిరేశాడు. దీంతో ఆగ్రహించిన రైతులు, గ్రామస్థులు బస్సును నిలిపివేసి అతనిని పట్టుకున్నారు. డీఎస్పీ వీరారెడ్డి వచ్చి బాటిల్ విసిరిన చెన్నా శ్రీనివాస్‌రెడ్డి అదుపులోకి తీసుకున్నారు. శ్రీనివాసరెడ్డి వైసీపీ సానుభూతిపరుడిగా తెలుస్తోంది. కాగా, "ఈ రోజు మందు సీసా విసిరారు... రేపు యాసిడ్ సీసా విసురుతారు. మాకు రక్షణ లేదా" అని రైతులు ప్రశ్నించారు. పోలీసులు కల్పించుకొని వారికి సర్దిచెప్పి పంపేశారు.

### రైతులకు ఎన్నారైల సంఘీభావం

పెనమలూరు: అమెరికాకు చెందిన ఎన్నారైలు అమరావతి రైతులకు విరాళం ప్రకటించడంతో పాటు నూతన వస్త్ర బహూకరణ వేడుకలో అమరావతిని సాధిద్దాం, అభివృద్ధి వైపు అడుగేద్దామంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. గురువారం విజయవాడ సమీపంలోని కానూరులో ఎన్నారై యార్లగడ్డ మధుకర బాల గోపాల్ కుమారుడు, కుమార్తెలకు నూతన వస్త్ర బహూకరణ నిర్వహించారు. వచ్చిన కానుకలతో పాటు ఎన్నారైలు స్వప్న, అమయ్ కృష్ణ, అమితలు కొంత నగదును జోడించి రూ.2 లక్షలు విరాళంగా ప్రకటించారు.


తుళ్లూరు దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

## ప్రజాస్వామ్య విలువల రక్షణకు ఢిల్లీ వెళ్తాం

### టీడీపీ ఎమ్మెల్సీల ప్రకటన

మంగళగిరి, ఫిబ్రవరి 13: అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించలేదన్న అక్కసుతోనే రాజకీయ కక్ష కొద్దీ ముఖ్యమంత్రి జగన్ శాసనమండలిని రద్దు చేయాలనుకుంటున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు అన్నారు. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు కలిసి వచ్చే ఇతర పార్టీల సభ్యులను కూడా కలుపుకొని ఢిల్లీ వెళ్తామని చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం సహచర ఎమ్మెల్సీలు ఏఎస్ రామకృష్ణ, బీటీ నాయుడుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధాని, హోంమంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, కేంద్ర మంత్రులను కలిసి మండలి రద్దుకు జగన్ అనుసరిస్తున్న విధానాలను వివరిస్తామన్నారు. పది రాష్ట్రాలు మండలి ఏర్పాటును కోరుకుంటుంటే... కేవలం తన నిర్ణయాన్ని అడ్డుకున్నారన్న అక్కసుతో జగన్ పెద్దలసభపై కక్షకట్టాడని అశోక్‌బాబు ధ్వజమెత్తారు.

### ప్రతిపక్షాల నిర్వీర్యానికి కుట్ర: వైవీబీ

శ్రీకాకుళం, భోగాపురం, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ మనుషులు మందు, డబ్బులు పంపిణీ చేసి... దానిని ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిపై నెట్టేస్తే అప్పుడు పరిస్థితి ఏంటని జాతీయ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసి వారిని రకరకాలుగా కేసుల్లో ఇరికించేందుకే ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. అందుకే తుగ్లక్ నిర్ణయాలను తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. గురువారం శ్రీకాకుళంలో, విజయనగరం జిల్లా పోలిపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

### ఢిల్లీలో చీవాట్లు తిని వచ్చారు: యనమల

అమరావతి, గుంటూరు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ప్రధానమంత్రిని కలిసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్కడ చీవాట్లు తిని వచ్చారని తమకు అందుతున్న సమాచారం సూచిస్తోందని టీడీపీ సీనియర్ నేత, శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు మంగళగిరిలో వ్యాఖ్యానించారు. పరిశ్రమల విషయంలో తెచ్చుకొన్న చెడ్డపేరు వల్లే ముఖ్యమంత్రికి ఈ దుస్థితి ఎదురైందని ఆయన అన్నారు. కాగా.. జగన్ ఢిల్లీ పర్యటన తీర్థయాత్రలా సాగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గల్లా అరుణ గుంటూరులో విమర్శించారు. ప్రజాధనంతో జగన్ చేసిన పర్యటన కేసుల నుంచి బయటపడేందుకు తప్ప రాష్ట్రానికి ఏమి ఉపయోగపడిందని ప్రశ్నించారు.

# అసెంబ్లీ ప్రొరోగ్

## శాసనసభ, మండలికి విడివిడిగా గవర్నర్ నోటిఫికేషన్లు




- 'స్థానిక' సంస్కరణల ఆర్డినెన్సుకు లైన్‌క్లియర్!
- 3 రాజధానుల ఆర్డినెన్సుపైనా ప్రచారం
- కోర్టులో ఉన్నందున రాదంటున్న ప్రభుత్వ వర్గాలు
- మండలి 'సెలెక్ట్'లో ఆ బిల్లులు సజీవం!

అమరావతి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): శాసన సభ, శాసనమండలి శీతాకాల సమావేశాలను ప్రొరోగ్ (ముగింపు) చేస్తూ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ నోటిఫికేషన్ జారీ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరపాల్సిన నేపథ్యంలో ఉభయసభల సమావేశాలనూ ప్రొరోగ్ చేయాలని ప్రభుత్వం చేసిన అభ్యర్థనను గవర్నర్ మన్నించారు. ఈ మేరకు ఉభయ సభలకూ గురువారం విడివిడిగా నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో రాష్ట్ర కేబినెట్ బుధవారం ఆమోదించిన ఎన్నికల సంస్కరణల ఆర్డినెన్స్ జారీకి మార్గం సుగమమైంది. సమావేశాలు ప్రొరోగ్ కాకుండా ఆర్డినెన్స్‌లు ఇవ్వడానికి వీల్లేదు. స్థానిక ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీని నిరోధించేందుకు రెండ్రోజుల్లో ఆర్డినెన్స్ రూపొందించాలని సీఎం వైఎస్ జగన్ బుధవారం కేబినెట్ భేటీలో న్యాయశాఖను ఆదేశించారు. దీనికి అనుగుణంగానే అసెంబ్లీ సమావేశాలను ప్రొరోగ్ చేశారని.. ఒకట్రెండు రోజుల్లో దీనిపై ఆర్డినెన్సు రానుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మార్చి 15లోపు స్థానిక ఎన్నికల ప్రక్రియను పూర్తిచేశాకే బడ్జెట్ సమావేశాలు నిర్వహిద్దామని సీఎం స్పష్టం చేశారు. ఆర్డినెన్సు ఆధారంగానే స్థానిక ఎన్నికలకు వెళతామని ప్రభుత్వం చెబుతోంది. ఈ నెల 20వ తేదీన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేయనున్నామని అంటోంది. ఎన్నికల తర్వాత బడ్జెట్ సమావేశాల్లో బిల్లుగా పెట్టి ఆమోదింపజేసుకుంటామని ఒక మంత్రి వెల్లడించారు. కాగా.. శాసన మండలిలో ఆగిపోయిన సీఆర్‌డీఏ రద్దు, పాలన వికేంద్రీకరణ బిల్లులపైనా ఆర్డినెన్స్‌లు తేవచ్చని ప్రచారం జరిగింది. అయితే మండలే రద్దు కానుందని.. ఇక ఆర్డినెన్స్‌లతో పని ఉండదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇంకోవైపు.. ఉభయ సభలూ ప్రొరోగ్ అయినప్పటికీ.. మండలి సెలెక్ట్ కమిటీకి వెళ్లిన పై రెండు బిల్లులకు వచ్చిన ఇబ్బందేమీ లేదు. అవి ఆయా కమిటీల ముందు సజీవంగానే ఉంటాయని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అయితే ఈ అంశం ఇక ముగిసిన అధ్యాయమని.. సెలెక్ట్ కమిటీకి పంపుతున్నట్లుగా చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ ప్రకటించి 14 రోజులైనా.. కమిటీని వేయకపోవడం వల్ల ఆ జంట బిల్లులు ఆటోమేటిగ్గా ఆమోదం పొందినట్లేనని ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, మండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సహా అధికార పక్ష నేతలు వాదిస్తున్నారు. అయితే.. మనీ బిల్లుల విషయంలో మాత్రమే ఇలా జరుగుతుందని.. పై రెండు బిల్లులు వాటి పరిధిలోకి రావని ప్రతిపక్షం స్పష్టం చేస్తోంది. పైగా.. గతంలో వైద్య, ఆరోగ్యంపై తీసుకొచ్చిన బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపడాన్ని గుర్తుచేస్తోంది.

### రాజకీయ వర్గాల్లో వేడి..

సీఆర్‌డీఏ రద్దు, పాలన వికేంద్రీకరణ బిల్లులపై అధికార, ప్రతిపక్షాల నడుమ పోరు నడుస్తున్న నేపథ్యంలో.. ఉమ్మడి సభలూ ప్రొరోగ్ కావడంతో రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా వేడి పుట్టింది. మండలిలో ఆగిపోయిన ఈ రెండు బిల్లులను ఆర్డినెన్సుల రూపంలో తెచ్చేందుకే ప్రొరోగ్ చేశారని ప్రచారం జరిగింది. రాజధాని తరలింపు అంశం హైకోర్టులో ఉందని.. ఈ సమయంలో ఆర్డినెన్సులు తెస్తే కోర్టులో నిలబడవని ప్రతిపక్షాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వ వర్గాలు మాత్రం.. త్వరలోనే శాసనమండలి రద్దవుతోందని.. ఇక ఆయా అంశాలపై ఆర్డినెన్సుల అవసరమే ఉండదని అంటున్నాయి. మండలి రద్దయితే.. సహజసిద్ధంగానే అక్కడి బిల్లులు ఆమోదం పొందినట్లేనని.. దీని కోసం మళ్లీ ఆర్డినెన్సులు ఎందుకని ప్రశ్నిస్తున్నాయి. ఈ అంశం ప్రస్తుతం న్యాయస్థానంలో ఉన్న నేపథ్యంలో ఆర్డినెన్సులు తెచ్చి కొత్త సమస్యలు ఎందుకు సృష్టించుకుంటామని ఒక మంత్రి ప్రశ్నించారు.

# ఆర్డినెన్సు తెస్తే కోర్టులో సవాల్!

- సీఆర్‌డీఏ, రాజధానుల బిల్లులపై టీడీపీ నిర్ణయం
- న్యాయ నిపుణులతో సంప్రదింపులు

అమరావతి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాజధాని బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు తెస్తే దానిని కోర్టులో సవాల్ చేయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. అసెంబ్లీని ప్రొరోగ్ చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్ వెలువడడంతో తదుపరి పరిణామాలపై ఆ పార్టీ నేతలు గురువారమిక్కడ పార్టీ కేంద్ర కార్యాలయంలో చర్చించారు. సీఆర్‌డీఏ రద్దు, పాలన వికేంద్రీకరణ (3 రాజధానులు) బిల్లులు శాసన మండలిలో సెలెక్ట్ కమిటీ ముందు పెండింగ్‌లో ఉండగా అవే బిల్లులపై ఆర్డినెన్సు తేవడం సరికాదన్న అభిప్రాయం వ్యక్తమైంది. బిల్లులు సెలెక్ట్ కమిటీ పరిశీలనకు వెళ్లాయని రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ కూడా హైకోర్టుకు చెప్పారని, కోర్టు దానిని రికార్డు చేసిందని ఒక నేత పేర్కొన్నారు. 'మండలిలో సెలెక్ట్ కమిటీ ఇంకా ఏర్పడలేదని, బిల్లులు ఇంకా వెళ్లలేదని ప్రభుత్వ పెద్దలు చేస్తున్న వాదన నిలబడదు. అసెంబ్లీ కార్యదర్శిపై ఒత్తిడి తెచ్చి ఆయనతో మండలి చైర్మన్‌కు లేఖలు రాయించినా దానివల్ల ఫలితం ఉండదు. ఒకసారి సభలో చైర్మన్ ప్రకటన చేస్తే అది సభ నిర్ణయమే అవుతుంది. కార్యదర్శి దానిని తిరస్కరించలేరు. సెలెక్ట్ కమిటీ ఏర్పాటయినట్లే. అందువల్ల ఆర్డినెన్సు తెస్తే ఖాయంగా కోర్టులో సవాల్ చేస్తాం' అని ఆ నేత వివరించారు. దీనిపై టీడీపీ నేతలు ఢిల్లీలోని ప్రముఖ న్యాయ నిపుణులతో సంప్రదింపులు మొదలు పెట్టారు. గవర్నర్‌ను కూడా కలిసే యోచనలో ఉన్నారు.

### సెలెక్ట్ కమిటీ వేసుంటే..!

సెలెక్ట్ కమిటీని వేసి ఉంటే ఈ సమయానికి సగం పని పూర్తయి ఉండేదని మండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు వ్యాఖ్యానించారు. 'సెలెక్ట్ కమిటీ సాధారణంగా 3 నెలల్లో తన పని పూర్తి చేయాలి. వీళ్లు జాప్యం చేయకుండా వెంటనే వేసి ఉంటే దాని పని మొదలయ్యేది. ఒకవేళ కమిటీ వేయకపోయినా.. నిబంధనల ప్రకారం 4 నెలలపాటు మండలిలో బిల్లులు ఉండొచ్చు. బిల్లులను ఆపడానికి సెలెక్ట్ కమిటీకి పంపలేదు. మరింత లోతుగా అధ్యయనం చేయడానికి పంపారు. ఒకసారి చైర్మన్ నిర్ణయం తీసుకున్నాక దానిని ఆపే శక్తి ఎవరికీ లేదు' అని చెప్పారు. మండలి రద్దు కాబోతోంది కాబట్టి సెలెక్ట్ కమిటీతో పని లేదనే వాదన కూడా సరికాదని, మండలిని రద్దు చేస్తూ రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేసేవరకూ అది పనిచేస్తూనే ఉంటుందన్నారు. ప్రభుత్వం మండలితో యుద్ధం చేయాలనుకుంటే వాళ్లే ఇబ్బందిలో పడతారని, వచ్చిన ప్రతి బిల్లును ఆపితే ఏం చేస్తారని ప్రశ్నించారు. మండలికి బిల్లులు వెళ్లకుండా ఆపలేరని, అప్రాప్రియేషన్ బిల్లును మండలి ఆమోదించకపోతే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా రావని స్పష్టం చేశారు.

### కార్యదర్శిపై చైర్మన్ సీరియస్

సెలెక్ట్ కమిటీ వ్యవహారంలో మండలి కార్యదర్శిపై చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ సీరియస్ అయినట్లు సమాచారం. కమిటీని ఏర్పాటు చేయాలంటూ తాను పంపిన ఫైలును కార్యదర్శి తిప్పి పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సెలెక్ట్ కమిటీని ఏర్పాటు చేసి తనకు నివేదించాలని ఆయన గురువారం లిఖితపూర్వక ఆదేశాలను కార్యదర్శికి పంపారు. ఇంకా జాప్యం చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు. సభలో తానొక ప్రకటన చేసిన తర్వాత దానిని పాటించడం మినహా మరో ప్రత్యామ్నాయం కార్యదర్శికి ఉండదని స్పష్టం చేశారు.

# నా సస్పెన్షన్ చట్టవిరుద్ధం



- క్యాట్‌ను ఆశ్రయించిన ఏబీవీ
- నేడు ట్రైబ్యునల్‌లో విచారణ!

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): నిరాధారమైన ఆరోపణలతో ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తనను సస్పెండ్ చేసిందని సీనియర్ ఐపీఎస్ అధికారి, రాష్ట్ర ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వర్‌రావు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. తనపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఈ నెల 8న జారీచేసిన జీవో 18ని ఆయన సవాల్ చేశారు. ప్రభుత్వం కనీసం తన వివరణ కూడా తీసుకోకుండా.. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా, ఏకపక్షంగా తనను సస్పెండ్ చేసిందని పిటిషన్‌లో తెలిపారు. రాజకీయ కారణాలతో, దురుద్దేశంతో, అఖిల భారత సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా జారీచేసిన ఈ జీవోను కొట్టివేయాలని ట్రైబ్యునల్‌ను అభ్యర్థించారు. గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ డీజీగా పనిచేసిన తనకు.. 8 నెలలుగా పోస్టింగ్ ఇవ్వకుండా, జీతం ఇవ్వకుండా వేధింపులకు గురిచేశారని తెలిపారు. 2015 నుంచి 2019 వరకు అదనపు డీజీగా నిఘా విభాగంలో విధులు నిర్వహించానని.. 2019లో డీజీపీగా పదోన్నతి పొందానని వెల్లడించారు. 2019 ఏప్రిల్ 20న ఏసీబీ డీజీగా బాధ్యతలు చేపట్టానన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మే 30న తనను బదిలీ చేస్తూ 31న జీఏడీలో రిపోర్టు చేయాలని బదిలీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారని.. అప్పటి నుంచి ఇప్పటి వరకు పోస్టింగ్ ఇవ్వకుండా, జీతం ఇవ్వకుండా తీవ్ర మానసిక వేదనకు గురిచేశారని తెలిపారు. పోస్టింగ్, జీతం ఇవ్వాలంటూ జనవరి 6న, జనవరి 28న ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. భద్రతా పరికరాల కొనుగోలుకు సంబంధించిన టెండర్లలో తన పాత్ర ఉందంటూ వచ్చిన ఆరోపణల ఆధారంగా తనను సస్పెండ్ చేశారని.. రెండో శనివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవైనా ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారని ఆవేదన వ్యక్తంచేశారు. 2015-19 మధ్య భద్రతా పరికరాలను నిబంధనల ప్రకారమే ఉన్నతాధికారుల పర్యవేక్షణలో, టెండర్ ద్వారా కొనుగోలు చేశామని, నిఘా అధిపతిగా నామమాత్రంగానే తన ఆమోదం తీసుకుంటారని వివరించారు.

### 30 ఏళ్ల సర్వీసులో చిన్న మచ్చ లేదు

తన 30 ఏళ్ల సర్వీసులో ఎటువంటి ఆరోపణలు లేవని.. చిన్న మచ్చ కూడా లేకుండా విధులు నిర్వహించానని వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్రపతితోపాటు ఐక్యరాజ్యసమితి నుంచీ అవార్డులు అందుకున్నానన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజకీయ కారణాలతో విచారణ చేయకుండానే, వివరణకు అవకాశం ఇవ్వకుండానే సస్పెండ్ చేశారన్నారు. అఖిల భారత సర్వీసు అధికారుల సస్పెన్షన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని, సస్పెన్షన్‌కు కారణాలను 48 గంటల్లో కేంద్రానికి తెలియజేయాల్సి ఉన్నా తెలుపలేదని ట్రైబ్యునల్ దృష్టికి తీసుకొచ్చారు. సర్వీసు నిబంధలకు విరుద్ధంగా చేసిన సస్పెన్షన్‌ను చట్టవిరుద్ధంగా ప్రకటించాలని కోరారు. అలాగే తనకు పోస్టింగ్ ఇవ్వడంతోపాటు వేతనం చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌ను క్యాట్ శుక్రవారం విచారించే అవకాశం ఉంది.

### ప్రభుత్వ న్యాయవాదిగా ప్రకాశ్‌రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): తన సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ ఏబీ వెంకటేశ్వరరావు దాఖలు చేసిన పిటిషన్‌పై తన తరఫున వాదనలు వినిపించేందుకు హైదరాబాద్‌లోని సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డిని ఆంధ్ర ప్రభుత్వం నియమించుకుంది. జీఏడీ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. ఐఆర్ఎస్ అధికారి, ఈడీబీ మాజీ సీఈవో జాస్తి కృష్ణకిశోర్ సస్పెన్షన్ కేసులోనూ ప్రకాశ్‌రెడ్డే ప్రభుత్వం తరఫున ట్రైబ్యునల్‌లో వాదనలు వినిపిస్తున్నారు.

## నచ్చిన మాధ్యమ ఎంపిక బాలల ప్రాథమిక హక్కు

- 'ఆంగ్ల మాధ్యమ' జీవోలు రద్దు చేయండి
- హైకోర్టులో న్యాయవాదుల వాదన

అమరావతి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): నచ్చిన మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవడం బాలల ప్రాథమిక హక్కు అని, దానిని లేకుండా చేయడమంటే రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని నిరాకరించినట్లేనని న్యాయవాదులు హైకోర్టుకు నివేదించారు. మాతృభాషలోనే ప్రాథమిక విద్యాబోధన ఉండాలని విద్యాహక్కు చట్టం చెబుతుండగా ప్రభుత్వం విరుద్ధంగా వ్యవహరిస్తోందని, సశాస్త్రీయ పరిశోధన చేయకుండా పిల్లలపై ఆంగ్ల మాధ్యమం రుద్దేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. కాబట్టి ఆంగ్ల మాధ్యమానికి సంబంధించిన జీవోలను రద్దు చేయాలని అభ్యర్థించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెడుతూ ప్రభుత్వం జారీ చేసిన 81, 85 జీవోలను సవాల్ చేస్తూ సామాజిక ఉద్యమకారుడు రాంబొట్ల శ్రీనివాస సుధీష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ గుంటుపల్లి శ్రీనివాస్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. వీటిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఎన్.జయసూర్యతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు, ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించాక తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదావేసింది.



# 'ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' మన్‌ప్రీత్

**న్యూఢిల్లీ:** భారత హాకీ జట్టు కెప్టెన్ మన్‌ప్రీత్ సింగ్‌కు అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్‌ఐహెచ్) 'ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించింది. ఈ అవార్డు లభించిన తొలి భారతీయుడు మన్‌ప్రీత్‌నే కావడం విశేషం. ఆన్‌లైన్ ఓటింగ్‌లో మన్‌ప్రీత్‌కు 35.2 శాతం ఓట్లు రాగా, ఆర్థర్ వాన్ డొరెన్ (బెల్జియం) 19.7, లుకాస్ విల్లా (అర్జెంటీనా) 16.5 శాతం ఓట్లు వచ్చాయి. 27 ఏళ్ల ఈ మిడ్ ఫీల్డర్ లండన్ (2012), రియో (2016) ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించాడు. గత ఏడాది జరిగిన ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో చెలరేగి ఆడిన మన్‌ప్రీత్ భారత్‌కు టోక్యో బెర్త్ దక్కడంలో కీలక పాత్ర పోషించాడు. 'ఈ అవార్డు భారత జట్టుకు అంకితమిస్తున్నా. నాకు ఓటేసిన అభిమానులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు' అని మన్‌ప్రీత్ ట్వీట్ చేశాడు.

# ఆంధ్ర బౌలర్లు విఫలం

**గుజరాత్‌తో రంజీ**

**నడియాడ్:** గుజరాత్ బౌలర్లు అర్జాన్, అక్షర్ చెలరేగిన పిచ్‌పై ఆంధ్ర బౌలింగ్ దళం చేతులెత్తేసింది. రెండో రోజైన గురువారం 2/0తో బ్యాటింగ్ కొనసాగించిన ఆతిథ్య జట్టు ఆట ముగిసేసరికి 94 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 354 పరుగులు చేసింది. కెప్టెన్ పార్థివ్ పటేల్ (57), అక్షర్ పటేల్ (89), చిరాగ్ (80 నాటౌట్) అర్థ శతకాలతో సత్తాచాటారు. ఓపెనర్లు సమిత్ (19), ప్రియాంక్ (29) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగినా మిడిలార్డర్ రాణించడంతో గుజరాత్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. ప్రస్తుతం 177 పరుగుల ఆధిక్యంలో ఉంది. క్రీజులో చిరాగ్, యశ్ (37) ఉన్నారు. ఆంధ్ర బౌలర్లలో షోయబ్ 3 వికెట్లు పడగొట్టాడు. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగులకు ఆలౌటైంది.



# 'బెస్ట్ కెప్టెన్ ధోనీ'

**న్యూఢిల్లీ:** టీమిండియా సారథుల్లో ధోనీ అత్యుత్తమని వెటరన్ బ్యాట్స్‌మన్ సురేష్ రైనా అభిప్రాయపడ్డాడు. 'టీమిండియాను అద్భుతంగా తీర్చిదిద్దిన సారథి మనకున్నాడు. ఆ ప్రభావం ఇప్పటికీ డ్రెస్సింగ్ రూమ్‌లో కనిపిస్తోంద'ని స్టార్ స్పోర్ట్స్‌లో ప్రసారమైన 'ద సూపర్ కింగ్స్ షో'లో రైనా చెప్పాడు. 'ఈ ఏడాది జట్టులో ఎంతో మంది ప్రభావంతులున్నారు. యువకులు, సీనియర్లతో సూపర్ కింగ్స్ సమతూకంతో ఉంద'ని చెప్పాడు.



# బుమ్రా.. ఎందుకిలా?

**'జస్‌ప్రీత్ బుమ్రా కన్నా నేను డెన్నిస్ లిల్లీ బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకే ఇష్టపడతా..'- ప్రపంచ బ్యాటింగ్ దిగ్గజాలలో ఒకడైన వివియన్ రిచర్డ్స్ అభిప్రాయమిది. ఎలాంటి వేదికపై అయినా అద్భుత పేస్‌తో పాటు తన ట్రేడ్‌మార్క్ యార్కర్లతో బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బందిపెట్టే భారత స్పీడ్‌స్టర్ బుమ్రాకు ఏమైంది? ఇప్పుడందరి మదిలో మెదులుతున్న ప్రశ్న ఇదే. జట్టు విజయాలకు కీలకంగా నిలిచే ఈ స్టార్ పేసర్‌ను తాజా వన్డే సిరీస్‌లో కివీస్ బ్యాట్స్‌మెన్ అలవోకగా బాదేశారు.. ఈ ఏడాది ఆరు వన్డేలు ఆడితే తను తీసింది కేవలం ఒక్క వికెట్టే. బుమ్రా తన మ్యాజిక్‌ను కోల్పోయాడా? లేక ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్ అతడిని ఎలా ఆడాలో తెలుసుకున్నారా?**

నిజంగా ఇలాంటి పరిస్థితి బుమ్రాకు కూడా కొత్తగానే అనిపిస్తున్నదేమో..ఎందుకంటే గతంలో ఎవరూ అతడి బౌలింగ్‌లో కివీస్ బ్యాట్స్‌మెన్‌లాగా ఎదురుదాడికి దిగలేదు. ఇటీవల ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో జరిగిన అన్ని మ్యాచ్‌ల్లోనూ బుమ్రా తన పది ఓవర్ల కోటాను పూర్తి చేశాడు. 5.57 ఎకానమీ రేట్‌తో 167 పరుగులిచ్చి కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడం ఆశ్చర్యపరిచింది. ఓ వన్డే సిరీస్‌లో ఇలా జరగడం అతడి కెరీర్‌లో ఇదే మొదటిసారి. ఈ దెబ్బతో తన నెంబర్‌వన్ ర్యాంకును కూడా కోల్పోవాల్సి వచ్చింది. టీ20 సిరీస్‌లో ఆరు వికెట్లతో ఫర్వా లేదనిపించినా వన్డేల్లో మాత్రం కివీస్ ఆటగాళ్లు బాదేశారు.

### పేలవ ప్రదర్శన

గతేడాది స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌కు ముందు బుమ్రా గాయపడి కొంతకాలం క్రికెట్‌కు దూరమయ్యాడు. ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో ఆడి రెండు వికెట్లు తీయగా, ఆసీస్‌తో జరిగిన మూడు వన్డేల్లో బుమ్రా తీసింది ఒక్క వికెట్ మాత్రమే. తాజాగా కివీస్‌తో వన్డే సిరీస్ అతడికి పీడకలనే మిగిల్చింది. ఓపెనర్లు గప్టిల్, నికోల్స్, టేలర్... బుమ్రా బౌలింగ్‌లో ఏ మాత్రం ఇబ్బంది పడకపోవడమే కాకుండా భారీగా పరుగులు రాబట్టారు. దీంతో వరుసగా 0/53, 0/64, 0/50 గణాంకాలను నమోదు చేయాల్సి వచ్చింది. ముఖ్యంగా బుమ్రాను డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా పేర్కొంటుంటారు. కానీ అతడి లైన్ అండ్ లెంగ్త్‌ను సంపూర్ణంగా అర్థం చేసుకుంటూ లెగ్ సైడ్‌లో అలవోకగా ఆడేశారు. అందుకే ఎంత భారీ స్కోరునైనా కివీస్ ఒత్తిడి లేకుండా ఛేదించి సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసేసింది.

### ఒత్తిడే కారణమా?

బుమ్రా ఫెయిల్యూర్‌పై అటు మాజీ ఆటగాళ్లు కూడా ఆందోళన వెలిబుచ్చుతున్నారు. బుమ్రా ఫామ్‌లో లేకపోతే జట్టు విజయాలపై ప్రభావం పడుతుందని మాజీ బ్యాట్స్‌మన్ లక్ష్మణ్ గుర్తుచేశాడు. అయితే విపరీత ఒత్తిడి కారణంగానే అంచనాలకు తగ్గట్టు బౌలింగ్ వేయలేకపోతున్నాడని జహీర్, నెహ్రాలాంటి మాజీ పేసర్లు అభిప్రాయపడుతున్నారు. ప్రతీ సిరీస్‌లో అతడి నుంచి వికెట్లను ఆశించడం తప్పని సూచిస్తున్నారు. అతను గాయం నుంచి ఇటీవలే కోలుకుని ఆడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, అలాంటి సమయంలో అత్యున్నత ఫామ్‌ను ఎలా ఆశిస్తారని ప్రశ్నించారు. మరోవైపు తుది జట్టును ఎంపిక చేసేటప్పుడు సెలెక్టర్లు మరింత మెరుగ్గా ఆలోచించాలని నెహ్రా అన్నాడు. రెండేళ్లుగా బుమ్రా, షమిపైనే బౌలింగ్ విభాగం ఎక్కువగా ఆధారపడుతోందని, జట్టులోని ఇతర బౌలర్లు కూడా తమ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అంటున్నాడు.

### పుంజుకోవాల్సిందే..

ఈనెల 21 నుంచి కివీస్‌తో భారత జట్టు రెండు టెస్టుల సిరీస్ ఆడబోతోంది. గతేడాది ఆగస్టు-సెప్టెంబర్‌లో విండీస్ టూర్ తర్వాత బుమ్రా మరోసారి ఈ ఫార్మాట్‌లో బరిలోకి దిగబోతున్నాడు. ఆ టూర్‌లో తను విండీస్‌ను వణికించాడు. ఓ హ్యాట్రిక్ సహా 13 వికెట్లు నేలకూల్చాడు. ఏదేమైనా వీలైనంత త్వరగా బుమ్రా తన లయను అందుకుని మునుపటి ప్రదర్శననే కివీస్ పిచ్‌లపై చూపాలని జట్టుతో పాటు అభిమానులు కూడా కోరుకుంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి క్రీడావిభాగం)



సంజీవ్ చావ్లాను కస్టడీలోకి తీసుకుంటున్న పోలీసులు

# వారి గుండెల్లో గుబులు మొదలైందా..!

**భారత్‌కు బుకీ చావ్లా**

**పోలీసుల కస్టడీకి మేజిస్ట్రేట్ అనుమతి**

**కొందరు మాజీ క్రికెటర్లకు కష్టాలు?**

**భారత క్రికెట్‌ను అతలాకుతలం చేసిన మ్యాచ్ ఫిక్సింగ్ స్కామ్.. రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ తెరపైకి వచ్చింది. ఫిక్సింగ్ కుంభకోణంలో ప్రధాన నిందితుడైన సంజీవ్ చావ్లాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకురాగలిగారు. చావ్లా నోరు విప్పితే.. ఇప్పటి వరకు గొప్పగా భావిస్తున్న అనేక మంది టీమిండియా మాజీ స్టార్ క్రికెటర్లు 'ఛీ' కొట్టించుకోవచ్చు..! దీంతో అక్రమాలకు పాల్పడ్డ ఆటగాళ్ల గుండెల్లో రైళ్లు..**

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌ను కుదిపేసిన మ్యాచ్ ఫిక్సింగ్ స్కామ్.. మరోసారి కలకలం రేపుతోంది. 2000లో సౌతాఫ్రికా.. భారత పర్యటనలో మ్యాచ్ ఫిక్సింగ్ స్కామ్‌లో ప్రధాన నిందితుడైన బుకీ సంజీవ్ చావ్లా (50)ను ఎట్టకేలకు భారత్ తీసుకురావడంలో పోలీసులు విజయం సాధించారు. ఫిక్సింగ్‌కు సహకరించాల్సిందిగా అప్పటి దక్షిణాఫ్రికా కెప్టెన్ హన్సీ క్రానేను సంజీవ్ ఒప్పించాడనే ఆరోపణలున్నాయి. విచారణలో అతడు నోరువిప్పితే.. ఎన్నో సంచలన విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

**అతడి ఇంటికి క్రికెటర్లు:** బ్రిటిష్ పౌరుడైన చావ్లా.. ఫిక్సింగ్ కేసులో తప్పించుకొని తిరుగుతున్నాడు. అతడికి ఎంతో మంది అంతర్జాతీయ క్రికెటర్లతో సంబంధాలున్నాయని ఢిల్లీ పోలీసులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. అందులో కొందరు మాజీల పేర్లు కూడా ఉన్నాయనడం సంచలనం రేపుతోంది. ఈ నేపథ్యంలో గతంలో స్టార్లుగా ఓ వెలుగు వెలిగిన మాజీ క్రికెటర్ల గుండెల్లో గుబులు మొదలైందని సమాచారం. లండన్‌లోని అతడి ఇంటిని చాలా మంది క్రికెటర్లు తరచూ సందర్శించే వారని పోలీసులు చెబుతున్నారు. 2000లో జనవరి నుంచి మార్చి మధ్య అతడి కాల్ డేటా ఆధారంగా ఈ విషయం బయటపడిందని పేర్కొన్నారు.

**మాఫియాతో లింకులు:** అండర్ వరల్డ్ మాఫియాలతో చావ్లాకు సంబంధాలున్నాయని సమాచారం. 1990ల్లో గ్యాంగ్‌స్టర్ దావూద్ ఇబ్రహీం సిండికేట్‌తో కలసి చావ్లా ఫిక్సింగ్‌లకు పాల్పడేవాడని పోలీసులు అనుమానిస్తున్నారు. భారత్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌కు చెందిన టాప్ క్రికెటర్ల సాయంతో మ్యాచ్‌లు ఫిక్స్ చేసేవాడని పోలీసులు తెలిపారు.

### 12 రోజుల కస్టడీ

మ్యాచ్ ఫిక్సింగ్ ఉదంతంలో కీలక నిందితుడైన బుకీ చావ్లాను ఢిల్లీ పోలీసుల బృందం లండన్ నుంచి గురువారం ఉదయం భారత్‌కు తీసుకువచ్చారు. వైద్య పరీక్షల అనంతరం అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. చావ్లాను విచారించేందుకు 12 రోజుల పోలీసు కస్టడీకి న్యాయమూర్తి అనుమతించారు. సంజీవ్‌పై ఆరోపణలను కోర్టు దృష్టికి తెచ్చిన పోలీసులు.. విచారణకు 14 రోజులు కస్టడీ కోరారు.

### క్రానే సహకారంతో..

**2000లో** భారత్‌లో సౌతాఫ్రికా పర్యటన సందర్భంగా భారీ ఫిక్సింగ్ స్కామ్‌కు చావ్లా తెరదీశాడు. సఫారీ సారథి క్రానే సహకారంతో మ్యాచ్‌లను ఫిక్స్ చేశాడు. ఆ ఏడాది ఫిబ్రవరి 16 నుంచి మార్చి 20 వరకు మ్యాచ్‌లు జరిగాయి. అయితే, అదే ఏడాది ఏప్రిల్‌లో స్కామ్ వెలుగుచూసింది. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన బుకీ చావ్లా, క్రానే మధ్య ఫోన్ సంభాషణను ఢిల్లీ పోలీసులు ట్యాపింగ్ చేయడంతో స్కామ్ సంగతి బయటపడింది. డబ్బు కోసం ఉద్దేశపూర్వకంగా మ్యాచ్‌ల్లో ఓడడానికి క్రానే సుముఖత వ్యక్తం చేసినట్టు పోలీసులు తెలిపారు. అయితే, ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయగానే.. సంజీవ్ యూకేకు జారుకున్నాడు. 1996లో బిజినెస్ వీసాపై తొలిసారి లండన్ సందర్శించాడు. 2000లో అతడి పాస్‌పోర్ట్‌ను భారత ప్రభుత్వం రద్దు చేయడంతో.. 2005లో బ్రిటిష్ పాస్‌పోర్ట్‌ను సంపాదించాడు. కాగా, ఈ కేసులో ప్రత్యక్ష సంబంధం ఉన్న క్రానే 2002లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించాడు. 2016, జూన్ 14న లండన్‌లో చావ్లాను అరెస్టు చేసి జైల్లో పెట్టారు.



MARUTI SUZUKI
NEXA
INTRODUCING
XL6
FEELS JUST RIGHT
NEXA
INSPIRING ONE MILLION customers
Scan the QR code for an exciting Facebook AR experience.
CREATE. INSPIRE.
All-black Interiors with Captain Seats
Automatic Transmission with Hill Hold & ESP
NEXA Safety Shield
Standard Across All Variants
DUAL FRONT AIRBAGS
ABS WITH EBD
PEDESTRIAN PROTECTION COMPLIANT
FULL FRONTAL IMPACT COMPLIANT, FRONTAL OFFSET IMPACT COMPLIANT, SIDE IMPACT COMPLIANT
ISOFIX
HEARTECT PLATFORM
T&C Apply. Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.
Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE
VIJAYWADA: NEXA MG ROAD (PARAMSHIVA MOTORS PH: 0866-2484129, 7893833959),
NEXA RING ROAD (VARUN MOTORS PH: 7799994679, 8662541513),
NELLORE: NEXA AYYAPA TEMPLE (BHARGAVI AUTOMOBILES PH: 7095393333),
BHIMAVARAM: NEXA BHIMAVARAM WEST (NOVELTY REDDY AND REDDY PH: 9133378630),
GUNTUR: NEXA AUTONAGAR (JAYALAXMI AUTOMOBILES PH: 863-2261000, 9573945678).
A REVOLUTIONARY WAY TO CONNECT TO YOUR CAR
Vehicle Tracking
Emergency Alert
Driving Behaviour Analysis
Live Vehicle Status
Vehicle Alerts
SUZUKI connect
Offered separately as Genuine NEXA Accessory

# 'ఓపెనింగ్' పరిష్కార దిశగా..

**నేటి నుంచి కివీస్ లెవెన్‌తో భారత్ వామప్**



పుజారా

**హామిల్టన్:** న్యూజిలాండ్‌తో జరగబోయే రెండు టెస్టుల సిరీస్ కోసం భారత్ తమ సన్నాహకాలను ఆరంభించింది. దీనిలో భాగంగా శుక్రవారం నుంచి కివీస్ లెవెన్‌తో మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. సరైన కాంబినేషన్‌తో టెస్టు చాంపియన్‌షిప్ బరిలోకి దిగేందుకు ఈ వామప్‌ను ఉపయోగించుకోనుంది. దీనికి తోడు పలు అంశాల్లోనూ స్పష్టత కోరుకుంటోంది. ముందుగా మయాంక్ అగర్వాల్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించేదెవరో తేలాల్సి ఉంది. పృథ్వీ షా లేక శుభ్‌మన్ గిల్‌లలో ఒకరు ఓపెనర్‌గా రావడం ఖాయం. అయితే గతంలో షా టెస్టు ఓపెనర్‌గా ఆడినా గాయం, నిషేధంతో అతడి స్థానాన్ని మయాంక్ భర్తీ చేశాడు. ఇప్పుడు ఈ స్థానం కోసం అతడు గిల్‌తో పోటీపడాల్సి వస్తోంది. కివీస్ 'ఎ'తో గిల్ 83, 204 నాటౌట్, 136 పరుగులతో తిరుగులేని ఫామ్‌తో ఉన్నాడు. అందుకే ఈ మ్యాచ్‌లో సత్తా చూపడం వీరిద్దరికీ కీలకం కానుంది. అశ్విన్ విశేషంగా రాణిస్తే తుది జట్టులో జడేజాను వెనక్కినెట్టి బెర్త్ దక్కించుకోవచ్చు. అటు పేసర్ బుమ్రాపై కూడా అందరి దృష్టీ ఉండనుంది. టెస్టు స్పెషలిస్ట్ పుజారా ఇటీవల రంజీలో డబుల్ సెంచరీ కొట్టి ఊపుమీదున్నాడు. కివీస్ బౌలింగ్ లైనప్ పటిష్ఠంగా ఉంది. లెగ్ స్పిన్నర్ సోధీ, పేసర్లు టిక్నెర్, కుగెలిన్‌లతో పాటు ఆల్‌రౌండర్ నీషమ్ సత్తా చూపాలనుకుంటున్నాడు.



అశ్విన్

### పృథ్వీషాతో పోటీ లేదు: గిల్



భారత టెస్టు ఓపెనర్‌గా పృథ్వీ షాతో తనకు పోటీ లేదని శుభ్‌మన్ గిల్ చెబుతున్నాడు. 'మా ఇద్దరి కెరీర్ ఒకేసారి ఆరంభమైంది. కానీ మా మధ్య ఎటువంటి పోటీ లేదు. వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఓపెనర్‌గా ఎవర్ని ఆడించాలన్నది టీమ్ మేనేజ్‌మెంట్ చూసుకుంటుంది. కివీస్ పేసర్లు షార్ట్ బంతులతో ఇబ్బందిపెడతారు. వీటిపై దృష్టి సారిస్తే రాణించవచ్చు' అని గిల్ తెలిపాడు.

# శ్రీకాంత్ గెలిచినా..

**1-4తో మలేసియా చేతిలో భారత్ ఓటమి**

**ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్**

**మనీలా (ఫిలిప్పీన్స్):** ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో భారత జట్టుకు ఓటమి ఎదురైంది. గ్రూప్-బిలో గురువారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 1-4తో మలేసియా చేతిలో పరాజయం పాలైంది. ఏస్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్ ఒక్కడే నెగ్గగా.. వరల్డ్ చాంపియన్‌షిప్ పతక విజేత సాయి ప్రణీత్, హెచ్ఎస్ ప్రణయ్ ఓటమి చవిచూశారు. ఇక...ఈ మ్యాచ్‌లో భారత ఓడినా..గ్రూప్-బిలో రెండో స్థానంతో క్వార్టర్స్‌కు చేరుకుంది. శుక్రవారం జరిగే నాకౌట్ మ్యాచ్‌లో థాయ్‌లాండ్‌తో భారత్ తలపడనుంది. సింగిల్స్‌లో శ్రీకాంత్ 14-21, 1-16, 21-19తో చెమ్‌పై గెలిచాడు. సాయి ప్రణీత్ 18-21, 15-21తో లీ జి జియా చేతిలో, ప్రణయ్ 10-21, 15-21తో లియాంగ్ జున్ హో చేతిలో ఓడారు. డబుల్స్‌లో అర్జున్-చిరాగ్ షెట్టి 18-21, 15-21తో ఆరోన్ చియా-సో వు ఇక్ చేతిలో, ధ్రువ్-లక్ష్యసేన్ 14-21, 14-21తో యాంగ్ యు సిన్-టోయి చేతిలో పరాజయం పాలయ్యారు.



# విడిపోనున్న క్లార్క్ దంపతులు

**సిడ్నీ:** ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ తన ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలకబోతున్నాడు. 2012లో కైలీ బోల్డీని వివాహం చేసుకున్న క్లార్క్ గత ఐదు నెలల నుంచి భార్యకు దూరంగానే ఉంటున్నాడు. వీరికి నాలుగేళ్ల పాప ఉండగా ఆ చిన్నారి బాధ్యతను ఇద్దరూ తీసుకోనున్నారు. పరస్పర అంగీకారంతో స్నేహపూర్వకంగానే తామిద్దరం విడిపోతున్నట్టు క్లార్క్ చెప్పుకొచ్చాడు. మరోవైపు భరణం కింద కైలీకి 285 కోట్ల రూపాయల్ని చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది.

# ఉత్కంఠ పోరులో నెగ్గిన సౌతాఫ్రికా

**ఈస్ట్ లండన్:** ఇంగ్లండ్‌తో ప్రారంభమైన మూడు టీ20ల సిరీస్‌ను దక్షిణాఫ్రికా విజయంతో ఆరంభించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఒక్క పరుగు తేడాతో గెలిచింది. టాస్ కోల్పోయి తొలుత బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జట్టు ఓపెనర్ టెంబా బవుమా (43), డి కాక్ (31), వాండర్ డుస్సెన్ (31) చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. ఛేదనలో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 176 పరుగులు చేసి పరాజయం పాలైంది. ఆరంభంలో ఓపెనర్ జేసన్ రాయ్ (70), కెప్టెన్ మోర్గాన్ (52) అర్థ సెంచరీలతో అదరగొట్టడంతో ఇంగ్లండ్ గెలుపు ఖాయమనిపించింది. చివరి 4 ఓవర్లలో 25 పరుగులు కావాల్సి ఉండగా చేతిలో ఐదు వికెట్లు ఉన్నాయి. ఈ తరుణంలో బంతిని అందుకున్న ఎంగిడి (3/30) మూడు వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను గట్టెక్కించాడు.

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, **Editor : K. Srinivas,** RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder :** K.L.N. Prasad.*

epaper.andhrajyothy.com